తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 49 పేజీలు: 16 వెల: 6.50



22-3pg2exHMNWJQE.qxd:22-3pg2exHMNWJQE.qxd 1/1/02 8:47 AM Page 1





శుక్రవారం పద్మావతి అతిథిగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# ఆలయ నిర్మాణాలకు ప్రత్యేక ట్రస్టు

>> విరాళాలు అందాయన్నారు. అలాగే 2003లో బ్రహ్మోత్స వాల్లో పట్టువస్త్రాలు సమర్పించేందుకు వచ్చినపుడు తిరుపతి స్విమ్స్ ఆ స్పత్రిలో ఎస్వీప్రాణదానం ట్రస్టును ఏర్పాటు చేశామన్నారు. ఎంతో మంది పేదలకు ఈ పథకం ద్వారా ప్రాణాలు కాపాడగలుగుతున్నామన్నారు. ఇప్పుడు మాధవసేవలో భాగంగా మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి, నిధులు సేకరించేలా అధికారులకు సూచనలు చేశానన్నారు. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పకడ్బందీగా ఖర్చు చేస్తామన్నారు. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జాచేసినా వాటిని తిరిగి దేవుడికి చెందేలా చేస్తామని సిఎం ఉద్ఘాటించారు.

**వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్షతోనే బతికా:** ఏడుకొండలు శ్రీవేంకటేశ్వరస్వామి సొంతమని, అక్కడ అపవిత్రత చేయడం,వ్యాపారాలు చేయడం జరగకూడదని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2003లో ప్రాణదానం ప్రారంభించి తిరుమలకు వస్తున్న సమయంలో తనపై24క్లైమోర్‌మైన్స్ పేల్చారు.ఆ పెద్దప్రమాదంలో తాను ప్రాణాలతో బ్రతికేవాడిని కాదని, సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టారని ,ఆ స్వామి మహిమ ఏంటో ఆలోచనచేయా లన్నారు.శ్రీవేంకటేశ్వరస్వామి మహిమ వల్లే ప్రాణాలతో బ్రతికానని విశ్వాసం వ్యక్తం చేశారు.

**మూడు హోటళ్ళకు కేటాయించిన భూమి రద్దు:** తిరుమల పవిత్రమైన పుణ్యక్షేత్రమని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మహిమాన్వితమైన దేవుడని ఆయన అన్నారు. గత ఐదేళ్ళలో తిరుమల పవిత్రత కోసం చాలా పోరాటాలు చేశామన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నుండే ప్రక్షాళన చేపట్టామన్నారు.శేషాచలం కొండలు ఆనుకుని ఉన్న దేవలోక్, ముంతాజ్, ఎంఆర్‌కేఆర్ హోటల్స్‌కు అనుమతులు ఇచ్చి 35.32ఎకరాలు భూమి కేటాయించారు. ఈ కేటాయింపులను రద్దుచేస్తున్నామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. ఏడుకొండలు ఆనుకుని ఎవరూ వ్యాపారం చేయడం ,అపవిత్రం చేయడానికి వీల్లేదన్నారు.తిరుమలలో అన్యమతస్థులను తొలగిస్తామని, ఎక్కడా ఆలయాల్లో అలాంటి వారు లేకుండా చూస్తామన్నారు.క్రిస్టియన్,ముస్లిం ఆలయాల్లో కూడా ఇతర మతస్థులు ఉండరన్నారు. ఏ మతానికి చెందిన ఆలయాల్లో ఆ మతస్థులే ఉంటారని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటానికి కంకణం కట్టుకున్నామని సిఎం తెలిపారు. దేశంలోని అన్నిరాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించాలని, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాస్తామని చంద్రబాబు చెప్పారు.తిరుమలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని, పవిత్రతను కాపాడటంలో ఉద్యోగులు ఒకడుగు ముందుకేయాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి ఆస్తులు కబ్జా కానివ్వం

## రక్షణకు చర్యలంటూ సిఎం చంద్రబాబు పునరుద్ఘాటన

**తిరుమల.మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత సంపన్నవంతమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేలకోట్లరూపాయలు విలువైన ఆస్తుల రక్షణకు మరింత పటిష్టచర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. ఎక్కడైనా దేవుని ఆస్తులు కబ్జా చేసివున్నా తిరిగి కాపాడుకోవడానికి కంకణంకట్టుకున్నామన్నారు. వెంకన్న ఆస్తులు నిరుపయోగం కాకుండా ఉండేందుకు చూస్తూ తమిళనాడులోని కొన్ని ఆస్తులను విక్రయించాలని గతంలో టిటిడి పాలకమండలి నిర్ణయించడం, అప్పట్లో తలెత్తిన రసాభాస పరిణామాలతో పాలకమండలి ,టిటిడి అధికారులు ముందు చూపుతో అప్రమత్తమయ్యారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కానుకగా, దేవునిపై భక్తివిశ్వాసాలతో స్థిరాస్థులు, భూములు ఇనాంగా రాసిచ్చారు. ఈ ఆస్తులను ఎవరూ కూడా విక్రయించడానికి వీలులేకుండా పాలకమండలి తీర్మానం చేసి, ప్రత్యేక జిఓను కూడా జారీచేసింది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేవుని ఆస్తులు కాపాడటానికి కంకణం కట్టుకున్నామని శుక్రవారం మీడియాకు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న వెంకన్న ఆస్తులను పూర్తిస్థాయిలో గుర్తించి ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా చూడాలని, అప్పటికే పలువురు చేతిలో ఉన్న వాటిని వెనక్కుతీసుకుని పరిరక్షించాలని టిటిడి అధికారులకు సూచించానన్నారు.ఉమ్మడి చిత్తూరుజిల్లాలో తిరుపతి,రూరల్ పరిసరాల్లో, చంద్రగిరి, తొండమనాడు, నాగలాపురం ప్రాంతాలతోబాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో శ్రీవారికి ఆస్తులు ఉన్నాయి. ఆస్తులన్నీటినీ గుర్తించి అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు చర్యలు తీసుకోనుంది. దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి శ్రీవేంకటేశ్వరస్వామిపేరున 9780వరకు ఆస్తులున్నాయి. ఈ ఆస్తులన్నీటినీ పరిరక్షించుకునే దిశగా చర్యలు తీసుకోనున్నారు. గతంలో 29 ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన దాదాపు 23కోట్ల రూపాయలు విలువైన 20.45 ఎకరాల వెంకన్న భూములను టిటిడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే 109 ఆస్తులను లీజుకు ఇవ్వడంతో టిటిడికి 4.15కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది. ఇదేగాక దేశంలోని పలుప్రాంతాల్లో జనక్‌పురి, రిషికేష్, డెహ్రాడూన్ తదితర దూర ప్రాంతాల్లో ఉన్న ఆస్తులను ఆక్రమణలకు గురికాకుండా టిటిడి చూసే వీలుకలుగుతుంది. అంతేగాక దేశవ్యాప్తంగా ఉన్న వెంకన్న ఆస్తులను పూర్తిస్థాయిలో పరిరక్షించేందుకు ,రక్షణచర్యలుతీసుకోవడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఇప్పుడు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడికి చెందిన ఆక్రమణలకు గురైన స్థలాలను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకునే దిశగా పటిష్టచర్యలు తీసుకోనున్నారు.

# డ్రగ్స్ దుర్వినియోగంపై విజిలెన్స్ కొరడా

>> షాప్ నిర్వాహకులు అమ్మితే చట్టపరమైన చర్యలు చేపడు తామని, క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని రవికృష్ణ హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లాలో పలు మెడికల్ షాపుల్లో ఆపరే షన్ గరుడ కొనసాగుతోంది. ఏలూరు జిల్లాలో ద్వారకాతిరుమల మెడికల్ షాపులలో డ్రగ్, విజిలెన్స్, పోలీస్, ఈగల్ టీం ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. కర్నూలు జిల్లాలోని నంద్యాల ఆదోనిలో ఆపరేషన్ గరుడ కొనసాగుతోంది. ఇందులో భాగంగా భారీగా ఎన్‌ఆర్‌ఐ డ్రగ్స్‌ను అధికారులు గుర్తించారు. డాక్టర్ మందుల చీటి లేకుండానే మెడికల్ షాపు నిర్వాహకులు నేరుగా జనానికి మందులు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలా పురంలో ఆపరేషన్ గరుడా పేరుతో మెడికల్ షాపులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెరుపు దాడులు చేస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిని స్నేహిత ఆధ్వర్యంలో అమలాపురం పట్టణంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ , మందుల షాపులలో తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఆపరేషన్ గరుడను చేపట్టినట్టు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ మధు వెల్లడించారు. విజిలెన్స్ దాడుల నేపథ్యంలో పట్టణంలో పలు మందుల షాపు నిర్వాహకులు.మెడికల్ షాపులు మూసివేశారు. ప్రకాశం జిల్లాలో మెడికల్ షాపులపై దాడులు నిర్వహిస్తున్నారు. కడపనగరంలో ఆపరేషన్ గరుడ జోరుగా సాగుతోంది.డీజీపీ ఆదేశాల మేరకు ఏఎస్‌పీ శ్రీనివాసుల రావు ఆధ్వర్యంలో దాడులు జరుగుతున్నాయి. కడపలోని మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయని సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ కడప, ప్రొద్దుటూరు, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, మదనపల్లెలో దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ దుకాణాల్లో సరైన రికార్డులు ఉన్నాయా లేదా అని తనిఖీలు నిర్వహించామన్నారు. మత్తును కలిగించే మందులు అమ్మడం నేరం కాకపోయినా వైద్యుల పర్యవేక్షణ, ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడం నేరమని తెలిపారు. పలు మెడికల్ దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు, మందులషాపులపై దాడులు నిర్వహించారు. రాజమండ్రి గణేష్ చౌక్ తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో విజిలెన్స్ఎస్పీ ఎం.స్నేహిత, డ్రగ్స్ ఏడీ నాగమణి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు, మత్తు మందు 255ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టుకున్నారు. యువతకొంతమంది తప్పుడుగా వైద్యం కోసంవినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్‌ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం అందిందని విజిలెన్స్ ఎస్పీ స్నేహిత తెలిపారు.అందుకే డీజీపీ ఆదేశాలతోజిల్లాలో 16చోట్ల దాడులు చేస్తున్నామన్నారు.

# పులులు, వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు

>> నగరవనం లోగోను పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రస్తుతం ఏపీవ్యాప్తంగా 50 నగరవనాలు ఉన్నాయని స్పష్టం చేశారు. 202425 సంవత్సరానికి మరో 11 నగరవనాలు మంజూరు చేయబడ్డాయని అన్నారు. పిఠాపురంలో ఒక నగరవనం కూడా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం రాష్ట్ర పచ్చదనాన్ని 50శాతానికి పెంచడానికి, పులుల కారిడార్లను బలోపేతం చేయడానికి, క్షీణించిన ఆవాసాలను పునరుద్ధరించడానికి, పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని పెంచడానికి కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. వన్యప్రాణులను రక్షించడానికి, పర్యా వరణ సమతుల్యతను నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, క్షేత్ర సిబ్బంది, పరిరక్షకులు నిబద్ధతతో పని చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# విశాఖకు మాస్టర్‌ప్లాన్

>> కొరకు సీఎం ఆదేశాలతో ముందుకెళ్తున్నాం.

**కొణతాల రామకృష్ణ ఎమ్మెల్యే:** వైజాగ్ అభివృద్ధిపై జరిగిన సమీక్షలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం,గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారు.ప్రజల అభిప్రాయం తీసుకొని మాస్టర్‌ప్లాన్‌మళ్ళీ రూపొందించే ఆలోచన చేస్తాం.4నెలల్లో మాస్టర్ ప్లాన్ పక్కాగా ఉండేలా నిర్ణయం తీసుకున్నాం.22ఏ భూములు తాగునీటి సమస్యలు బీచ్ కారిడార్ సమస్యలు ఉన్నాయి,చాలా కాలంగా అనకాపల్లి,గాజువాకలో భూ సమస్యలు ఉన్నాయి. సమస్యల పరిష్కారానికి మంత్రి నారాయణ అంగీకారం తెలిపారు.

**పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యే :** మాస్టర్‌ప్లాన్ పై సమీక్షా చేశాం. కొన్ని రోడ్లకు పక్కన చిన్నచిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతు న్నారు.వీటికి సంబంధించి ఇబ బ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణ ను కోరాము.అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి.

**విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే:** విజన్ 2047 పై ఫోకస్ పెట్టినట్టుగానే సీఎం చంద్రబాబు వైజాగ్ పై దృష్టి పెట్టారు.రాష్ట్రంలోమున్సిపల్ శాఖా చాలా కీలకం,వైజాగ్ మాస్టర్ ప్లాన్‌లోకొన్ని లోసుగులు న్నాయి. ఇవన్నీ సరిచేయాలని కోరాం.

# టిడిపి మరింత బలోపేతం

>> మొట్టమొదటి సారి దళిత వ్యక్తినీ స్పీకర్ గా చేసిన ఘనత మది. రాష్ట్రంలో గత 5 ఏళ్ల ప్రజాస్వామ్యం ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసిందని అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించామని మిగిలిన వాటిని గత ప్రభుత్వం నిలిపేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసిందని తెలిపారు. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. బీసీవిద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని సీఎం అన్నారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో 13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో 6 వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

**మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి షైనాబ్ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం:** రాష్ట్రమైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి షైనాబ్ మృతికి సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. షైనాబ్ మృతితో విషాదంలో ఉన్న ఫరూక్ కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతిని తెలిపారు. ఫరూక్ కుటుంబానికి అల్లా మనోధైర్యాన్ని అందించాలని ప్రార్థించారు.



శుక్రవారం శ్రీసిటీలో ఓజేఐ ఇండియా ప్యాకేజింగ్ పరిశ్రమను ప్రారంభిస్తున్న కంపెనీ ప్రతినిధులు

# శ్రీసిటీలో ఓజేఐ ఇండియా ప్యాకేజింగ్ పరిశ్రమ ప్రారంభం

>>షన్ ప్రెసిడెంట్,గ్రూప్ సీఈవో హిరోయుకి ఇసోనో, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడి, ఓజీ ఇండియా ప్యాకేజింగ్ సీఈవో యోషియుకి కురహషి లాంఛనంగా రిబ్బన్ కత్తరించి కంపెనీని ప్రారంభించారు. దేశంలో ఇది 5వ ప్లాంట్ కాగా, దక్షిణ భారతదేశంలో అతి పెద్దది. ఈ సందర్భంగా హిరోయుకి ఇసోనో మాట్లాడుతూ ఓజేఐ సంస్థ ప్రపంచ వ్యాప్త వృద్ధి ప్రణాళికలో భారతదేశం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సుస్థిరత, ఆవిష్కరణల ద్వారా నిర్మించిన ఈ శ్రీసిటీ ప్లాంటు, దక్షిణ భారతదేశ ప్యాకేజింగ్ అవసరాలకు అనుగుణంగా పని చేస్తుందన్నారు. ప్లాంటు నిర్మాణాన్ని సకాలంలోపూర్తి చేయడంలో శ్రీసిటీ సహకారాన్ని ఆయన అభినందించారు. యోషియుకి కురహషి మాట్లాడుతూ భారత్‌లో ఓజీప్రయాణాన్ని భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ఓజీఐ గ్రూప్ విస్తరణ జపాన్-భారత్‌సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మునియో తకాహషి వ్యాఖ్యనించారు. ఓజేఐఇండియా బృందాన్ని రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబంలో మరో ప్రముఖసంస్థ చేరడం పట్ల గర్విస్తున్నామన్నారు.శ్రీసిటీలో 43వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటైన అత్యాధునిక ఓజీఇండియా ప్లాంటు,100మిలియన్ల వార్షిక సామర్థ్యంతో అట్ట పెట్టెలు,ఇతర ఉపకరణాలు తయారుచేస్తుంది.దక్షిణ భారతదేశ డిమాండ్ మేరకు ఉత్పత్తులు అందిస్తుంది.




శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాలల జేసీ నేతలు

# మాలల సింహగర్జన వాయిదా

>> చట్టపరంగా వాపసు తీసుకోవడం జరుగుందన్నారు. అయితే దేశం, రాష్ట్ర, జిల్లా, రాయలసీమ ప్రాంతాలోని మాలల సంఘాల నేతలు, మాలలు, వారి కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని తెలుసుకుని 23న తిరుపతిలో జరిగే సభను రద్దు చేయడం జరిగిందని, త్వరలో మరో తేదీని ప్రకటించి మంచి క్రీడా మైదానంలో మాలల సింహగర్జన సభను విజయవంతం చేస్తామని తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని తిరుపతికి రావద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

# సిఎస్‌తో నేషనల్ డిఫెన్స్ కళాశాల బృందం భేటీ

>> ఎనలేని సేవలు అందిస్తు న్నాయని పేర్కొన్నారు. ఉదాహరణకు విశాఖపట్నంలలో హుద్ హుద్ తుఫాను సమయంలో వారం రోజుల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చేయడులోను,గత ఏడాది విజయవాడలో సంభవించిన వరదల్లోను రక్షణ దళాలు అందించిన సేవలను సిఎస్ విజయానంద్ గుర్తు చేశారు.నేషనల్ డిఫెన్స్ కళాశాల ప్రతినిధి బృందానికి నేతృత్వం వహిస్తున్న మేజర్ జనరల్ సిపి సంగ్ర మాట్లాడుతూ తమ కళాశాల వివిధ విభాగాలకు చెందిన 16 మంది అధికారులతో కూడిన బృందం స్టడీ టూర్‌లో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించడం జరుగుతోందని తెలిపారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు,రాష్ట్ర ప్రభుత్వ విభాగాలను వాటి కార్యకలాపాలు ఈ బృందం అధ్యయనం చేస్తోందని పేర్కొన్నారు.ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే నేషనల్ డిఫెన్స్ కళాశాలకు చెందిన మేజర్ జనరల్ సిపి సంగ్ర సహా వివిధ విభాగాలకు చెందిన బ్రిగేడియర్లు మన్జీత్ సింగ్, మునీస్ చంద్ర తమాంగ్, అతుల్ రాజ్ ఫుత్,సందీప్ కుమార్ రాకేశ్,అమితోష్ సింగ్,కెఎస్ పుష్ప కుమార, కంమాండర్లు, కల్నల్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బ్రీడర్ విత్తనాల సరఫరాకు కేంద్రం ఆమోదం

>> రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల వ్యవసాయ శాఖాది పతులతో ,జాతీయ స్థాయి ప్రభుత్వ , ప్రభుత్వ రంగ విత్తన పరిశోధనా సంస్థలు ,సరఫరా సంస్థలతో రెండురోజులపాటు దేశ రాజధాని ఢిల్లీలో ఖరీఫ్ 2025 జోనల్ విత్తన సమీక్ష సమావేశం జరిగింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ,విత్తనముల సంయుక్త కార్యదర్శి అజిత్ కుమార్ సాహూ, ఆధ్వర్యములో జరిగింది విత్తన సహాయ కమిషనర్ మరియు అదనపు డైరెక్టర్ జనరల్ ఐకార్‌చందర్ మోహన్‌లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మొదటి రోజు ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ప్రతిపాదించిన విత్తన రకాల ఎంపిక,వాటి లభ్యత ,సరఫరా పై సమీక్ష నిర్వహించారు.గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ,రైతు స్థాయిలో ధ్రువీకరణ విత్తనాల విత్తనోత్పత్తి తదితర అంశాలపై చర్చించారు. రెండవరోజు జరిగిన సదస్సులో ప్రతిష్మాత్మక పరిశోధనా క్షేత్రంలు ,సంస్థల ద్వారా కొత్తగా విడుదలైన అధికదిగుబడినిచ్చే వంగడాలు ,నోటిఫైడ్ రకాల విత్తనముల లక్షణాలు ,వాటి దిగుబడులు , తెగుళ్లను తట్టుకునే అంశాలను వివరించారు. బ్రీడర్ విత్తనాల ప్రాముఖ్యతను తెలుపుతూ రైతులే వారి క్షేత్రాలలో నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసుకునేలా 7పంటలకు అనగా వేరుశనగ , వరి,కంది ,పెసర ,మినుము ,రాగి మరియు సజ్జ పంటల బ్రీడర్ విత్తనాలు ను రాయితీ కల్పించటం జరిగిందని ,తద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ఖరీఫ్ సీజన్ 2026 నుండి బ్రీడర్ విత్తనం సాగునుండి తరువాతి సీజన్ కు మూల (ఫౌండేషన్) విత్తనముగా మరియు వాటి నుండి తదుపరి సీజన్ కు ధ్రువీకరించిన (సర్టిఫైడ్) విత్తనముగా ప్రత్యుత్పత్తి చేసుకుంటూ 2027 -28 సంవత్సరానికల్ల రైతు స్థాయిలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి చేసుకునే విధముగా ప్రణాళికలను రాష్ట్రాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సంచాలకులు తరుపున పాల్గొన్న విత్తన సంయుక్త సంచాలకులు కృపదాస్ మాట్లాడుతూ ఈ సమావేశములో మనరాష్ట్ర ప్రతిపాదనలకు 1736 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాలను 7 పంటలకు రాయితీపై సరఫరాకు ఆమోదం తెలుపటం చాలా ఆనంద దాయకమన్నారు. పంటలలో ఎటు వంటి కొరత రాకుండా 3,35,720క్వింటాళ్ల ధ్రువీకరణ (సర్టిఫైడ్)విత్తనాలను ముందస్తు వ్యూహం, ప్రణాళికతో వ్యయసాయసంచాలకులు డిల్లీరావు వారి ఆదేశాల ప్రకారం కార్యాచరణ చేపడతామని తెలిపారు.



శుక్రవారం తిరుమలలో భక్తులకు ప్రసాద వితరణ గావిస్తున్న నారా భువనేశ్వరి, బ్రాహ్మణి

# ఆన్‌లైన్‌లో అలమారాలు బుక్ చేసి రూ.3.65 లక్షలు మోసం

## కంపెనీ బ్యాంకు ఖాతాలు సీజ్ చేసి బాధితుడికి న్యాయం చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**చిత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో అలమారాలు కొనుగోలు చేయడం కోసం 3.65 లక్షల రూపాయలు కట్టించుకుని అలమారాలు డెవలరీ చేయకుండా, ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరం జరుపకుండా మిన్నకుండిపోయిన ఓ కంపెనీకి చిత్తూరు సైబర్ క్రైం పోలీసులు షాక్ ఇచ్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆ కంపెనీకి చెందిన పూర్తి బ్యాంకు అకౌంట్లను సీజ్ చేయడంతో దిగి వచ్చిన కంపెనీ ప్రతినిధులు బాధితుడు ఇచ్చిన అర్డర్ మేరకు అలమారాలు డెవలరీ చేశారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు నగరానికి చెందిన ఓ వ్యక్తి అలమారాలు కొనుగోలు కోసం క్రెబ్రోస్ అరిస్టో లిమిటెడ్‌కు గత ఏడాది అక్టోబర్ 31వ తేదీన ఆన్‌లైన్‌లో క్యూఆర్ కోడ్ ఉపయోగించి 3.65 లక్షల రూపాయలు పంపాడు. బాధితుడు కంపెనీకి చెప్పిన మేరకు డబ్బులు జమ చేసిన కంపెనీ నుండి ఎలాంటి అలమారాలు రాకపోగా విషయం తెలుసుకుందామని ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నిస్తే సరైన సమాధానం కంపెనీ నుండి వచ్చేది కాదు. ఈ మేరకు తాను మోసపోయానని గ్రహించి బాధితుడు ఈ ఏడాది మార్చి 10న చిత్తూరు సైబర్ పోలీసులను కలిసి ఫిర్యాదు చేశాడు. ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు చిత్తూరు సైబర్ క్రైం పోలీసులు స్పందించి రంగంలోకి దిగారు. బాధితుడు డిపాజిట్ చేసిన కంపెనీ బ్యాంకు లావాదేవిలను గుర్తించి ఆ కంపెనీ బ్యాంకు లావాదేవిలను సీజ్ చేశారు. ఆపై సైబర్ క్రైం పోలీసులు కంపెనీ అధికారులకు మాట్లాడి బాధితుడికి అర్డర్ చేసిన అలమారాలను మార్చి 19న డెవవరీ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ విషయంపై చిత్తూరు సైబర్ క్రైం పోలీసులను ఎస్పీ మణికంఠ చందోలు అభినందించారు. ఆన్‌లైన్ లావాదేవిలు, పేమెంట్లు, వ్యక్తిగత సమాచార రక్షణపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వుండాలన్నారు. సైబర్ మోసం జరిగితే సత్వరం స్పందించాల్సిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు.

# పెద్ద ఎత్తున నీటి కుంటలు: డిప్యూటీ సిఎం పవన్

**చిత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త:** జల సంరక్షణ చర్యల్లో భాగంగా ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పంట నీటి కుంటల నిర్మాణం చేపట్టాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. అమరావతి నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లతో ఉపాధి హామీ పనులపై సమీక్షించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడానికి రానున్న కాలంలో నీటి ఎద్దడిని కట్టడి చేయడానికి పంట నీటి కుంటల నిర్మాణం ఎంతో తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5లక్షల పంట నీటి కుంటలను జూన్ నెలాఖరుకు నిర్మించడానికి జిల్లా వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వేసవిలో ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు సౌకర్యాలు కల్పించాలన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో మంజూరైన సిమెంటు రోడ్లు, గోకులం షెడ్ల నిర్మాణాలను సత్వరం పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్చువల్ విధానంలో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో జిల్లాకు 207కిమీ సిసి రోడ్లు మంజూరు అయ్యాయని ఇందులో 151 కిమీ సిమెంటు రోడ్లు పూర్తి చేయడం జరిగిందని వివరించారు. అలాగేఫారం ఫాండ్స్ లక్ష్యం 12,984 కాగా ఇప్పటికే 17 వేల ఫారంపాండ్లు మంజూరు చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి రవికుమార్ పాల్గొన్నారు.

# జీవన శైలిని మార్చుకోవడం ద్వారా కేన్సర్‌ను గెలుద్దాం

**తిరుపతి హెల్త్, మార్చి 21 ప్రభాతవార్త :** జీవన శైలిని మార్చుకోవడం ద్వారా క్యాన్సర్‌ను గెలుద్దామని టాటా ట్రస్ట్ పీఆర్వో హేమంత్‌కుమార్ అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం టాటా ట్రస్ట్ వారి సహకారంతో తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని శివజ్యోతి నగర్ రాస్ క్లస్టర్ ఆఫీస్ ఆవరణంలో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ పీఆర్వో హేమంత్‌కుమార్ మాట్లాడుతూ మితాహారం క్రమం తప్పని వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ఆస్పత్రి సిబ్బందితోపాటు రాస్ సిబ్బంది బాలాజీ, గీత, క్లస్టర్ లీడర్లు సత్యవతి, స్వరూప, అయేషా, తదితరులు పాల్గొన్నారు.

# పోసానికి ఊరట

>> అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకునేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టుబెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరుచేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేకచోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏజిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. శనివారం ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సినీపరిశ్రమ అభివృద్ధికి కొత్త విధానం భేష్

## చలనచిత్ర నిర్మాతల మండలి

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినీపరిశ్రమ అభివృద్ధి కో సం నూతన విధానాన్ని తీసుకొస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ప్రకటించింది. ఈ మే రకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మం త్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నిర్మాతల మండలి పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్ప టికే ప్రభుత్వానికి పంపించినట్లు వెల్లడించింది. వైజాగ్, తిరుపతి, రాజమహేంద్రవరంలో స్టూడి యోలు నిర్మించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అలాగే నిర్మాతలు, కళాకారులు, దర్శకులు, సాంకేతిక నిపుణుల నివాసాల కోసం స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి విన్న వించినట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ లో సినీప రిశ్రమ వేగంగా అభివృద్ధి కోసం ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపింది. అలాగే గతంలో ఉన్న నంది అవార్డులను పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న అవార్డులను కూడా ఇవ్వాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. తమ ప్రతిపాదలనపై ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నట్లు నిర్మాతల మండలి వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 22-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి తె.5.25
మూల రా.3.23
వర్జ్యం ఉ.10.17-12.00
దు.ఉ.6.19-7.56
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితులతో అకారణ విరోధాలు ఏర్పడవచ్చు. మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం.

**వృషభం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు. మానసిక అశాంతి.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**సింహం:** ఆస్తి వివాదాలు తీరి లబ్దిపొందుతారు. నూతన వస్తు వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. నూతన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

22-3Pg3exHMNWJQE.qxd:22-3Pg3exHMNWJQE.qxd 1/1/02 8:50 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 49 పేజీలు: 16 వెల: 6.50

**కర్ణాటక అసెంబ్లీలో 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు**
5లో

**నేడు చెన్నైలో డీలిమిటేషన్‌పై జెఎసి భేటీ**

# విశాఖకు మాస్టర్ ప్లాన్

## నాలుగు నెలల్లోగా సిద్ధం

### మెట్రో రైలు ఈ బృహత్తణాళికలో భాగమే

### రోడ్ల విస్తరణకు చర్యలు: మంత్రి నారాయణ



శుక్రవారం సచివాలయంలో విశాఖ ఎమ్మెల్యేలు,జివిఎంసీ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పి.నారాయణ

**సచివాలయం,మార్చి 21,ప్రభాతవార్త:** రాబోయే 30ఏళ్ళను దృష్టిలో పెట్టుకొని వైజాగ్ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.శుక్రవారం సచివా లయంలో విశాఖ నగర పరిధిలోని ఎమ్మెల్యేలు అధికారులతో సమీ క్షా సమావేశం నిర్వహించారు.గత ప్రభుత్వంలో స్వార్థంకోసం మాస్టర్‌ప్లాన్ రూపొందించారని మళ్ళీ మార్పులు చేసిప్రజ ాభిప్రాయంతో ఫైనల్ ప్లాన్ విడుదల చేస్తామన్నారు.విశాఖ పట్నం నగర అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై జీవిఎంసి పరిధిలోని ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ మాట్లాడారు.సచివాలయంలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, కొణతాల రామకృష్ణ,పంచకర్ల రమేష్, వంశీకృష్ణ,శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, ఏపియుఎఫ్ఐడిసి చైర్మన్ షీలా గోవింద్, విఎమ్మార్‌డిఏ చైర్మన్ ప్రణవ గోపాల్,రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా,మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్,మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, విఎమ్మార్‌డిఏ కమి షనర్ విశ్వనాథ్,ఇతర అధికారులు హాజరయ్యారు.వైజాగ్‌లో రోడ్ల విస్తరణ,ట్రాఫిక్ సమస్యలు,మెట్రోరైల్ ప్రాజెక్టు,భూముల ఆక్రమణ,తాగునీటి సమస్య,టిడిఆర్ బాండ్లు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాలను సమావేశంలో ఎమ్మెల్యేలు, ప్రస్తావించారు. సమావేశం ముగిసినతర్వాత మంత్రి నారాయణతోపాటు పలువురు ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడారు.

**మంత్రి నారాయణ:** గతంలో స్వార్థంకోసం విశాఖ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించారు. తిరిగి మళ్లీ మార్పులు చేసి మాస్టర్ ప్లాన్ ఆన్‌లైన్ లో ఉంచుతాం.ప్రజల నుంచి అభిప్రాయం తీసుకొని మాస్టర్‌ప్లాన్ 4నెలల్లో ఫైనల్ చేస్తాం,మాస్టార్‌ప్లాన్ అంటే రాబోయే 30ఏళ్ళను దృష్టిలో పెట్టుకొని చేయాలి.రోడ్లు వెడల్పుచేయాల్సింది, మెట్రోరైల్ కూడా మాస్టర్‌ప్లాన్‌లో భాగమే 8క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లైఓవర్లు ఉన్నాయి.భోగాపురం ఎయిర్‌పోర్టు రోడ్లవల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయి. దీంతో రోడ్లవిస్తరణ చేయాల్సి ఉంది తాగునీటి సమస్య కూడా ఉంది.అన్నిసమస్యలు పరిష్కరిస్తాం.విశాఖ అభివృద్ధి >>2



శుక్రవారం తిరుమలలో ధ్వజస్తంభం వద్ద ప్రణమిల్లుతున్న సిఎం చంద్రబాబు, మనుమడు దేవాన్ష్

## ఆలయ నిర్మాణాలకు

# ప్రత్యేక ట్రస్టు

### ప్రతి రాజధానిలో శ్రీనివాసుని ఆలయ నిర్మాణం

### దేవలోక్,ముంతాజ్‌హోటల్, ఎంఆర్‌కెఆర్‌కు భూ కేటాయింపులు రద్దు

### సమాజహితం కోసం అంతా పనిచేయాలి: సిఎం చంద్రబాబు

**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** మానవసేవే మాధవసేవగా హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో ఎస్వీఅన్నదానం,ప్రాణదానం ట్రస్ట్ తరహాలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యాల నిర్మాణాలకు ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ ట్రస్ట్ ద్వారా దాతల నుండి నిధులు సేకరించి హిందువులు ఎక్కువగా ఉన్న ప్రతిచోటా శ్రీవారి ఆలయాల నిర్మాణాలు చేపడతామన్నారు. దేశంలోని అన్ని రాజధానులలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. సమాజ హితంకోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సిఎం పిలుపునిచ్చారు. గ్రామాల్లోని ఆలయాల్లో అందరూ సేవచేయాలని ఆయన కోరారు. మనవడు నారాదేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి కులదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించి ఆశీస్సులందుకున్నారు.అన్నప్రసాద భవనంలో 44లక్షలు రూపాయలు ఒకరోజు అన్నప్రసాదానికి వితరణ చేసి స్వయంగా భక్తులకు వడ్డించారు. అనంతరం పద్మావతి విశ్రాంతి గృహంలో మీడియా ప్రతినిధులతో పలుఅంశాలు తెలియజేశారు. మానవసేవలో భాగంగా టిటిడి ఆధ్వర్యంలో ఎస్వీ అన్నదానం ట్రస్ట్ ఏర్పాటుచేసి ప్రస్తుతం 2,200కోట్ల రూపాయలు >>2

## డ్రగ్స్ దుర్వినియోగంపై

# విజిలెన్స్ కొరడా

### 'ఆపరేషన్ గరుడ' పేరుతో మెడికల్ షాపులపై విస్తృతంగా దాడులు

### ఎన్‌ఆర్ఐ డ్రగ్స్‌ను గుర్తించిన అధికారులు

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీలో ఆపరేషన్ గరుడ నిర్వహించారు. ఆపరేషన్ గరుడలో భాగంగా డీజీపీ ఆదేశాల మేరకు ఐజీ ఈగల్ టీమ్, విజిలెన్స్ ఎండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లోకల్ పోలీస్, డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయి. డ్రగ్స్ దుర్వినియోగంపై రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాప్స్, ఏజెన్సీస్‌పై అధికారులు దాడులు చేసున్నారు. మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయా అనే దానిపై అధికారులు తనిఖీలు చేపట్టారు విజయవాడనగర వ్యాప్తంగా మెడికల్ షాపులపై ఈగల్ టీమ్ దాడులు నిర్వహించారు. ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ ఆధ్వర్యంలో దాడులు కొనసాగాయి. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 100 టీమ్స్ తో దాడులు చేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఈగల్ టీమ్ ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు. యువత డ్రగ్స్, గంజాయి అందుబాటులో లేకపోవడంతో మత్తు టాబ్లెట్స్‌కు బానిసలుగా మారుతున్నారన్నారు. మెడికల్ షాపు నిర్వాహకులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ అమ్ముతున్నారన్నారు. యువత మత్తు టాబ్లెట్స్ తీసుకొని మత్తులో జోగుతున్నారని, మత్తులో యువత నేరాలవైపు అడుగులు వేసే అవకాశం ఉందని తెలిపారు.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ మెడికల్ >>2



మెడికల్ షాపులపై దాడుల దృశ్యం

## మాలల సింహాగర్జన

# వాయిదా

### త్వరలో మరో తేదీని ప్రకటిస్తాం: మాలల జెఎసి నేతల వెల్లడి

**తిరుపతి హెల్త్, మార్చి 21 ప్రభాతవార్త:** ఈ నెల 23న తిరుపతి శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్కూల్ క్రీడా మైదానంలో జరగాల్సిన మాలల జేఏసీ సింహగర్జన కొన్ని అన్ని వార్య కారణాల వలన వాయిదా పడిందని మాలల రాష్ట్ర జేఏసీ నేతలు దుగ్గాని జయరాం, తాళ్ళపాక దాము, రత్నం, సద కుప్పం జయచంద్ర, రాజ్‌కుమార్, సుబ్రమణ్యం, ఉమామహేశ్వరరావు తెలియజేశారు. ఈ మేరకు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాయలసీమ మాలల ఐక్యతలో భాగంగా ఈనెల 23న ఎస్వీజే ఎన్ఎం స్కూల్ క్రీడా మైదానంలో మాలల ఐక్యవేదిక సింహగర్జన కార్యక్రమం జరిగి ఉండేదన్నారు. అయితే మొదటి గ్రౌండ్‌కు కమిషనర్ మౌర్య పర్మిషన్ ఇచ్చిందని, అటు పిమ్మట ఎస్పీ, కలెక్టర్ ఆదేశాల మేరకు పర్మిషన్ రద్దు చేసినట్లు చెప్పారు. అడ్వాన్స్ క్రింద మున్సిపల్‌కమిషనర్‌కు రూ. 60వేలు కట్టామని, ఆ డబ్బులు >>2

## పులులు, వన్యప్రాణుల

# సంరక్షణకు చర్యలు

### డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:**పులులు, ఇతర వన్యప్రాణాల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం ఏపీ వ్యాప్తంగా 50నగరవనాలు ఉన్నాయని స్పష్టం చేశారు. 202425 సంవత్సరానికి మరో 11 నగర వనాలు మంజూరు చేయబడ్డాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పులుల సంరక్షణ అంటే కేవలం పులుల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని,వన్యప్రాణులు, స్థానిక సమాజాలకు ప్రయో జనం చేకూర్చే సామరస్యపూర్వక పర్యావరణ వ్యవస్థను నిర్వహించడమని చెప్పారు. శుక్రవారం ఇవాళ(శుక్రవారం) పులులపై వార్షిక నివేదికను విడుదల చేసి, >>2

# టిడిపి మరింత బలోపేతం

**ప్రతికార్యకర్త పార్టీకి అధినేత..**

**కార్యకర్తలతో ప్రతి బుధవారం సమావేశం జరిపి సమస్యలు పరిష్కరించాలని నేతలకు సిఎం చంద్రబాబు ఆదేశం**

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీని అత్యంత బలోపేతం చేసే దిశలో టీడీపీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జులు కీలక బాధ్యతను తీసుకోవాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశించారు.టీడీపీ కార్యాలయం నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుని హోదాలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఇదే అంశాన్ని "ఎక్స్" వేదికగా పోస్టు చేసారు. టీడీపీలో కార్యకర్తే అధినేత అని అధిష్ఠానం స్పష్టం చేసింది. ప్రతి బుధవారం వారితో సమావేశం నిర్వహించాలని టీడీపీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జీలకు సూచనలు చేసింది. సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించింది. పార్టీ కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించాలని దిశానిర్దేశం చేసింది. నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జీలను తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆదేశించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, విభాగాలు, కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించాలని దిశానిర్దేశం చేశారు. అదే రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించాలని సూచించారు. ఇన్‌ఛార్జి మంత్రులు తమకు అప్పగించిన జిల్లాల్లో నెలకు రెండు రోజులు తప్పనిసరిగా పర్యటించాలని పేర్కొన్నారులోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడు, జోనల్ కోఆర్డినేటర్లతో కలిసి పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీటింగ్ మినిట్స్‌ను తమకు పంపాలని, ఎవరైనా సమావేశం నిర్వహించకపోతే లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఏప్రిల్ 15 నాటికి కుటుంబ సాధికార సమితి, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు, ఏప్రిల్ 30వ తేదీలోపు గ్రామస్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గ స్థాయి వరకు ఉన్న ప్రధాన, అనుబంధ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం బలమని, దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తమ పార్టీకి ఉందని కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించి అతి పెద్ద కుటుంబంగా మారిన నేపథ్యంలో కార్యకర్తే అధినేత అని లోకేశ్ పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో ఉత్తమ పని తీరు కనబరిచినవారు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, శంఖారావం ఫీల్డ్ వర్కులు, ఓటర్ వెరిఫికేషన్, పార్టీ యాప్స్ డౌన్‌లోడ్ చేయిస్తున్న కార్యక్రమాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు అని పార్టీ కార్యాలయం ఆ ప్రకటనలో పేర్కొంది. ఇదే సందర్భంలో ఎస్సీ వర్గీకరణను మనం అమలు చేస్తున్నాం,ఈ విషయం అందరికి తెలియాలి,అవగాహన కల్పించాలన్నారు. కుల వివక్షపై యుద్ధం చేసిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం 108 జీవో ప్రకారం వారానికి ఒక్క ఊరూ వెళ్లి అధికారులు వివక్షపై ఆరా తియ్యాలని చెప్పం.. వివక్షత ఉంటే వారిపై అట్రాసిటీ కేసులు పెటాలని చెప్పంవివక్షలపై పోరాటం చేసిన వారికి అవార్డులు ఇచ్చాము..అనేక ప్రాంతాలలో సోషల్ ఈక్వాలిటీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. గిరిజన భూములపై హక్కులు కల్పించింది ఎన్టీఆర్ అయితే వాటిని కాపాడుతుంది. టిడిపి ప్రభుత్వం వివక్షలు పోవడానికి మొత్తం 27జీవోలను ఇవ్వడం జరిగింది. >>2



# పోసానికి ఊరట

### బెయిలు మంజూరు చేసిన గుంటూరు సిఐడి కోర్టు

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీచలనచిత్ర,నాటక,టీవీ రంగ అభివృద్ధి సంస్థ మాజీచైర్మన్ పోసాని కృష్ణ మురళికి ఊరటలభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్,లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని >>2

## బ్రీడర్ విత్తనాల సరఫరాకు కేంద్రం

# ఆమోదం

### వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి 1736 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాల సరఫరాకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించిందని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు తెలిపారు.భారత ప్రభుత్వ కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ విత్తన విభాగం జాతీయస్థాయిలో, మన దేశంలోని అన్ని >>2

## సిఎస్‌తో నేషనల్ డిఫెన్స్

# కళాశాల బృందం భేటీ

### రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన సిఎస్ విజయానంద్



శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో భేటీ అయిన న్యూఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కళాశాల బృందం.

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** న్యూఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కళాశాలకు చెందిన పలువురు అధికారుల బృందం శుక్రవారం విజయవాడలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో ఆయన క్యాంపు కార్యాలయంలో తో సమావేశం అయింది.మేజర్ జనరల్ సిపి సంగ్ర నేతృత్వంలోని ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్స్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఆర్డిఓ తదితర విభాగాలకు చెందిన అధికారుల బృందం వారి స్టడీ టూర్ లో భాగంగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా సిఎస్ తో సమావేశం కావడం జరిగింది. ఈసందర్భంగా ఆబృందం ప్రతినిధులు రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి సిఎస్ ను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వారికి వివరించారు.ముఖ్యంగా స్వర్ణాంధ్ర ఆశయ సాధనకు పది సూత్రాల ప్రణాళిక ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.అదే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలులో సాంకేతిక వినియోగం గురించి సిఎస్ విజయానంద్ వారికి వివరించారు.ఇటీవల రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశపెట్టి ప్రజలకు ఏవిధంగా సులభంగా పౌర సేవలు అందిస్తుందీ వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 970 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరం ఉందని తీర ప్రాంతంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ నూతన ఓడరేవుల నిర్మాణం, గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల గురించి సిఎస్ విజయానంద్ ఎన్డిసి ప్రతినిధి బృందానికి వివరించారు. రాబోయే దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా,సర్వీస్ సెక్టార్,తయారీ రంగం, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కానుందని తెలిపారు. అందుకనుణంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక ప్రాజెక్టులను చేపడుతున్నట్టు తెలిపారు.అంతేగాక వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున సాంకేతికత వినియోగం, ఉద్యాన వనరంగం,ప్రకృతి సేద్యం వంటి రంగాల్లో దేశంలో ఏపిని మొదటి స్థానంలో నిలిపేందుకు చేస్తున్న కృషిని సిఎస్ వారికి వివరించారు.రాష్ట్రంలో వివిధ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఎన్డిఆర్ఎఫ్ తదితర కేంద్ర రక్షణ దళాలు రాష్ట్రానికి >>2

## శ్రీసిటీలో ఒజెఐ ఇండియా

# ప్యాకేజింగ్ పరిశ్రమ ప్రారంభం

**సత్యవేడు, మార్చి 21 ప్రభాతవార్త:** అట్టపెట్టెలు, ఇతర ప్యాకేజింగ్ వస్తువుల తయారీలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఓజేఐ గ్రూప్ అనుబంధ సంస్థ ఓజేఐ ఇండియా ప్యాకేజింగ్ ప్రైవేటు లిమిటెడ్ నూతన పరిశ్రమకు శుక్రవారం శ్రీసిటీలో ప్రారంభోత్సవం జరిగింది. కంపెనీ కస్టమర్లు, సరఫరా దారులు, ఇతర ప్రతినిధుల సమక్షంలో చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహాషి, ఓజీ హోల్డింగ్స్ కార్పొరే >>2

22-3Pg6exHMNWJQE.qxd:22-3Pg6exHMNWJQE.qxd 1/1/02 8:16 AM Page 1



## ముంతాజ్ హోటల్ భూ కేటాయింపు రద్దు అభినందనీయం

**- బిసివై రామచంద్ర యాదవ్**

**పుంగనూరు, మార్చి 21, ప్రభాతవార్త** తిరుమల పరిధిలో ముంతాజ్ హోటల్‌కు కేటాయించిన భూమిని రద్దు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బీసీవై అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ధన్యావాదాలు తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేయడం అభినందనీయమని అన్నారు. తిరుమల పాదాల చెంత ముంతాజ్ హోటళ్లకు సంబంధించి మొత్తం వ్యవహారాలను రద్దు చేయడం ప్రకటనతో ఆగకుండా, దీనిపై వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఆ భూమిని టీటీడీకి అప్పగించి కేవలం స్వామివారి భక్తుల సేవల కోసం వినియోగించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. దీనితోపాటు బీసీవై పార్టీ, రాష్ట్రప్రభుత్వం ముందు ఉంచిన మిగిలిన డిమాండ్లపై కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాజకీయాలు, కులాలు, వ్యాపారాలకు సంబంధం లేకుండా కేవలం భక్తుల సౌకర్యార్థం స్వామివారి పవిత్రత కోసం పాలకవర్గం ప్రక్షాళన, వీఐపీ దర్శనాలు రద్దు, సొంత గోశాల ఏర్పాటు వంటి కీలక డిమాండ్లను కూడా పరిశీలించి తిరుమలకు పూర్తిస్థాయిలో మంచి చేయాలన్నారు.

# ఏడుకొండలు వేంకటేశ్వరస్వామి సొంతం

### శ్రీవారి పవిత్రత కాపాడుకోవాలి



సిఎం కుటుంబసభ్యులకు శ్రీవారి ప్రసాదాలందజేస్తున్న టిటిడి ఛైర్మన్ నాయుడు, ఇఒశ్యామలరావు

**- శ్రీవారిసేవ మరింత పకడ్బందీగా అమలు**

**- ఇష్టదైవం దర్శనంలో సిఎం చంద్రబాబు**

**తిరుమల,మార్చి 21ప్రభాత వార్తప్రతినిధి** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని సిఎం చంద్రబాబునాయుడు సూచించారు. పుణ్యక్షేత్రం ఏడుకొండలు శ్రీవేంకటేశ్వర స్వామివేనన్నారు. ఇక్కడ స్వామివారి నామం తప్ప మరెలాంటి పదం వినిపించ కూడదని అధికారులకు సూచించారు. స్వామి వారి పవిత్రతను కాపాడటానికి ఎప్పుడూ ముందుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. రాష్ట్రప్రజలపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించానన్నారు. శ్రీవారి ఆశీస్సులతోనే అమరావతి రాజధాని పున: నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీవారి సేవను మరింత పకడ్బందీగా అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టాలని, అమరావతిలో శ్రీనివాస కల్యాణోత్సవం ద్వారా నూతనోత్సాహం, నమ్మకం పెరిగిందన్నారు. మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్ర వారం ఉదయం సతీ మణి నారా భువనేశ్వరి, కుమారుడు, రాష్ట్ర మంత్రి నారాలోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు నారా దేవాన్ష్‌తో కలసి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఉదయం మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజ స్తంభానికి నమస్కరించారు. అనంతరం ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. శ్రీవారి చెంత దాదాపు 20నిమిషాలు తదేకంగా ఆధ్యాత్మికతతతోనే గడిపారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని బహుకరించారు. మనవడు దేవాన్ష్‌కు వేదపండితులు స్వామివారి వస్త్రాన్ని సత్కరించారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి పంచగవ్య ఉత్పత్తులు, అగరబత్తీలు బహుకరించారు.

శ్రీవారి పవిత్రతను కాపాడటంలో టిటిడి పాలకమండలి,, అధికారులు కలసికట్టుగా పనిచేయాలని సిఎం హితవు పలికారు. ఏడుకొండలు శ్రీవారి సొంతమని, తిరుమలలో ఎలాంటి అపవిత్ర కార్యాకలాపాలు చేయడం, భక్తులు అపచారం చేయకూదని సిఎం సూచించారు. సిఎంతోబాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్రమంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తినాని, ఆరణి శ్రీనివాసులు, డాక్టర్ మురళీమోహన్, బొజ్జల సుధీర్‌రెడ్డి, శ్రీధర్‌వర్మ, తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, అదనపు ఎస్పీ రవిమనోహర చారి, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విఎస్‌ఒలు ఎస్టీవిరామ్ కుమార్, అల్లంసురేంద్ర ఉన్నారు. నుదుటిన తిలకం ధరించి ఆలయంలో పూర్తిగా భక్తిభావంతోనే కనిపించారు.

# తిరుమల సమాచారం

## బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి భారీ విరాళం

**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి బాలాజీ ఆరోగ్యవరప్రసాదానికి ఓ దాత భారీ విరాళమిచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన ఎనర్‌టెక్‌కామ్ నెట్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత ఏవి రమణరాజు శుక్రవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి 1,00,01,116 రూపాయలు డిడిలని విరాళంగా అందించారు. ఈ విరాళాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి ఈ విరాళాలను అందజేశారు. దాతను టిటిడి అభినందించింది.



# మనిషిలో మార్పునకు నెలవు రంజాన్ మాసం

## ప్రవక్తల ఆచారాలను విస్మరిస్తున్నాం

### హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్



**శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త** సృష్టిలోని ముస్లింలు ఆచరించే పవిత్ర మాసం రంజాన్ నెల. ఈ నెల ముఖ్య ఉద్దేశ్యం మనిషిలో మార్పుకు నెలవుగా అల్లాహ్ ఆదేశించారని హాఫీజే ఖుర ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. మూడవ శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ఆయన మాట్లాడుతూ నాడు అల్లాహ్ ఆదేశాలతో మన ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం ఆచరించిన విధానాలు నేడు మనం ఆచరిస్తున్నామా? అనేది మన ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనిషి తన జీవితంలో చేసిన తప్పులను మళ్ళీ మళ్ళీ చేయనని పశ్చాత్తాపడుతూ అల్లాహ్ వద్ద రంజాన్ మాసంలోశరణు జొచ్చితే క్షమించే దయాళువు అన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో 30రోజులను మూడు అషరాలుగా విభజించారని మొదటి పది రోజులు అల్లాహ్ కరుణా కటాక్షాలను ప్రసాదించేదిగా రెండవ పది రోజులు మన తప్పులను క్షమించమని వేడుకునేదిగా చివరి 10 రోజులు అల్లాహ్ సత్యాన్వేషణ కోసం అన్నారు.చివరి పది రోజులు కన్నీరు మున్నిరుగా పరితపించి అల్లాహ్‌ను శరణుజొచ్చే రోజులు అన్నారు.ఈ రోజుల్లో మహమ్మద్ ప్రవక్త రాత్రుల్లో నిద్రించే వారు కాదని దైవధ్యానంలో ఆరాధించే వారని వివరించారు. నేడు మనం ఆచార వ్యవహారాలను మరుస్తున్నామన్నారు. నేడు మనం రంజాన్ అంటే సంతోషాలకు నిలయంగా మారామన్నారు. ఉపవాసదీక్షల సందర్భంగా సృష్టిగా భోజనం చేయటం, ఎక్కువ కాలం నిద్రతో గడుపుతున్నామన్నారు.అలాగే రంజాన్ అంటే అధిక సమయం షాపింగ్‌లో గడుపు తున్నా మన్నా రు. ఈ మాసం భక్తి ప్రవర్తులతో ఆరాధించే మాసం అనే విషయాన్ని విస్మరిస్తున్నామన్నారు. రంజాన్ మా సం లో మాన వుని సన్మా ర్గంలో నడు పుటకు ఎన్నో సూత్రాలు ఆదే శిం చార న్నా రు. ము ఖ్యం గా నిరుపేదలను పేదరికం నుంచి కాపాడటానికి ధనవంతులు తమ సంపాదనలో కొంత మేరకు 'జకాత్' ఇవ్వాల్సి ఉంటుం దన్నారు. మన వద్ద మిగులు సొమ్ములో కొంత మేరకు నిరుపేదలకు అందించాలన్నారు. సమాజంలో నిరుపేదలు కూడా సంతోషాలతో పండగ జరుపుకోవాలన్నది లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా జకాత్ ఎలా లెక్కించాలి? ఎవరికి ఇవ్వాలి అనే అంశాలను వివరించారు.

# భక్తులకు స్వయంగా అన్నదానం వెలకట్టలేని తృప్తి

**- మనవడు దేవాన్ష్ పేరున ఆనవాయితీగా అన్నదానానికి విరాళాలు : సిఎం చంద్రబాబునాయుడు**

**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో భక్తులకు చేస్తున్న అన్నదానంలో స్వయంగా పాల్గొని వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా భావితరాలకు సంస్కారం నేర్పినట్లు అవుతుందని, సమాజ హితం కోసం పనిచేసినట్లవుతుందని అన్నారు. మనవడు నారాదేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో 44లక్షలు రూపాయలు విరాళం అందించారు. దేవాన్ష్ పేరున ఒకరోజు భోజనం భక్తులకు వడ్డిస్తారు. ఉదయం అల్పాహారాన్ని స్వయంగా సిఎం చంద్రబాబునాయుడు మనవడు దేవాన్ష్‌తో కలసి కుటుంబసభ్యులు నారా భువనేశ్వరి, నారా లోకేశ్, నారా బ్రాహ్మణి భక్తులకు అన్నదానం వడ్డించారు. నేరుగా అన్నదానం చేస్తే వచ్చే తృప్తి వెలకట్టలేనిదన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నదానం కార్యక్రమం ప్రారంభిస్తే, ఈరోజు ఎస్వీ అన్నదానం ట్రస్ట్‌కు భక్తులు 2,200 కోట్లు కార్పస్‌ఫండ్ విరాళాలుగా ఇచ్చారన్నారు. భక్తులు తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కోవడం, వెంగమాంబ అన్నదానం భవనంలో అన్నప్రసా దాలు స్వీకరించడాన్ని భక్తిగా దేవుని ప్రసాదంగా భావి స్తున్నారని సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడే భక్తులతో కలసి చంద్రబాబు కుటుంబం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎమ్మెల్యేలు, టిటిడి ఉద్యోగులు పాల్గొన్నారు. భక్తులు కూడా స్వయంగా సిఎం చేత వడ్డించుకుని అన్నప్రసాదాలు స్వీకరించడం సంతోషం వ్యక్తం చేశారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న సిఎం చంద్రబాబు, మనవడు దేవాన్ష్

## ఉద్యోగుల బకాయిల చెల్లింపులకు రూ.6200 కోట్లు విడుదల

**విజయవాడ మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని ఆర్థికశాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద కలిపి రూ.6200 కోట్లను తక్షణంవిడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 11న ఉద్యోగులకు వివిధ బకాయిల కింద రూ.1033 కోట్లను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బకాయిలకు సంబంధించి రూ.6200 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం ఆదేశాలివ్వడంపై ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఓ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్ కేసు విచారణ కోసం రామ జోగయ్య పిటిషన్

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పురోగతిపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సుమోటోగా ప్రత్యేక ధర్మాసనం విచారిస్తుంది. హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి హైకోర్టు విచారించింది. ఏపీ మాజీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని మాజీ ఎంపీ, రాజకీయ విశ్లేషకుడు చేగొండి హరి రామజోగయ్య పిటీషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని కోర్టుకు ఏఏజీ తెలిపింది. ఈ విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ సమయం కోరింది. వేగంగా విచారణ చేపట్టాలని ఇదే హైకోర్టు ఆదేశాలిచ్చిందని హరిరామజోగయ్య తరపు న్యాయవాది తెలిపారు. మార్చి 31వ తేదీ వరకు ఉన్న అన్ని కేసుల విచారణ పురోగతిని సమర్పించాలని ఏఏజీకి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులపై నాలుగు వారాల పాటు ప్రత్యేక ధర్మాసనం సమయం ఇచ్చింది.

## అమరావతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి ఐసిసి ఛైర్మన్ జైషా అనుమతి

### విజయవాడ ఎంపి కేశినేని చిన్ని



**విజయవాడ.మార్చి21,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి ఐసీసీ ఛైర్మన్ జైషా అనుమతి ఇచ్చారని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)వెల్లడించారు. బీసీసీఐ కూడా రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి సహకారం అందిస్తుందని తెలిపారు. అమరావతిలో స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. విజయనగరం, మూలపాడులో క్రికెట్ అకాడమీలను పెడుతున్నామని తెలిపారు. విశాఖలో స్టేడియంలో మౌలిక వసతులు కేవలం 2 నెలల్లో ఆధునికీకరణ జరిగిందని తెలిపారు. ఈ నెలలో విశాఖలో జరిగే 2 ఐపీఎల్ మ్యాచ్‌ల తర్వాత ఎలివేషన్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. ప్రతి ఏటా 30 గ్రౌండ్లను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ప్రతిభ ఉన్న పిల్లలను గుర్తించి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. విజయవాడ, విశాఖకు మెట్రో లైన్: అమరావతి రైల్వే లైన్, ఔటర్ రింగ్ రోడ్, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడారని ఎంపీ చిన్ని తెలిపారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా సీఎం, డిప్యూటీ సీఎం, లోకేశ్ లు కృషి చేస్తున్నారని అన్నారు. అతి త్వరలో విజయవాడ, విశాఖ నగరాల్లో మెట్రో లైన్ రాబోతుందని కేంద్రం కూడా ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు.

# పాత పెన్షన్ విధానమే కార్మికులకు రక్ష

### - డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ధర్నా



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ధర్నా చేస్తున్న రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

**గుంతకల్లు రైల్వే,మార్చి 21,ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న జాతీయ పెన్షన్ పథకం ఏప్రిల్ నుంచి అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ విధానాలకు స్వస్తిపలికి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని దక్షిణ మద్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. ఎన్‌ఎఫ్‌ఐఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నిరసన వారం ముగింపు సందర్భంగా స్థానిక డిఆర్‌ఎం కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ పోస్టుల రద్దు నిర్ణయాన్ని తక్షణం ఉపసంహారించుకోవాలని, ట్రాక్ మెయింటెనర్‌ల సమస్యలను పరిష్కరించాలని, ఆదాయపు పన్ను నుంచి రన్నింగ్ సిబ్బందికి 70శాతం కి.మీల అలవెన్సును మినహాయించాలని కోవిడ్-19 మహా మ్మారి సమయంలో 2020 జనవరి నుంచి 2021 జూన్ వరకు స్థంభింపచేసిన కరువు భత్యం /భృతిలను తక్షణం చెల్లించాలని, 12గంటల డ్యూటీలను రద్దు చేసి 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలని, ట్రాక్ మెయింటెనర్‌లకు రూ.4200గ్రేడ్ పేను మంజూరు చేయాలని ,రైల్వేలో పనిచేస్తున్న అన్ని కేటగిరిల సిబ్బందికి గ్రేడ్ పే రూ.4600,రూ.4800లు గ్రేడ్ పేలో పనిచేస్తున్న సూపర్‌వైజర్లకు రూ.5400 గ్రేడ్‌పే మంజూరు చేయాలని, టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులను గ్రేడ్-1 కేటగిరిలో విలీనం చేయాలని గ్రూప్-సి ఉన్నతశ్రేణి కేటగిరిలో పనిచేస్తున్న సిబ్బందికి గెజిటెడ్ హోదా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి కె మల్లికార్జున,ఆయా బ్రాంచిల ఛైర్మన్‌లు కార్యదర్శులు విజయబాస్కర్, లక్ష్మీనారాయణ, సుబ్బ వ ల్లికాంజ్ఞ న, శ్రీరాం కుమార్, శివప్రసాద్,అ ప్పారావు, అధిక సంఖ్యలో సంఘ్ నాయకులు, కార్యకర్తలు,రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదు

**ఇరిగేషన్, రెవిన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి : మంత్రి నిమ్మల రామానాయుడు**

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సాగు,మంచినీటి సమస్య ఇబ్బందులు తలెత్తకూడదని ఏపీ ఇరిగేషన్‌శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్పష్టం చేసారు.శుక్రవారం జలవనరుల శాఖ అధికారులతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి నిమ్మల. పులు మార్గదర్శకాలు చేసారు.సాగునీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తురాదని రబీ సీజన్ మరో పది, పదిహేను రోజుల్లో ముగుస్తుండటంతో కాలువల ఆయకట్టు చివరి రైతులకు సాగు నీరందించేందుకు వాటర్ మేనేజ్మెంట్ చేసుకోవాలని జలవనరుల శాఖ అధికారులను, కలెక్టర్లను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ఆయన శుక్రవారం జలవనరుల శాఖ ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, జిడిఎస్, కర్నూలు, ఒంగోలు జిల్లాల సిఈలతో పాటు వారి పరిధిలోని ఎస్ఈలు, ఈఈ లతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేసీ కెనాల్ ఆయుకట్టు, నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల ఆయుకట్టు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఆయుకట్టు పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందించాలని మంత్రి రామానాయుడు ఆదేశించారు.నంద్యాల, పల్నాడు, ప్రకాశం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల కలెక్టర్ల తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి రామానాయుడు, సాగునీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుంటూ వారాబంది పగడ్బందీగా నిర్వహిస్తూ, ఆఖరి ఎకరం వరకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ ముగుస్తుండడంతో ఎస్ఈ స్థాయి అధికారుల నుంచి, ఈఈ లు, డిఈఈ లు, ఏఈఈ ల వరకు క్షేత్రస్థాయిలో ఉండి సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీ పంటకు రానున్న పది, పదిహేను రోజులు ఎంతో కీలకం అని, రైతులకు సాగునీరు అందించే విషయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. కాలువల పూడికలు, తూడు, లాకుల మరమ్మత్తులు వంటి సమస్యలను అధిగమించి రైతుల పంటను కాపాడాలని మంత్రి తెలిపారు.

## మెంటు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యులుగా సీఎం రమేశ్, మాగుంట, బాలశౌరి



**విజయవాడ మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంటు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన అనకాపల్లి భారతీయ జనతా పార్టీ ఎంపీ సీఎం రమేశ్, ఒంగోలు తెలుగుదేశం పార్టీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరిలు ఎన్నికయ్యారు. ఈ కమిటీలోని 15 స్థానాలకు జరిగిన ఎన్నికకు మొత్తం 22 మంది సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో ఏడుగురు సభ్యులు పోటీ నుంచి తప్పుకోవడంతో 15 మంది సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వచ్చే మే 1 వ తేదీ నుంచి 2026 ఏప్రిల్ 30 వరకు వీరి పదవీకాలం ఉంటుంది. పార్లమెంటు కమిటీల్లో అతి ముఖ్యమైనకమిటీగా దీనికి పేరుంది అంచనాల కమిటీకి జరిగిన ఎన్నికలో ఏపీ నుంచి హిందూపురం తెదేపా ఎంపీ బీకే పార్థసారథి కడప వైకాపా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపికయ్యారు.

## ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎపిఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీ శేషగిరిరావు ఆధ్వర్యంలో ప్రచురించిన ఉగాది క్యాలెండరును ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ, శాసనమండలి సభ్యులు ఏపీ పిటిడి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దువ్వారపు రామారావు ఆవిష్కరించారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కొనకల నారాయణ మాట్లాడుతూ బిసి ఉద్యోగులందరూ సమిష్టిగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని మీ సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. శాసన మండలి సభ్యులు రామారావు మాట్లాడారు.



## కంచిస్వామి సారథ్యంలో దక్షిణ కైలాసంలో హోమాలు,యాగాలు

**శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త** కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర స్వామి సారథ్యంలో శుక్రవారం లోక కళ్యాణానికి విశేష హోమాలు, యాగాలకు శ్రీకారం చుట్టారు.నాడు భరద్వాజేశ్వరుడు తన తపస్సుకు ఏర్పాటు చేసుకున్న భరద్వాజ తీర్థంలో కైలాసగిరి పర్వత పంక్తుల్లో నిర్మించిన గంగా సదన్‌లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసారు.

ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వరాలయం పర్యవేక్షిస్తుంది. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దక్షిణ భారత దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు,మఠాధిపతులు ఇక్కడ చాతుర్మాస వ్రతాన్ని ఆచరించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో లోక కళ్యాణ కోసం విశిష్ఠ హోమ పూజాది కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం ఉదయం గోపూజ,గిరి ప్రదిక్షిణ తరువాత చంద్రమౌళీశ్వరస్వామి లింగానికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ లి ంగాన్ని జగద్గురు ఆదిశంకరాచార్యుల వారు ప్రతిష్టించారు. ఈ లింగానికి పీఠాధిపతి నిత్య పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో వారు దేశ సంచారం చేసే సమయంలో ఈ లింగాన్ని తెచ్చి పూజలు,అభిషేకాలు జరపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి దక్షిణ కైలాసానికి వచ్చిన విజయేంద్రసరస్వతి వారి ఆశ్రమ ఆచారం మేరకు పూజలు,హోమాలు,అభిషేకాలు నిర్వహిస్తున్నారు .రోజులో నాలుగు కాలాల్లో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

ఆరు కారాల్లో అర్చనలు చేపట్టారు. పవిత్రమైన కైలాసగిరుల్లో వేదపండితులు చతుర్వేద అవధానం జరుపుతుంటే ప్రకృతి పునీతమైనట్లు మారింది. చుట్టు కొండలు కోనలు, పచ్చటి చెట్లు మధ్యలో కోనేరు సమీపంలో గంగా సదన్‌లో ఆరు రోజుల పాటు వేదమంత్రాలు వినబడనున్నాయి. వేద పండితులు వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాలు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో ఆశ్రమ వేద పండితుల సారథ్యంలో హోమాలు నిర్వహిస్తున్నారు. వారికి కావాల్సిన సదుపాయాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రత్యేక ఏర్పాటు చేయటం కాకుండా మంచినీటి కోసం బోరును ఏర్పాటు చేసారు.

# జనసేన పార్టీలోకి 36 వార్డు కార్పొరేటర్ మేరీ జోన్స్ దంపతులు

### సాదరంగా కండువాలతో ఆహ్వానించిన పవన్ కళ్యాణ్

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెరుగుతున్న చేరికలు

**విశాఖపట్నం, మార్చి 21, ప్రభాత వార్త :**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 36వ కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్, రాజు దంపతులు జనసేన పార్టీలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేరారు. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ విధానాలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమంపై ఆకర్షితులై పార్టీలో చేరామని కార్పొరేటర్ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల నెరవేర్చడం పై చేపడుతున్న అభివృద్ధి కి , పరిపాలనా విధానం కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, త్వరలో మరిన్ని చేరికలు వుంటాయని అన్నారు.

# కేంద్ర క్రీడా శాఖా మంత్రిని కలిసిన ఎంపీ శ్రీభరత్

(7వ పేజీ నుంచి)

అథ్లెట్లకు ఆధునిక శిక్షణ సౌకర్యాలు మరియు అధునాతన మౌలిక సదుపాయాలను అందించడం, వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం మరియు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడటానికి సహాయపడుతుంది అని ఎంపీ శ్రీభరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనకు కూడా ఎంపీ శ్రీభరత్ మంత్రికి అభ్యర్థించారు. ప్రపంచ స్థాయి శిక్షణా సౌకర్యాలు, నిపుణుల శిక్షణ మరియు ఉన్నత అథ్లెట్లను అభివృద్ధి చేయడానికి అత్యాధునిక పద్ధతులను అందించే ఈ ప్రతిష్టాత్మక కేంద్రం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. సెంటర్ అఫ్ ఎక్సెన్స్ స్థాపన ఆంధ్రప్రదేశ్ నుండి మాత్రమే కాకుండా భారతదేశం అంతటా క్రీడా ప్రతిభను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అథ్లెట్లు వారి సంబంధిత రంగాలలో రాణించడానికి అగ్రశ్రేణి వనరులను అందిస్తుందని ఆయన అన్నారు.

# ఉపాధి హామీ పథకం.. అనుబంధ ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష

(7వ పేజీ నుంచి)

పనులను పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచి ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తమ పరిధిలో ఉన్నతంగా ఆలోచించి ప్రభుత్వ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శంగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, ఉన్నతాధికారులపై ఉందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. విశాఖపట్టణం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానికంగా చేపడుతున్న చర్యలను వివరించారు. మరిన్ని ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జడ్పీ సీఈవో, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ, పంచాయతీ రాజ్ ఎస్.ఈ., డీపీవో, డ్వామా పీడీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రముఖ మన్యం కవి నూనె రమేష్ ఘన సన్మానం



**చింతూరు,మార్చి 21 ప్రభాతవార్త**

ప్రముఖ మన్యం కవి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాదమి అవార్డు గ్రహీత నూనె.రమేష్ ను స్థానిక శబరి ప్రెస్ క్లబ్ లో సీనియర్ పాత్రికేయులు ఎస్.కె.ఇబ్రహీం ( నవభారత్), సత్య ( మనం ) లు ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఇబ్రహీం మాట్లాడారు. కవి రమేష్ తన కవితా గానాలతో, మన్యం కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకొని వెళ్లారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఉపాధ్యాయులు తుర్రం.సత్తిబాబు, డి. ఆర్. ఒ కారం.మల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దృష్టికి గిరి గ్రామాల సమస్యలు తీసుకువెళ్లిన చైర్మన్ దొన్నుదొర

### పెదలబుడు పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ దాసుబాబు వినతి

**అరకు రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :-**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో నెలకొన్న సమస్యలను శుక్రవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొర తీసుకువెళ్లారు . అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దత్తత పంచాయతీ మండలంలోని పెదలబుడు పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ పంచాయతీ దాసు బాబు కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. ముఖ్యంగా అటవీ శాఖ అనుమతులు లేకపోవడంతో నిలిచిపోయిన రహదారులు, నూతన రహదారులు, తాగునీరు, అత్యంతరంగా నిలిచిపోయిన వంతెనలు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కాగా పెదలబుడు మేజర్ పంచాయతీ పరిధి లో నెలకొన్న సమస్య లను కూడా జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళ్లినట్లు ఈ సందర్భంగా ఆ పంచాయతీ సర్పంచ్ దాసుబాబు తెలిపారు. ముఖ్యంగా పంచాయతీ పరిధిలో ఉన్న పానిరంగని గ్రామం నుండి కర్సలగుడ మీదుగా గరుడగుడ వరకు రోడ్డు కం హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేయాలని, పోదు పట్టాలు ఇవ్వాలని, టూరిజం బకాయిలు ఇప్పించాలని , నువ్వు గుడ, లింబగుడ గ్రామాల్లో నిలిచిపోయిన సాగు పట్టాలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్కు దరఖాస్తు ఇవ్వడం జరిగిందని సర్పంచ్ దాసు బాబు తెలియజేశారు. అరకులోయకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు ఉన్నారు.

## భాగ్యవతి సేవా సంఘం ఆధ్వర్యంలో దారాపల్లి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పలకలు, స్టడీ మెటీరియల్, రిబ్బన్ల పంపిణీ






**ముంచంగిపుట్టు మార్చి 21,(ప్రభాతవార్త):::**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కించాయి పుట్టు పంచాయితీ దారపల్లి ఎంపీపీ పాఠశాలలో భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు జర్రెలసర్పంచ్ భాగ్యవతి ఆదేశాల మేరకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మత్యరాజు ఉపాధ్యాయులు సిహెచ్ అనంతరావు వి హరిశ్చంద్ర సంఘ సభ్యులు ఎన్ సురేష్ బి పూర్ణమ్మల చేతుల మీదుగా పలకలు స్టడీ మెటీరియల్ రిబ్బన్స్ శుక్రవార%శీ%పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అనంతరావు హరిశ్చంద్రలు మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చి చేరాల పంచిత సర్పంచ్ భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు విద్యార్థినీ విద్యార్థులకు పలకలు స్టడీ మెటీరియల్ రిబ్బన్స్ పంపిణీ చేయడం సంతోషకరమన్నారు.. ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు వివిధ పత్రికల్లో సోషల్ మీడియాలో చూసి అభినందించామన్నారు. నేడు ప్రత్యేకంగా మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంత గొప్పది మంచి కార్యక్రమం చేయటం శుభదాయకమన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆలోచన రావటంతో మండలంలో అనేక పంచాయతీ పరిధిలో గల పాఠశాలలో ఇప్పటిక అనేక మంచి మంచి సేవ కార్యక్రమాలు చేశారని వారు అన్నారు. మా పాఠశాల సుమారు 70 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తన సొంత నిధులు వే చ్చించి భాగ్యతి సేవ సంఘం తరపున మా పిల్లలకు అందించటం గొప్ప విశేషం అన్నారు. సమాజంలో డబ్బున్న వారు పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ అనేకమంది కి ఇలాంటి ఆలోచనలు వచ్చిన సేవా కార్యక్రమాలు చేయడానికి వెనుకంజ వేస్తారని కానీ ఒక మహిళ సర్పంచ్ గా ఎన్నో ఒడిదుడుకుల మధ్య భాగ్యవతి సేవా సంఘం ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు తనకు తోచిన సహాయం చేయటం ఏ విద్యార్థులు కూడా మరిచిపోలేనిదని వారు పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా అనేక పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ పంచాయతీ సర్పంచ్ గా పంచాయతీ అభివృద్ధికి కృషి చేయటమంటే మాటలతో కాదని మంచి మనసు ప్రేమ ఆపేత ఉన్నవారే ఇలాంటి కార్యక్రమాలు చేస్తారని వారు అన్నారు. ఇంకా ముందు ముందు అనేక మంచి కార్యక్రమాలు చేయాలని భాగ్యవతి సేవా సంఘం భాగ్యవతికి పిల్లల తరఫున ఉపాధ్యాయులు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని సుమిత్ర భాగ్యవతి సేవా సంఘం సభ్యులు బొర్గం పున్నారావు మోహన్ మండల వైసిపి నేత సోనియ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## పారం పండ్స్ లక్ష్యం పూర్తి చేయండి.. జల దినోత్సవాన్ని విజయవంతం చేయండి... ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాత వార్త**



మండలంలో గల అన్ని పంచాయితీలు కలిపి పల్లెపండుగ లో గుర్తించిన 394 పారం ఫండ్స్ జూన్ నెలాఖరు నాటికి నూరుశాతం పూర్తి చేయాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్స్ కు సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఎ. పి. ఓ రెడ్డిబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. శనివారం ప్రపంచ దినోత్సవంలో భాగంగా సూరంపాలెం గ్రామంలో ప్రజాప్రతినిధులచే ప్రారంభించనున్న పారంఫండ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ తెలిపారు. మండలంలో ఇప్పటివరకూ 108 పారం ఫండ్స్ పూర్తి అయ్యాయని ఎ. పి. ఓ రెడ్డిబాబు వెల్లడించారు. ఈకార్యక్రమంలో యం. పి. డి. ఓ లోకుల యాదగిరేశ్వరరావు,ఎ. పి. ఓ రెడ్డిబాబు, ఇ. సి. రాజబాబు, టి. ఎ లు రామశ్రీను, దుర్గా శ్రీను, బి. ఎఫ్.టి.లు, రామలక్ష్మి, వీరలక్ష్మి పాల్గొన్నారు.

## తేనెటీగలకు అనువైన పంటను గిరి రైతులు సాగు చేయాలి. డాక్టర్. వెంకటేష్ బాబు

**చింతపల్లి మార్చ్ 21 ప్రభాతవార్త.**



గిరిజన రైతులు తేనేటీగల కలువైన పలు రకాల వ్యవసాయ పంటలను సాగు చేయాలని చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం మొక్కల శరీర ధర్మ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ బాబు అన్నారు. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రీయ పద్ధతిలో పెట్టితేను సాగు నిర్వహణపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎస్ సందీప్ నాయక్ తో కలిసి శిక్షణ పొందుతున్న గిరిజన రైతులను చింతపల్లికి సమీపంలో అంతర్ల గ్రామ గిరిజన అభ్యుదరైతు కోరాబు లింగన్న పడాల్ తేనేటీగల పెట్టెలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో శిక్షణను చూపించారు. ఆయన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం నుంచి ప్రాంతీయ వ్యవసాయ స్థానం ఫారం నందు క్షేత్ర పర్యటన నిర్వహించారు ఇందులో ప్రధానంగా ప్రొద్దుతిరుగుడు, జామ ,కొబ్బరి ,మామిడి పంటలలో పుప్పోడి ,మరియు మకరందాన్ని తేనేటీగలు ఏరకంగా గ్రహిస్తాయనిది ఫారం మేనేజర్ సందీప్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ డాక్టర్. ఆళ్ల అప్పలస్వామి, శాస్త్రవేత్తలు జోగారావు, చింతపల్లి జికే వీధి మండలాల రైతులు పాల్గొన్నారు.

## మారుమూల పోలీసు మెగా వాలీబాల్ టోర్నమెంట్



**కొయ్యూరు మార్చి 21 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ అమిత్ బార్దర్ ఆదేశాల మేరకు, రంపచోడవరం డిఎస్పి శ్రీ సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో అడ్డతీగల సిఐ బి. నరసింహమూర్తి, కొయ్యూరు సీఐ పి. వెంకట రమణ, వై రామవరం ఎస్ఐ బి. రామకృష్ణ, మంప ఎస్సై కె. శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని యు.చీడి పాలెం పంచాయితీ, పలకజీడి గ్రామంలో మంప మమత పోలీస్ స్టేషన్ పరిధి, అలాగే వై. రామవరం మండలంలో గల గ్రామాలలోని యువతకు మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ నందు వివిధ గ్రామాలకు చెందిన 30 జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 800 మందికి భోజనం ఏర్పాటులు చేయడం జరిగినది. అంతేకాకుండా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి, ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం డిఎస్పీ మాట్లాడుతూ– గిరిజన ప్రాంత యువకులు క్రీడలలో రాణించడం కోసం పోలీస్ శాఖ తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా యువత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థములకు దూరంగా ఉండాలని సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.డిఎస్పి టోర్నమెంటులో గెలిచిన విజేతలకు తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాధ, పి.ఎస్.ఐ లు చక్రధర ,సత్యం సురేష్, మహతి, గౌరీశ్వరి, చందన, లోకేశ్వరి, డాక్టర్లు హేమంత్ చౌదరి, రేణుక ,యు చీడపాలెం సర్పంచ్ దడాల రమేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్ లొ పాల్గున్న 30 జట్లకూ వాలీబాల్ కిట్స్ అందచేయడం జరిగింది.

# ప్రశాంతంగా గ్రామసభలు ప్రారంభం










**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని మొదటిరోజు ఎంపిక చేసిన గ్రామ సచివాలయుల పరిధిలో ప్రజల యొక్క ఆర్థిక గణాంక వివరాలకు సంబంధించిన గ్రామసభలు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరివేక్షణలో నిర్వహించారు. ఈ ఆర్థిక గణాంక సర్వే ప్రాముఖ్యతను ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పలు వివరాలు తెలియజేశారు. ఈ గ్రామ సభల్లో పూర్తిస్థాయి వివరాలను సభకు హాజరైన ప్రజలకు వివరించడంతోపాటు అవగాహన కల్పించారు. ఈ సర్వేకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన మొదటి రోజు గ్రామసభలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని ఉపమాక ,ఎన్. నరసాపురం, చిన్నదొడ్డిగల్లు, గ్రామాలతో పాటు పలు సచివాలయాల్లో ఈ సభలు నిర్వహించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,కొప్పిశెట్టి బుజ్జి ,మాజీ ఎంపిటిసి గణేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఆ గ్రామ సర్పంచు లు ప్రగడ వీరబాబు ,పల్ల లోవలక్ష్మి, చంద్ర రావు లతోపాటు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, సిహెచ్ జయప్రకాష్, ఎం ఎన్ అప్పారావు తదితరులు ఉన్నారు.

## రెండవ రోజు విజయవంతమైన అంగన్వాడీ శిక్షణ పోషన్ బి పడాయిబి కార్యక్రమం.

### ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని జి .రమణి.

**చింతపల్లి మార్చ్ 21 ప్రభాతవార్త.**



స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతపల్లి కార్యాలయ పరిధిలోని అంగన్వాడి కేంద్రములకు పోషన్ బి పడాయి బి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా జరిగిందని సిడిపిఓ జి .రమణి తెలిపారు. ఈ సందర్భంగా మీ మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పోషణ ఎదుగుదల తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలను ఇచ్చే ఆహార పదార్థాలు ఎలా తీసుకోవాలి అలాగే తల్లి ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలు ఇంకా అనేక విషయాల్లో వృద్ధిలో రాణిస్తారని వీడియోలు ద్వారా వివరించడం జరిగిందన్నారు. పిల్లల శారీరక మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలా సంపూర్ణ ఆహారం అందించాలి అనేదానిపై శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు మంచి ఆరోగ్యకరం



### మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ జగదాంబ:

**పాడేరు,మార్చి 21, ప్రభాతవార్త:**

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ జగదాంబ పేర్కొన్నారు. పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ప్రతి శుక్రవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ జగదాంబ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో యస్టుయస్ రైతులు పండించిన ఉత్పత్తులను ఆరోగ్యకరమైన తాజా కూరగాయలు,ఆకుకూరలు, ధాన్యంపరమైనటువంటి ఉత్పత్తులు పొడు లు నాణ్యంగా మంచి ప్యాకింగ్ చేసి వినియోగదారులైన ప్రతి కుటుంబానికి ఆ రోగ్యకరమైన ఆహార ఉత్పత్తులని అందించాలని ఒక లక్ష్యంతో ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. మండలంలో ఇదేవిధంగా ప్రకృతి సేద్యం ద్వారా పండించే నాణ్యమైన ఆహార అందరికీ అందించే విధంగా మున్ముందు మరిన్ని స్టాల్స్ ని ఏర్పాటు చేస్తామన్నారు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ని ఏర్పాటు చేస్తూ పౌ ష్టికఆహార ఉత్పత్తులను అందించే కార్యక్రమం డిపిఎం ఎల్.భాస్కర్ రావు,యంయంటియల్ జే.శివ లోకేష్ ఆధ్వర్యంలో చేపడుతున్నామమన్నారు. కార్యక్ర మంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం.

**దుంబ్రిగుడ, రూరల్, మార్చి21ప్రభాత వార్త:**

మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నామని ఎంపీడీవో ప్రేమాసాగర్ శుక్రవారం తెలిపారు. ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సమావేశం జరుగుతోందన్నారు. మండల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని చెప్పారు. మండల పాలకవర్గ సభ్యులు, సర్పంచ్ లు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## చెట్టు పైనుంచి జారిపడి గిరిజనుడి మృతి.

**దుంబ్రిగుడ, రూరల్, మార్చి21ప్రభాత వార్త:**

మండలంలోని పోతంగి పంచాయతీ పీవీటీజీ గ్రామం పెదపాడులో ఓ గిరిజనుడు జీలుగు చెట్టెక్కి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన సంఘటన. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు. పెదపాడు గ్రామానికి చెందిన బద్నాయిని బాలన్న (55) అనే గిరిజనుడు గురువారం రాత్రి ఎనిమిది గంటలకు జీలుగు చెట్టెక్కారు. చెట్టు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి అక్కడిక్కడే బాధితుడు మృతి చెందారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్ లో బాధిత కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని శవ పంచనామకు అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ

**దుంబ్రిగుడ, రూరల్, మార్చి 21ప్రభాత వార్త:**

నిరుద్యోగ గిరిజన యువతి, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణను కల్పించనున్నట్లు జాబ్స్ కో–ఆర్డినేటర్ బొజ్జన్న తెలిపారు. కేంద్ర, రా ప్రభుత్వాల సమన్వయంతో 'ఉన్నతి' ద్వారా ఉచిత శిక్షణ మూడు నెలలపాటు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, ఆటోమోటివ్స్ రంగాలలో శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. 100రోజుల పని దినాలు పూర్తి చేసిన జాబ్ కార్డుదారుల కుటుంబాలలోని చదువుకున్న నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్య శిక్షణకు ఇంటర్వ్యూలు ఈనెల 24న అరకులోయ వెలుగు కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. విద్యార్హత ధ్రువపత్రాలు, కుల, ఆధార్, రేషన్కార్డు, బ్యాంకు ఖాతా, ఉపాధిహామీ జాబ్కార్డు నకలుతోపాటు నాలుగు ఫొటోలతో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## ఆదివాసి గిరిజన మత్స్య కార్మికుల్ని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### అల్లూరి జిల్లాలో మత్స్య కార్మికుల్ని గుర్తించాలి

### ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం డిమాండ్

### మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి... నాగాంజనేయులు



**ముంచంగిపుట్టు మార్చి 21,(ప్రభాతవార్త):::**

ఆదివాసీ గిరిజన మత్స్య కార్మికుల్ని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే వారిని గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలో గల సుజనకోట పంచాయితీ, కొత్త సుజనకోట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా కో– కన్వీనర్ వి.అమర్ అధ్యక్షతన శుక్రవారం గిరిజన మత్స్యకారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో వేలాది మంది మత్స్య కార్మికులు ఉన్నప్పటికీ వారిని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు విఫలం చెందారన్నారు. అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో చేపల వేటే వృత్తిగా జీవనోపాధి పొందుతున్న అనేక కుటుంబాల్ని గుర్తించకుండా వారికి ఎటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వకుండా స్థానిక అధికారులు నిర్లక్ష్య వైఖరి కనబరిచారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మత్స్యకారుల్ని గుర్తించి వెంటనే వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అన్నారు. అలానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న పథకాలు గిరిజన ప్రాంతంలో ఉన్న మత్స్య కార్మికులకు అందేలా చూడాలని అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటియుసి జిల్లా కో– కన్వీనర్ వి.అమర్ మాట్లాడుతూ సుజనకోట పంచాయతీ కేంద్రంలో మత్స్యగెడ్డలో ఏర్పాటు చేసిన కేజీ కల్చర్ గత తొమ్మిదేళ్ల కిందట ప్రారంభించినప్పటికీ నేటి వరకు దానిని వినియోగంలో తీసుకోకుండా ఆదివాసి గిరిజన మత్స్యకారులకు ఎటువంటి ఉపయోగకరం లేకుండా నిరుపయోగం చేశారని విమర్శించారు. దానిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడి ఉన్న మత్స్య కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని, మత్స్య కార్మికుల పిల్లలకు చదువులో ప్రోత్సహించాలని, మత్స్య కార్మికులకు బొట్లు, వలలు మరియు ఇతర సామాగ్రి అందజేయాలని అన్నారు. అలాగే ప్రోత్సాహకాల సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని,జోలాపుట్టు డ్యాం పరిధిలో మత్స్య కార్మికులు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో ప్రభుత్వమే బాధ్యత తీసుకొని చేప పిల్లలని (సీడ్స్) వేయాలని, చేపలు పెరిగేందుకు ఫీడింగ్ అందజేయాలని డిమాండ్ చేశారు. అలానే అర్హులైన మత్స్య కార్మికులకు పక్కా గృహ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని, ఇల్లు స్థలాలు లేని వారికి మూడు సెంట్లు కేటాయించి ఇల్లు కట్టేందుకు 5 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయినటువంటి వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అన్నారు. దేశవ్యాప్తంగా మత్స్య కార్మికులకు అందుతున్న పథకాలను గిరిజన ప్రాంతంలో కూడా అమలు చేయాలని అన్నారు. అలానే రెండు నెలల క్రితం గొడుగులుపుట్టు గ్రామానికి చెందిన పనస గుడియా సొమ్మన్న చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు బోటు తిరగబడటం వలన వలలో చిక్కుబడి ప్రాణాలు కోల్పోయినటువంటి వ్యక్తికి తక్షణమే 20 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జిల్లాలో ఉన్న మత్స్య కార్మికులకు ఐక్యం చేసుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా మత్స్య కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ్, స్థానిక గిరిజన మత్స్యకార్మికులు నరేష్, లక్ష్మణరావు, భాస్కర్,సోమ్మన్న,గణపతి, దస్సో,ధనార్జన తదితరులు పాల్గొన్నారు.

## లోతు గడ్డ సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో. యు ఎస్ వి శ్రీనివాసరావు.

**చింతపల్లి మార్చి 21 ప్రభాతవార్త.**



మండలంలోని లోతు గడ్డ సచివాలయాన్ని సందర్శించినట్లు ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోతుగడ్డ పంచాయతీ పరిధిలోని సంపద కేంద్రాలను తనిఖీ చేసి గ్రామంలోని ఇంటింటికి తిరిగి తడి చెత్త, పొడి చెత్త సేకరించి వేరు చేయాలని సూచించామన్నారు. అలాగే తడి చెత్త వర్మికం పోస్ట్ తయారీ కొరకు ఆదేశించామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మిస్సింగ్ ఆధార్ కార్డ్, పిఫోర్ సర్వే, ఆధార్ లేని పిల్లల సర్వే వంటి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

**వారపు సంత వేలంపాటి నిర్వహణ.**

20 25–2026 సంవత్సరానికి గాను చింతపల్లి, అన్నవరం వారపు సంతులకు పాటను నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ పాట తను చింతపల్లి వారపు సంతకు గాను వసుపరి హంసరాజు రెండు లక్షల అరవై వేలు రూపాయలకు, అన్నవరం సంతకు సంబంధించి చల్లంగి కొండలరావు లక్ష వెయ్యి రూపాయలు కు పాట పాడి ఆశీలను దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ బాబు, స్థానిక సర్పంచ్ దుర్గా పుష్పలత, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 22 మార్చి 2025




# జనసేన పార్టీలోకి 36 వార్డు కార్పొరేటర్ మేరీ జోన్స్ దంపతులు

**సాదరంగా కండువాలతో ఆహ్వానించిన పవన్ కళ్యాణ్**

**ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెరుగుతున్న చేరికలు**

వివరాలు 6లో..



# భూముల ధరలు పెంచుకోవడానికి మాస్టర్ ప్లాన్‌ను వాడుకున్నారు

### వైసీపీ ప్రతిపాదనలు పక్కన పెట్టండి - భీమిలి ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, మార్చి 21, ప్రభాత వార్త :

నగరాభివృద్ధితో ప్రజల ఆకాంక్షలతో సంబంధం లేకుండా వైసీపీ హయంలో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ రోడ్లను మార్పు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. విశాఖ ఎమ్మెల్యేలు, అధికారులతో మున్సిపల్ మంత్రి పి.నారాయణ శుక్రవారం జరిపిన సమీక్షలో జూమ్ ద్వారా పాల్గొన్న ఆయన వివిధ అంశాలను ప్రస్తావించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి నచ్చినట్టుగా మాస్టర్ ప్లాన్ మార్చారని, ఇప్పుడు మళ్లీ దాన్నే ఎందుకు పరిగణనలోకి తీసుకోవాలని ప్రశ్నించారు. అవసరమైతే వైసీపీ ప్రభుత్వానికి ముందు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను పరిశీలించాలన్నారు. విజయ సాయిరెడ్డి తదితర వైసీపీ నాయకులు కొన్న భూముల ధర పెంచుకోవడానికి ప్రధానమైన భీమిలి రోడ్డును వదిలి సంగివలస మీదుగా రోడ్డును మార్పు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇష్టమొచ్చినట్టు మాస్టర్ ప్లాన్ మార్చి యావత్ విశాఖను గందరగోళంలోకి నెట్టేశారన్నారు. మాస్టర్ ప్లాన్ ను విజయవంతంగా అమలు చేయడానికి సి.ఆర్.జెడ్. సడలింపులు తీసుకోవాలని తెలిపారు.

**బి.ఆర్.టి.ఎస్. టీడీఆర్ లకు ఓకే**

బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో స్థలాలు కోల్పోయిన బాధితులకిచ్చిన టీడీఆర్ లకు తక్షణమే సేల్ యాక్సిస్ ఇవ్వాలని గంటా శ్రీనివాసరావు కోరారు. 30 గజాలు, 40 గజాలు కోల్పోయిన వాళ్లకి టీడీఆర్ లు ఇచ్చినప్పటికీ పోర్టల్ లో వాటి లావాదేవీలు జరగకుండా నిలిపివేశారని ఆయన చెప్పారు. రోడ్డు విస్తరణ పేరుతో వైసీపీ ప్రభుత్వం కట్టుబట్టలతో బాధితులను రోడ్డున పడేసిందన్నారు. 2018 లో గిఫ్ట్ డీడ్ లు ఇవ్వకపోయినా అఫిడవిట్లు తీసుకుని తెలుగుదేశం ప్రభుత్వం టీడీఆర్ లను ఇచ్చిన విషయం గుర్తు చేశారు. దీనికి స్పందించిన మంత్రి నారాయణ గిఫ్ట్ డీడ్ అవాంతరం ఉన్నప్పటికీ న్యాయమైన సమస్య కాబట్టి వచ్చే కేబినెట్ లో పెట్టి ఆమోదిస్తామని ప్రకటించారు. అలాగే సంపత్ కుమార్ మున్సిపల్ కమిషనర్ గా ఉన్నప్పుడు రేవళ్లపాలెం టీడీఆర్ లను నెల రోజుల్లో ఇస్తామని జనవరిలో ప్రకటించారని సమావేశంలో గంటా గుర్తు చేశారు. వాటిని సాధ్యమైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ చెప్పారు.

**విశాఖ అభివృద్ధిని వారానికి ఒకసారి సీఎం సమీక్షించాలి**

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పూర్తయ్యే నాటికి ఎలివేటెడ్ బీచ్ కారిడార్, ఫ్లయ్ ఓవర్లు, కనెక్టింగ్ రోడ్లు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. వారానికి మూడు సార్లు సి.ఆర్.డి.ఎ. పనులు సమీక్షిస్తున్న మాదిరిగా వారానికి ఒకసారి విశాఖ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేస్తే పనులు శరవేగంగా పూర్తవుతాయని చెప్పారు. విశాఖలో పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన మెట్రో నిర్మాణం మొదలు పెట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమ భూములను మోసపోయిన బాధితులకు అండగా నిలబడాలని చెప్పారు.

# పల్లెపండుగలో మంజూరైన పనులు ఉగాదికి ప్రారంభించాలి

### సమీకృత వ్యవసాయ విధానం అమలు చేయాలి - ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అనకాపల్లి, మార్చి 21, ప్రభాత వార్త :

పల్లెపండుగ కార్యక్రమలో మంజూరై పూర్తిచేసిన పనుల ప్రారంభోత్సవాలను ఉగాధి నుండి వారం రోజులు పాటు పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఉపముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొణిదెల పవణ్ కళ్యాణ్ తెలిపారు. నరేగా (జాతీయ ఉపాధి హామీ) పనులపై శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్లు, డ్వామా లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన నరేగా ద్వారా చేపట్టిన గోశాలలు, సిసిరోడ్లు, బిటి రోడ్లు పనులను ఉగాదికి ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయాలని అదికారులను ఆదేశించారు. ఉగాధి నుండి వారం రోజుల పాటు పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవకార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఫాం పాండ్స్ (వ్యవసాయ చెరువులు) మంజురైన చోట్ల సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేసి రైతులు ఆర్థికంగా లబ్దిపొందేలా ప్రోత్సహించాలని తెలిపారు. అందుకుగాను ప్రతి జిల్లాకు మూడు నమూనా వ్యవసాయ క్షేత్యాలను తయారుచేయాలని తెలిపారు. గ్రామాలలో మౌళిక సదుపాయాలు కలిగిన చోట్ల సామూహిక గోశాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. పల్లెపండుగ కార్యక్రమం ద్వారా మంజురెట్కున పనులు ప్రారంబోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో మంజూరైన 3381 ఫాం పాండ్స్(వ్యవసాయ చెరువులు)ల పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమీకృత వ్యవసాయ విధానం అమలు చేయుటకు అనువైన వ్యవసాయ క్షేత్రాలను గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో డుమా ప్రోజెక్టు డైరెక్టరు ఆర్. పూర్ణిమాదేవి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణి పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష

- భాగస్వామ్యమైన స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ అధికారులు
- ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాకే మాస్టర్ ప్లాన్ అమల్లో ముందుకెళ్లాలన్న ఎమ్మెల్యేలు

విశాఖపట్టణం, మార్చి 21, ప్రభాత వార్త :

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విశాఖపట్టణంలో అభివృద్ధి చర్యలు చేపట్టాల్సి ఉందని, దానికి తగినట్లు అక్కడ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు, డీటీఆర్ బాండ్ల జారీ తదితర అంశాలపై శుక్రవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన సమీక్షించారు. స్థానిక ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, గణబాబు, పంచకర్ల రమేష్, వంశీ కృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, కొణతాల రామకృష్ణ, ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్ పీలా గోవింద్, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ మంత్రితో కలిసి సమీక్షలో పాల్గొనగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వర్చువల్ గా భాగస్వామ్యమయ్యారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ విశాఖలో టీడీఆర్ బాండ్ల జారీలో మరింత వేగం పెంచాలని, చాలా వరకు పెండింగ్ ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, దీనిపై జీవీఎంసీ కమిషనర్ యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నెల రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్ల జారీ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్దేశించారు. మెట్రో, మెట్రో లైట్, మోడరన్ ఎలక్ట్రిక్ బస్ కారిడర్లపై ప్రధానంగా చర్చించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టులను దశల వారీగా చేపట్టేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం వహించాలని పేర్కొన్నారు. నిబంధనల మేరకు అన్ని రకాల పనులు చేపట్టాలని, ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్ఛార్జి కమిషనర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పలు అంశాలపై స్పందించారు. టీడీఆర్ బాండ్ల జారీ ప్రక్రియలో మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని, తర్వాత వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. మాస్టర్ ప్లాన్, తాగునీటి సదుపాయం, అంతర్గత రోడ్ల అభివృద్ధి, ప్రభుత్వ నిబంధనల అమలు, ఆక్రమణల తొలగింపు విషయంలో మరింత అప్రమత్తంగా ఉంటామని పేర్కొన్నారు.

**అప్పుడే మాస్టర్ ప్లాన్ అమల్లో ముందుకెళ్లాలి : ఎమ్మెల్యేలు**

విశాఖ అభివృద్ధిపై జరిగిన సమీక్షలో ప్రధానంగా మాస్టర్ ప్లాన్ లో మార్పులు, చేర్పులపై చర్చించారు. గతంలో కొందరి ప్రయోజనాల దృష్ట్యా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై పునరాలోచన చేయాలని, తప్పకుండా మార్చాలని స్థానిక ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు. రోడ్ల విస్తరణ అవసరం ఎంత మేరకు ఉందో అంతవరకే ప్లాన్ అమలు చేయాలని, భూసేకరణ చేపట్టాలని సూచించారు. స్థానిక ప్రజలు, నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నాకే ప్లాన్ అమలు విషయంలో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే రోడ్ల అభివృద్ధిపై తక్షణమే దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేలందరూ మంత్రిని కోరారు. డబుల్ డెక్కర్ రోడ్లు, మెట్రో కారిడార్ నిర్మించేందుకు యోచిస్తున్నామని, అతి త్వరలోనే ముఖ్యమంత్రి సూచనల మేరకు కార్యాచరణ ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం నగరం నుంచి భోగాపురం వైపు వెళ్లాలంటే విపరీతమైన ట్రాఫిక్ ఉంటోందని, భవిష్యత్తులో ఈ పరిస్థితి ఇంకా క్లిష్టతరంగా మారుతుందని ఎమ్మెల్యేలు మంత్రితో చెప్పారు. త్వరితగతిన ఉపశమన చర్యలు చేపట్టాలని కోరారు. అమరావతి అభివృద్ధిపై వారానికి మూడు సార్లు సమీక్షిస్తున్నట్లుగానే విశాఖ అభివృద్ధిపై కూడా వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంత్రికి విన్నవించారు. భూముల అన్యాక్రాంతం విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని, భూముల కొనుగోలు విషయంలో మోసపోయిన ప్రజలకు అండగా నిలవాలని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.



# కేంద్ర క్రీడా శాఖా మంత్రిని కలిసిన ఎంపీ శ్రీభరత్

**ఖేలో ఇండియా పథకం కింద మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ కోసం ప్రాజెక్టును ఆమోదించాలని మంత్రికి విజ్ఞప్తి.**

**విశాఖపట్నం లో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కృషి చేయాలి అని వినతి**

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాత వార్త :

విశాఖపట్నంలో క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు కీలక ప్రతిపాదనలను చర్చించడానికి ఎంపీ శ్రీ భరత్ క్రీడా మరియు యువజన శాఖా మంత్రి మాన్ సుఖ్ మాండవీయా ని కలిశారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా పథకం క్రింద ఆరిలోవ లో మల్టీ పర్పస్ ఇన్డోర్ హాల్ మరియు నేషనల్ సెంటర్ అఫ్ ఎక్సెన్స్ ఏర్పాటు చేయాలి అని ఆయన కోరారు. చినగదిలి వద్ద అత్యాధునిక మల్టీపర్పస్ ఇండోర్ హాల్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ మరియు విశాఖపట్నం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ సమర్పించిన ప్రతిపాదనను ఆమోదించాలని ఎంపీ శ్రీ భరత్ గౌరవనీయ మంత్రిని కోరారు. ?14.00 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ రూపొందించబడింది, బ్యాడ్మింటన్, వాలీబాల్, జూడో, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్ మరియు కబడ్డీ వంటి క్రీడా విభాగాల కోసం ఈ ప్రణాళిక రూపొందించబడింది.

ఈ సౌకర్యం ఔత్సాహిక

తరువాయి 6లో..



## ఉపాధి హామీ పథకం.. అనుబంధ ప్రాజెక్టులపై

# ఉప ముఖ్యమంత్రి సమీక్ష

**వీసీలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అధికారులు**

విశాపట్టణం, మార్చి 21, ప్రభాత వార్త :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దాని పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రాజెక్టులపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్షించారు. శుక్రవారం సచివాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో నిర్వహించిన వీసీలో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం అమల్లో పూర్తి పారదర్శకత పాటించి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యధిక పనిదినాలు కల్పించాలని, ఆర్థికంగా భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యవసాయ భూముల్లో నీటికుంటల ఏర్పాటు, పండ్ల తోటల పెంపకం, పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. పల్లెపండగలో భాగంగా చేపట్టిన

తరువాయి 6లో..



# భవిత కేంద్రంలో డౌన్స్ సిండ్రోమ్ దినోత్సవం

ఆనందపురం, మార్చి21, ప్రభాతవార్త



ఆనందపురం మండల భవిత కేంద్రంలో డౌన్స్ సిండ్రోమ్ దినోత్సవమును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డౌన్స్ సిండ్రోమ్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డౌన్స్ సిండ్రోమ్ రావటానికి గల కారణాలను వివరించి డౌన్స్ సిండ్రోమ్ లక్షణాలు గల విద్యార్థులకు విద్యా, సామాజిక అవసరాలలో సహకరించాలని సహిత విద్యా ఉపాధ్యాయులు కలమట శ్రీనివాస రావు కోరారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కె.అంజనా కుమారి మాట్లాడుతూ డౌన్స్ సిండ్రోమ్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ వలన మానసికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతారని తల్లిదండ్రులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు కె.జయలక్ష్మి, సుబ్బలక్ష్మి, సహితవిద్యా ఉపాధ్యాయురాలు ఐ.నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఆనందపురం, మార్చి 21, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని నెల్లేరులో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో వివిధ తరగతుల లో 2025-2026 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ లావణ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 40 సీట్లు, ఏడో తరగతిలో 2 సీట్లు, 11వ తరగతిలో 40 సీట్లు, 12వ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నా యని తెలిపారు. ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 11 వరకూ ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని చెప్పారు.

# అంతర్జాతీయ రోబోటిక్స్ పోటీల విజేత విశాఖ డిల్లీ పబ్లిక్ స్కూల్ జట్టు

ఆనందపురం, మార్చి 21, ప్రభాతవార్త



జపాన్‌లో ఇటీవల నిర్వహించిన వెక్స్ ఐక్యూ రోబోటిక్స్ పోటీలలో విశాఖపట్నంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల జట్టు విజేతగా నిలిచింది. ఈ జపాన్ కప్ అనేది రోబోటిక్స్, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) విద్యలో విద్యార్థుల నైపుణ్యాలను ప్రదర్శించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి జట్లను ఒకచోటకు చేర్చి నిర్వహించే వార్షిక అంతర్జాతీయ రోబోటిక్స్ పోటీలలో విజేతలకు అందించేది. ఈ ఏడాది ఈవెంట్‌లో పాల్గొనే జట్ల మధ్య తీవ్రమైన పోటీ కనిపించగా విశాఖపట్నం పాఠశాల విద్యార్థుల బృందం బైనరీ బాట్‌లు అసాధారణ ప్రతిభను, జట్టు సమిష్టి కృషిని, అంకితభావాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలిచారు. యుక్త శ్రీ ఆధ్య విశ్వనాధ, అఖిల్ విశ్వనాధ, పనవ్ సింగ్, రితన్య చెంబోలుతో కూడిన విజేత టీమ్ బైనరీ బాట్‌లకు శ్రీమతి గాయత్రి వాడవల్లి, శిల్పా సీతంరాజు మార్గదర్శకత్వం వహించారు. మిస్టర్ తనయ్, శ్రీమతి ఖ్యాతి మార్గనిర్దేశం చేశారు. స్టెమ్ ఫీల్డ్‌లలో వారి అభిరుచులు, ఆశక్తులను అన్వేషించడానికి విద్యార్థులకు అవకాశాలను అందించడంలో పాఠశాల యొక్క నిబద్ధతకు వారి అద్భుతమైన విజయమే నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# చెత్త సేకరణ, వ్యర్థాలు నిర్వహణకు నగరంలో ఆర్ఆర్ఆర్ కేంద్రాలు

## ఏప్రిల్ ఒకటి నుంచి నగరవాసులకు అందుబాటులోకి





విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద సుస్థిరంగా వ్యర్థ పదార్థాల నిర్వహణను ప్రోత్సహించుటకు స్త్రాప్ క్యూ సహకారంతో వ్యర్థాలను రిడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్టు వెంకట్ తులసిరామ్ సుంకరి తెలిపారు. దీనికి అనుగుణంగా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) నగరంలోని జోన్లు వారీగా ఆరు ఆర్ఆర్ఆర్ (రిడ్యూస్, రీయూజ్, రీసైకిల్) కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) చొరవతో నగరంలోని ప్రధాన ప్రాంతాలలో ఆర్ఆర్ (రిడ్యూస్, రీయూజ్, రీసైకిల్) కేంద్రాలను ఆవిష్కరించి చెత్త వినియోగంపట్ల ఖాతాదారులకు అవగాహన కలిగించటం, స్త్రాప్ క్యూ సంచార చెత్త సేకరణకు కేంద్రాలు తోడ్పడతాయన్నారు. ఆర్ఆర్ఆర్ (రిడ్యూస్, రీయూజ్, రీసైకిల్) కేంద్రాల సేవలు నగర పౌరులకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ రకమైన సేవలు ప్రవేశ పెట్టటం వలన వ్యర్థాల (చెత్త) నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతా పెరుగుతుంది అన్నారు. ప్రతి కేంద్రం పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన విధానాలు పాటించేటట్లు పౌరులకు అవగాహన కల్పించు సేవలను అందిస్తాయన్నారు. ఇందుకోసం ప్రజలకు మరింత మెరుగైన అవగాహన కల్పించుటకు, వారిని సైతం ఈ చోరలో క్రియాశీలకంగా పాల్గొనేటట్లు చేయుటకు సమాచారం, విద్య, కమ్యూనికేషన్ (ఐఈసీ) సామాగ్రితో కూడిన రెండు విద్యుత్ వాహనాలను (ఈవీలు) ప్రవేశపెట్టాలని స్త్రాప్‌క్యూ ప్రతిపాదించినదన్నారు. ఈ విద్యుత్ వాహనాలు జీవీఎంసీ పరిధిలోని 98 వార్డులు, 100 పైబడిన పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తాయని తెలిపారు.

# వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల ధర్నా

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాల్సిందే.. కేంద్రానికి పలు రాజకీయ, ప్రజా సంఘాల డిమాండ్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వక్ఫ్ బోర్డు సవ రణ బిల్లు"ను వ్యతిరేకిస్తూ విశాఖలో ముస్లింలు "శాంతి యుత నిరసన" చేపట్టారు. యూనిటెడ్ ముస్లిం ఫ్రంట్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించిన ముస్లింలకు పలు రాజకీయ పార్టీలు, హిందు, క్రిస్టియన్, సిక్కు, ఆవాజ్, పలు ప్రజా సంఘాలతో పాటు మైనారిటీ మతాల సంఘాలు మద్దతు తెలిపాయి. మహాత్మా గాంధీ విగ్రహం నకు పూలమాలలు వేసిన పలువురు నేతలు కేంద్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం కార్పొరేటర్ డా.గంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా పార్లమెంట్లో ఒక్కో బిల్లును ప్రవేశపెడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో గల ముస్లింల వక్ఫ్ బోర్డు భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి వక్ఫ్ బోర్డు బిల్లుకు సవరణలు చేపట్టిందని దుయ్యబట్టారు. తక్షణం బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూములు పూర్తిగా ముస్లింలకు చెందిన ప్రైవేట్ భూములని అన్నారు. వందల ఏళ్ళుగా ముస్లింల ఆధీనంలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములకు రికార్డులు లేవంటూ వాటిని ప్రభుత్వ భూములుగా పేర్కొని వక్ఫ్ బోర్డు భూములకు స్వాధీనం చేసుకోవడానికి వక్ఫ్ బోర్డు బిల్లులో సవరణలను చేపట్టిందని విమర్శించారు. ఏ మతస్తులకు చెందిన ఆధ్యాత్మిక వ్యవహారాలలో ఆమతస్తులే ఉండాలంటున్నా మోడీ ప్రభుత్వం ఒక వక్ఫ్ బోర్డు బిల్లులో మాత్రం హిందువులకు స్థానం కల్పిస్తున్నదని మండిపడ్డారు. సిక్కు సంఘం నేత సచ్చేంద్ర సింగ్ మాట్లాడుతూ తక్షణం బిల్లును ఉపసంహరించుకోకపోతే దేశంలో లౌకికవాదం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం నేత అబ్దుల్ మునీర్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీల కంటే ముస్లిముల పరిస్థితి కడు దీనంగా ఉన్నదని ప్రభుత్వ నివేదికలే స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేవలం ముస్లింలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. వక్ఫ్ బోర్డు బిల్లుకు సవరణలు చేసి ముస్లింలకు ఉన్నటువంటి యావత్ భూములను, ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తక్షణం వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో యునైటెడ్ ముస్లిం ఫ్రంట్ ప్రెసిడెంట్ అబ్దుల్ మున్నన్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఇలియాస్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఆహద్, స్టేట్ మైనారిటీ యూత్ లీడర్ మహమ్మద్ ఇమ్రాన్, మాజీ కార్పొరేటర్ గొల్లపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# లోకకళ్యాణార్థం ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర

## భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి అగర్వాల్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



లోకకళ్యాణార్థం దేవత కుల్దేవి ఆధ్య మహాలక్ష్మీ జీజన్ ఆశీర్వాద రథయాత్ర ఈనెల 22న విశాఖలో ప్రారంభిస్తున్నట్లు భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి చంద్మల్ అగర్వాల్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని రాజస్థాన్ సాంస్కృతిక మండల్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిరచారు. ఏప్రిల్ 4వరకు మొుదటి దశలో 12 రోజులు ఏప్రిల్ 21నుంచి 26 వరకు ఆరు రోజులు మొుత్తం 18రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ ఇన్ ఆశీర్వాద్ యాత్ర కొనసాగుతుం దన్నారు. రాజస్థాన్ సాంస్కృతిక మండల్ భవనంతలో శనివారం పూజా కార్యక్రమాల అనంతరం యాత్ర మొుదలవుతుందని తెలిపారు. ఈనెల 22, 23, 24 తేదీలలో విశాఖ నగరంలో 25నుంచి 28వరకు విజయనగరం శ్రీకాకుళంలో యాత్ర నిర్వహిస్తామ న్నారు. కాకినాడ, రాజమండ్రి తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు కర్నూలు, కేరళ, పాండిచ్చేరి తమిళనాడు, గోవా, అండమాన్, నికోబార్ దీవులలో మొత్తం 90రోజుల పాటు ఆశీర్వాద్ యాత్ర కొనసాగుతుందని వెల్లడిరచారు. అనంతరం యాత్ర బ్రోచర్లను ఆవిష్కరించారు.

# దళిత అధికారులపై వివక్ష చూపితే సహించేది లేదు..భీమ్ సేన వార్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



భారత రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను కాలరాసే క్రమంలో ఎస్సీ ఎస్టీలపై ఏ ఒక్క ఆదిపత్య కులం అహంకారంతో కూడిన వ్యక్తులు గాని అధికారులు గాని వివక్షత చూపించిన వారిని రాజ్యాంగం చూపించిన మార్గం ద్వారా శిక్షించే వరకు పోరాడుతామని భీమ్ సేన వార్ అధ్యక్షుడు కొరమాటి చిన్నారావు అన్నారు. ఈరోజు విశాఖపట్నం అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో అధ్యక్షుడు చిన్నారావు మాట్లాడుతూ ఆయుష్ డిపార్ట్మెంట్లో ఫిబ్రవరి 18వ తేదీన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి తన తోటి ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ అయినటువంటి దళిత యువతి (మాదిగ) సుష్మాని కులం పేరుతో దూషించడమే కాకుండా ఆమెపై భౌతిక దాడికి పాల్పడిన సంగతి మీ అందరికీ తెలిసిన విషయమే. ఈ విషయమై భీమ్ సేన వార్, విశాఖపట్నం వెంటనే స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో సమస్య గురించి మాట్లాడి డాక్టర్ ఝాన్సీ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయించడం జరిగింది.ఈ సంఘటన పై సంబంధిత ఉన్నతాధికారులు ఇరువురిని సెలవు పెట్టమని ఆదేశించిన బాధితురాలైన సుష్మ మాత్రమే సెలవులోకి వెళ్ళింది గాని డాక్టర్ ఝాన్సీ ఉన్నతాధికారుల ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ విధులు కొనసాగిస్తున్న క్రమంలో ఈ విషయాన్ని ఈ నెల 11న సెక్రటేరియట్‌లో సంబంధిత వైద్యశాఖమాత్యులు సత్యకుమార్ యాదవ్‌ని, ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదు రూపంలో తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో వారు కూడా డాక్టర్ ఝాన్సీ రాజకీయ, ఆర్థిక, సామాజిక ఒత్తిడికి తలొగ్గినట్లు అనిపిస్తుంది. పోలీసు వారు తూ తూ మంత్రంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకొన్నారు ఈ విషయంలో డాక్టర్ ఝాన్సీని అరెస్ట్ లేదా సస్పెండ్ చేయడం కాకుంటే ఆ ప్లేస్ నుండి తొలిగించడం ద్వారా బాధితురాలు సుష్మకి కనీసన్యాయం చేయవచ్చు అని కాబట్టి ఈ విషయంలో అధికారులు తాత్సారం చేసుకుంటే వెళ్ళితే భీమ్ సేన వార్ ఈ సమస్య పై మిగిలిన దళిత సంఘాలు అన్నింటినీ కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా తన దగ్గర పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగులను ఉద్దేశపూర్వకంగా తన ఆధిపత్య కులదురహంకారంతో చాలా ఇబ్బంది పెడుతూ వారిపై వివక్షత చూపుతూ తన అధికారాలను దుర్వినియోగం చేస్తుందన్న విషయాన్ని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకి ఫిర్యాదు రూపంలో ఇచ్చినా ఇంతవరకు అధికారులు కూడా ఎటువంటి న్యాయం చేయడం లేదని బాధితరాలు సుష్మ సంఘ సభ్యులతో తెలియజేసుకుంటూ ఆవేదన చెందారు. అదే డిపార్ట్మెంట్లో మెడికల్ ఆఫీసర్ యునాని స్పెసలైజేషన్ 2008లో ప్రొహిబిషన్ కంప్లీట్ అయ్యి రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ అవ్వాల్సిన సీనియార్టీ లిస్టులో మొదటి వ్యక్తిని పరిగణనలోకి తీసుకోకుండా 2022లో ప్రొబిషన్ కంప్లీట్ అయిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయిని జోన్ 1 డిప్యూటీ డైరెక్టర్‌గా అపాయింట్ చేశారు. డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి ఆయుర్వేద సీనియర్ లిస్టులో ఐదో వ్యక్తి అని తెలిసింది. దళిత డాక్టర్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పోస్ట్ కి అప్లికేషన్ పెట్టినా అతడి కాండిడేచర్‌ని కమిషనరేట్లో అలాగే సెక్రెటెరియట్లోనూ ప్రక్కనపెట్టి డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయిని ఎఫ్ఎసి రీజినల్ డిప్యూటీ డైరెక్టర్గా అపాయింట్ చేశారు. డిప్యూటీ డైరెక్టర్ అపాయింట్మెంట్లో 2: 1: 1 రేషియో నీ పాటించటం లేదు. అంటే ఒక పోస్ట్ ఆయుర్వేదం ఒక పోస్ట్ హోమియోపతి ఒక పోస్ట్ యునాని స్పెషలైజేషన్ ప్రకారం, నాలుగు జోన్లో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్లుగా అపాయింట్ చేయాలని తెలిసింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న నాలుగు జోన్ లో కూడా ఆయుర్వేదం స్పెషలైజేషన్ డాక్టర్లను అపాయింట్ చేశారు. దళిత మెడికల్ డాక్టర్ యునాని స్పెషలిస్ట్, యునాని స్పెషలిస్ట్ అయన ఆయన మెరిట్ లిస్టులో ఫస్ట్ ఉన్న కాండిడేట్ అని, ఆయనని కాదని లిస్టులో ఆయుర్వేద సీనియర్ లిస్టులో క్రిందనున్నటువంటి డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయిని అపాయింట్ చేశారని తెలిసింది..2020-21 ప్యానల్ డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ రికమెండ్ చేసిన ప్రకారంగా ఇద్దరికీ ఆయుర్వేద స్పెషలైజేషన్ నుండి జోన్-3లో ఒకరిని జోన్-2లో ఒకరిని రీజినల్ డిప్యూటీ డైరెక్టర్గా అపాయింట్ చేశారని, అలాగే జోన్-1లో యునాని స్పెసలైజేషన్‌కి జోన్-4లో హోమియోపతి స్పెషలైజేషన్‌కి ఇచ్చారని, అలా రోస్టర్ రూల్ పాటించారని తెలిసింది, కానీ ఇప్పుడు జూనియర్ అయినా డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి కొరకు ఈ రూలును ఉద్దేశపూర్వకంగా మార్పుచేసి యునాని సీనియర్ను ప్రక్కనపెట్టి (అతను దళితుడు కాబట్టి), ఆయుర్వేద నుండి ఆల్రెడీ ముగ్గురు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్లు ఉండగా మరల అదే ఆయుర్వేద స్పెషలైజేషన్ నుంచి మెరిట్ లిస్టులో ఐదో నెంబర్‌లో ఉన్న డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయిని జోన్-1లో అపాయింట్ చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో కలగజేసుకొని న్యాయం చేయవలసిందని సంబంధిత ఉన్నతాధికారులకి తెలియజేసి ఉన్నామని కాబట్టి వెంటనే దీనిపై దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని సంఘ జనరల్ సెక్రెటరీ డా.వసంత రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉపాధ్యక్షుడు వివి దుర్గారావు, బల్లంకి కనకరాజు, రేణుకుమార్, రవికుమార్, నాంచారయ్య, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

# జ్యోతి నగర్‌లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

మాధవధార, మార్చి 21, ప్రభాతవార్త



ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ పరిధిలో గల జ్యోతి నగర్ గౌతమి గార్డెన్స్ వద్ద విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. జ్యోతి నగర్ ప్రాంతంలో వోల్టేజ్ సమస్య ఉందని అధికారులు గుర్తించి శుక్రవారం 63కెవి ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడంతో కరెంటు కష్టాలు తొలగిపోయాయని,రానున్న వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా అందిస్తామని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ,ఏఈ,వార్డు టీడీపీ అధ్యక్షురాలు స్రవంతి, టీడీపీ నాయకులు శేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 25న మద్దిగ్రామ సాగరదుర్గ అమ్మవారి ఉత్సవం

పద్మనాభం, మార్చి 21, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో అయ్యప్పస్వామి పీఠం వద్ద కొలువు దీరిన సాగరదుర్గ అమవారి ఉత్సవంను ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బుగత సత్యనారాయణ తెలిపారు. అయితే ఇటీవల రామాలయంలో ఈ ఉత్సవంకి సంబంధించి గ్రామ పెద్దలతో నిర్వహించిన సమావేశంలో వారు తీసుకొన్న నిర్ణయం మేరకు ఈనెల 23న ఉత్సవం చాటింపు జరుగుతుందని ఉన్నారు. 25న సాయంత్రం ఆరుగంటలకి గ్రామ పూజారి కనకల అచ్చెన్న ఇంటి వద్దనుండి అమ్మవారు సంబరాలతో బయలుదేరి ఆలయానికి చేరుకుంటారని అన్నారు.ఈ ఉత్సవంను విజయవంతం చేయాలని కోరారు.

# వేతనాలు రాక విలవిల లాడుతున్న ఎన్ఆర్ఇజిఎస్. ఉపాధి కూలీలు

పద్మనాభం, మార్చి 21,ప్రభాతవార్త



మండలంలో వివిధ గ్రామాలలో చెరువులలో పనిచేస్తున్న ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.ఉపాధి కూలీలకి నెలలు తరబడి వేతనాలు రాక విలవిల వాడుతున్నారు. మండలంలో ఇరవై రెండు గ్రామ పంచాయతీలలో ఉన్న చెరువులలో ప్రతి రోజు సుమారు మూడువేల ఐదు వందల మంది కూలీలు పని చేస్తున్నారు. అయితే జనవరి నుండి నేటి వరకు చేసిన పనికి రూపాయి అందలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు చద్దిన్నం మూటగట్టుకొని వెళ్లి ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం అన్నెండు గంటల వరకు మండుటెండలలో పనిచేసినప్పటికీ కూలిడబ్బులు ఇవ్వకపోవడంతో కుటుంబ ఖర్చులకు నానా అవస్థలు పడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తమకు రావాల్సిన వేతన బకాయలను చెల్లించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

# పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్స్ - పార్టిసిపేషన్‌పై గ్రామ సభ

చోడవరం, మార్చి 21, ప్రభాతవార్త



చోడవరం పంచాయతీలో శుక్రవారం ఉదయం 11 గంటలకు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్ పై సర్పంచ్ బండి నూకాలమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పి ఫోర్ సర్వేలో దారిద్రయ్య రేఖ దిగువన ఎవరు ఉండకూడదనే ఉద్దేశంతో సర్వే చేసి వారిని గుర్తించి వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని ఉద్దేశంతో గ్రామ సభ నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఈఓపిఆర్డి మహేష్ పీ ఫోర్ పై ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు పంచాయతీ కార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ చోడవరం పంచాయతీలో ఐదు సచివాలయ పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్లు పంచాయతీ మెంబర్లు కలసి సర్వేలో అవకతవకలు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని సూచించారు పంచాయతీ మెంబర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దారిద్రయ రేఖ దిగువన ఉన్న వారిని గుర్తించి వారికి అన్ని మౌలిక సదుపాయాలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమని అలానే చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆదేశాలతో పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని తెలియజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు మార్చి నెలాఖరులోగా ఈ పథకం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందడుగు వేస్తున్నారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, వార్డు మెంబర్లు రొంగళి దివ్య, పట్నాల సంతోష్, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్ప చెరువుకు....ఎసరు..?

## చెరువును కుదించేసి...ఆక్రమించేసి -పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

గాజువాక,మార్చి 22, ప్రభాతవార్త



ఒకనాడు వ్యవసాయానికి పుష్కలంగా నీరందించి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపే అయ్యప్ప చెరువు నేడు పూర్వ వైభవం కోల్పోయింది. ముమ్మరంగా వ్యవసాయం చేసే రైతులు నేడు వ్యవసాయాన్ని విస్మరించడంతో చెరువు నిరూపయోగకరంగా మారింది. దింతో కన్నేసిన ఆక్రమణ దారులు చెరువు భూమిని మింగేస్తున్నారు. చెరువును కప్పేసి కుదించేసి అక్రమణలకు తెగబడుతున్నారు. రక్షణ కల్పించవలసిన రెవెన్యూ యంత్రాంగం అటుగా చూడకపోవడంతో చెరువు రోజు రోజుకు కుదించుకుపోయి, ఆక్రమణ దారుల చెరలో బందీగా మారింది...వివరాలోకి వెళితే....గాజువాక మండలం, జగ్గరాజు పేట రెవెన్యూ పరిధి సర్వే నెం. 67లో ఉన్న సుమారు 8ఎకరాల 23సెంట్లు అయ్యప్ప చెరువును ఒకప్పుడు స్థానికులు వ్యవసాయానికి,మంచి నీటి అవసరాలకు ఉపయోగించుకునే వారు. చెరువు నీటితోనే పంటలు పండించుకునేవారు. వరి,చోళ్ళు, గంటెలు,కాయగూరలు,ఇతర పంటలను పండించి జీవనం సాగించడంతో పాటు,ఆర్ధికవసరాలను తీర్చుకునేవారు. కొన్నాళ్ళ వరకు రైతుల అవసరానికి ఉపయోగ పడిన అయ్యప్ప చెరువు కాలక్రమేనా రైతులు వ్యవసాయాన్ని విస్మరించడంతో నిరూపయోగకరంగా మారి మురుగు గుంతను తలపిస్తుంది. ఎవరు పట్టించుకోకపోవడంతో ఆదరణ కోల్పోయిన అయ్యప్ప చెరువుపై ఆక్రమణదారులు కన్నేసారు. అక్రమణలకు తెర లేపారు. చెరువులో చుట్టు పక్కల మట్టి వేసి అక్రమణలకు పాల్పడుతున్నారు. అంతే కాకుండా సర్వే నెం 67లో ఉన్న అయ్యప్ప చెరువుకు ఆనుకొని ఉన్న సర్వే నెం 8, 12,14,66,68,71లో ఉన్న కొంతమంది కాల్వేసుకోవడంతో పాటు, మరికొంతమంది అక్రమణకు పాల్పడి అయ్యప్ప చెరువును గుప్పెట్లో పెట్టుకున్నారు. ఏకంగా ఫెన్సింగ్ వేసి అదీనంలోకి తెచ్చేసుకున్నారు. మరికొందరు పక్క నిర్మాణాలు చేపట్టేసారు. కోట్ల విలువైన చెరువు భూమి అన్యాక్రాంతం అవుతుందని గాజువాక రెవెన్యూ యంత్రాంగానికి ఎన్ని మార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని స్థానికులు వాపోయారు. ప్రభుత్వ భూమి గాని,చెరువులు,గెడ్డలు,వాగులు గాని ఒక్క గజం కబ్జాకు గురైన సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని, ఆదేశాలను భేఖాతరు చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేయడంతో పాటు,జిల్లా కలెక్టర్ సైతం సమీక్షలు నిర్వహించి అధికారులకు దిశ నిర్దేశం చేసిన గాజువాక రెవెన్యూ యంత్రాంగం మాత్రం కనీసం అటుగా చూడకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ,ఆర్ డి ఓ శ్రీ లేఖ లు దృష్టి సారించి చెరువును రక్షించాలని, కోట్ల విలువైన చెరువు భూమిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఐఎఎస్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులుగా డా.శ్రీధర్

జగదాంబ మార్చి 21 ప్రభాతవార్త



ఐఎఎస్ గవర్నింగ్ కౌన్సిల్‌గా డా.శ్రీధర్ ఎన్నిక య్యారు. ఇటీవల జరిగిన ఇండియన్ ఆర్థోస్కోపీ సొసైటీ 2025 ఎన్నికలలో మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన ఆర్థోస్కోపీ కీ హోల్ స్పెషలిస్ట్ డా.శ్రీధర్ గంగవరపు గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. డాక్టర్. శ్రీధర్ 2025 - 2027 సంవత్సర కాలంలో తన విధులను నిర్వహిస్తారు. ఇండియన్ ఆర్థోస్కోపీ సొసైటీ ఎన్నికలలో తొలిసారిగా మన తెలుగువారు గెలవడం మన ఆంధ్రప్రదేశ్‌కే గొప్ప గర్వకారణమని, మెడికవర్ హాస్పిటల్స్ ముఖ్య అధికారులు, డాక్టర్స్, సిభంది ఆయనకి పుష్పగుచ్చాన్నిచ్చి మరెన్నో ఉన్నత స్థానాల్లో నిలవాలని అభినందించారు.

# ఒమేగాలో లైవ్ వర్క్ షాప్

ఆరిలోవ, మార్చి 21, ప్రభాతవార్త



ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న ఒమేగా హాస్పిటల్స్‌లో మాలిక్యులర్ ఆంకాల జీ సొసైటీ కాన్ఫరెన్స్‌తో అనుసంధానించి పీజీ విద్యార్థులు, పధాలజిస్టులకు శిక్షణ ఇచ్చేందుకు శుక్రవారం లైవ్ వర్క్ షాప్ ను నిర్వహించారు. హాండ్స్ - ఆన్ వర్క్ షాప్ ద్వారా ఐహెచ్చి మార్కర్ టెస్టింగ్, మాలి క్యులర్ జెనటిక్ సీక్వెన్సింగ్ పై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి వి మాధవి, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ నిత్య గోపిరెడ్డి, డాక్టర్ శ్రీజ బోడేపూడి, డాక్టర్ గోహర్ షాఫీ వారి విలువైన అకాడమిక్ సెషన్లు బోధించారు. కటింగ్ - ఏజ్ క్యాన్సర్ నిర్ధారణ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చేందుకు ఒమేగా హాస్పిటల్స్ తీసుకున్న చర్యలు పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ వర్క్ షాప్ లో రాష్ట్రవ్యాప్తంగా 120 మందికి పైగా వైద్యులు పాల్గొనడంతో విశేష ఆదరణ నెలకొంది. అధునాతన వైద్యరంగంలో క్యాన్సర్ చికిత్సలను నిర్దేశించడానికి మాలిక్యులర్ స్టేటస్ కీలక పాత్ర పోషిస్తుందని, ఇది రోగులకు మరింత ఖచ్చితమైన వ్యక్తిగతమైన సంరక్షణను అందించడానికి సహాయపడుతుందని, అంతేకాకుండా జెనోమిక్ పరీక్షలు భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని అంచనా వేసేందుకు అలాగే ముందస్తుగా గుర్తించి క్యాన్సర్ ను నిరోధించేందుకు అనివార్య సాధనంగా మారుతుంది అన్నారు.

# ఏపీ స్టేట్ డైరెక్టర్ డా.సుజాతను సత్కరించిన ఆర్టిసి జై భీమ్ అసోసియేషన్

జగదాంబ,మార్చి 21 ప్రభాతవార్త



ఏపీ స్టేట్ డైరెక్టర్ ఈతలపాక సుజాతను ఆర్టిసి జై భీమ్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం కంచరపాలెంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కారించారు. జిల్లా సెక్రటరీ యల్లపు రాంబాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ స్పూర్తితో మేడం సుజాత జిల్లాలో అనేక సేవ కార్యక్రమాలతో పాటు, జిల్లా యస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా భాదితులు పక్షాన నిలబడే వారన్నారు. ఆమె సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమెకు రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈ కోటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె గురయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ గొల్ల సోములు, విశాఖపట్నం మెయిన్ డిపో అధ్యక్షులు యన్ యమ్ రావు, సింహాచలం డిపో అధ్యక్షులు పీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భారీ మొత్తంలో హౌస్ టాక్స్ వసూలు

గాజువాక,మార్చి22, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి హౌస్ టాక్స్ మూడు కోట్ల 41 లక్ష 49వేల 150 రూపాయలను వసూలు చేశారు. గాజువాక జీవీఎంసీ జోన్-6 అసిస్టెంట్ కమిషనర్ రామ్ నారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శుక్రవారం వసూలు చేశారు. ఈ చెక్కును గాజువాక జోనల్ కమిషనర బి ఆర్ ఎస్ శేషాద్రికి అందజేశారు. భారీ మొత్తంలో వసూలు చేసిన రెవెన్యూ సిబ్బందిని జెడ్సీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోరాడ శివ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు లేక దళారుల బారినపడి నష్టపోతున్న చోడి రైతులు

పద్మనాభం, మార్చి 21, ప్రభాతవార్త



ప్రస్తుతం రబీసీజనులో పండిన చోడిపంటకు పద్మనాభం మండలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక చోడి రైతులు దళారుల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారు. మండలంలో పలు గ్రామాలలో రబీసీజనులో రైతులు అధికారుల అంచ నాలకి మించి చోడిపంట సాగు చేసారు. గతంలో అధికంగా ఉన్న మొక్క జొన్న స్థానంలో ఈ చోడిపంటను సాగుచేసారు. అయితే ఎదజల్లిన పంట గత డిసెంబరులో కురిసిన వర్షాలకు దెబ్బతింది. ఉడుపులు వేసిన పంట మాత్రం అనుకున్న దిగుబడులు వచ్చాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కాని కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయక వందకేజీల బస్తాను దళారుల అడిగిన మూడువేల రూపాయలకే విక్రయిస్తున్నారు. దీంతో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నాయకులు,అధికారులు పద్మనాభం మండల రైతులను మర్చిపోయారని విమర్శిలు సర్వత్రా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఆమోదించాలి

### న్యాయవాదులకు రక్షణ కల్పించాలి



అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఆమోదించాలని, న్యాయ వాదులకు రక్షణ కల్పించాలని న్యాయ వాదులు డిమాండ్ చేశారు. శుక్రవారం న్యాయ వాదులు న్యాయస్థానాల సముదాయాల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులు కూడా న్యాయవ్యవస్థలో ఒక ముఖ్యమైన పాత్ర నిర్వహి స్తారని, న్యాయవాదులు లేకుండా న్యాయస్థానాలు లేవని, న్యాయవాది తన వృత్తి ధర్మాన్ని అనుసరించి తనను ఆశ్రయించిన బాధితులకు న్యాయం చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తాడని అన్నారు. అయితే ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడి చేసి న్యాయవాదులను లొంగ తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఏపీ ఆదివాసి సంఘం గౌరవ సలహాదారు పీఎస్. అజయ్ కుమార్ అన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న కోర్టులన్నీ అద్దె భవనంలో నడుస్తున్నాయని అక్కడ పరిస్థితులు అటు న్యాయమూర్తులకు, ఇటు న్యాయవాదులకు, మరో వైపు కక్షిదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని, మరీ ముఖ్యంగా న్యాయస్థానాలలోని మహిళా సిబ్బంది, మహిళా న్యాయవాదులు, మహిళా కక్షిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణం స్థలాన్ని కేటాయించి కోర్టుల సముదా యాన్ని నిర్మించవలసిన అవసరం ఉందని, దీనికోసం సుదీర్ఘ పోరాటానికి సిద్ధం కావాలని అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని న్యాయస్థానాల సముదాయం వద్ద నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అన్ని రాష్ట్రాలలో తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అనగా మార్చి 21న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ పిలుపునిచ్చిందని ఆ సందర్భంగా సంఘ సభ్యులైన న్యాయవాదులు జిల్లా కోర్టు వద్ద ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్లే కార్డ్స్ పట్టుకొని తమ నిరసన తెలియజేసారు. 2022 జూలై నెలలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక ముసాయిదా న్యాయవాదుల రక్షణ బిల్లును తయారుచేసి రాష్ట్రాలలోని అన్ని ప్రభుత్వాలకు పంపించిందని సీనియర్ న్యాయవాది ఐఆర్ గంగాధర్ గుర్తు చేశారు. ఆ ముసాయిదా బిల్లు ఆధారం చేసుకుని రాజస్థాన్ మరియు కర్ణాటక రాష్ట్ర శాసనసభలో ఇప్పటికే చట్టాలను రూపొందిం చాయని, ఆంధ్రప్రదేశ్ శాసనసభ వెంటనే స్పందించి ఈ బిల్లును ప్రవేశపెట్టి చట్టంగా మార్చాలని అనకాపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శేఖరమంత్రి సాయి లక్ష్మణరావు కోరారు. దళిత బహు జన సామాజిక వర్గాలు, ఆదివాసీలు, మహిళల నుండి న్యాయవాద వృత్తుల్లోకి వస్తున్న వారు తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులకు కూడా లోను అవుతున్నారని ఈ రక్షణ చట్టం వారి, సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని యువ మహిళా న్యాయవాది చిట్టా జయశ్రీ అన్నారు. న్యాయ వాదుల రక్షణ చట్టం అవసరాన్ని వివరిస్తూ సంఘం రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. న్యాయవాదులు బంధం వెంకటరమణ, ఐ.వి.ఎస్ ప్రసాద్, భూపతి, యువ న్యాయవాదులు అవినాష్ ఇళ్ల, గంటా సురేష్, సానబోయిన కిషోర్, పిట్ల హరీష్, కొణతాల అరుణ మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

### 72 రోజులకు శ్రీవారి హుండీ ఆదాయం 6,22,53 రూపాయలు

అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



పట్టణంలోని దేముని గుమ్మం శ్రీ వెంక టేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగింది. దేవాలయం ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వాహణ అధికారి టి.రాజసులోచన, దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం గిరిబాబు ఆధ్వర్యంలో శ్రీవారి సేవకులు హుండీ లెక్కించగా 72 రోజులకు ఆరు లక్షల 22 వేల 53 రూపాయలు భక్తులు స్వామివారికి హుండీలో సమర్పించుకున్నారని ధర్మకర్తల మండలి చైర్మన్ కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోలి మురళి, వేదుల సూర్యప్రభ, సిహెచ్ నూకరాజు, కొణతాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త పాడె మోసిన బుద్ధ

### ఘనంగా వీడ్కోలు పలికిన పార్టీ శ్రేణులు



అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి జగదీశ్వరరావు శుక్రవారం మృతి చెందారు. అనకా పల్లి పార్లమెంట్ టిఎన్టి యుసి ఉపాధ్యక్షులు పాత మున్సిపల్ 16 వార్డు దీర్ఘకాలం వార్డు అధ్యక్షులుగా పనిచేశారు. గత కొంతకాలంగా గొంతు వ్యాధితో ఇబ్బందులు పడుతున్న దృశ్య వారి కుటుంబ సభ్యులు విశాఖపట్నం ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు స్వర్గస్తుల య్యారు. మధ్యాహ్నం నిదానం దొడ్డి కరెంట్ ఆఫీస్ వద్ద వారి స్వగృహం నుండి అంతిమయాత్ర బయలుదేరింది. మాజీ శాసన మండలి సభ్యులు నాగ జగదీష్ దొడ్డి జగదీష్ పార్థవదేహానికి తెలుగుదేశం పార్టీ జెండాని శరీరంపై వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి జగదీష్ తెలుగుదేశం పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్త నుండి నాయకుడిగా వార్డులో మంచి పేరు ప్రత్యేకత గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా కృషి చేశారని, దొడ్డి జగదీశ్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. దొడ్డి జగదీష్ కు ఘనమైన నివాళులర్పించి గవరపాలెం స్మశానవాకిట వరకూ పాడి మోసారు. జగదీష్ పార్థవదేహానికి నివాళులర్పించిన వారిలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, సబ్బవరపు గణేష్, కాండ్రేగుల సత్యనారాయణ, పొలిమేర నాయుడు, బొడ్డేడ మురళి, బొడ్డేడ శ్రీనివాసరావు, విల్లూరి రమణబాబు, కాండ్రేగుల రవీంద్ర, మల్ల గణేష్, దూలం ప్రసాద్, డివివి అప్పారావు, కోరిబిల్లి మహాలక్ష్మి నాయుడు, సాలాపు నాయుడు, ఆడారి రమణబాబు, మారిశెట్టి శంకర్రావు, వేగి కృష్ణ,మల్ల రామకృష్ణ,సూరిశెట్టి బల్లమ్మ, కర్రి మల్లేశ్వరరావు పిన్నింటి కనకారావు జామి శంకర్రావు గొర్లి కృష్ణ మైపాలి శ్రీనివాసరావు పెంటకోట శ్రీను పిల్లా తారకేశ్వరరావు సూరే సతీష్ దాడి వేణు బుద్ధ భువనేశ్వర్రావు దాడి వేణు మారిశెట్టి బాల పెంటకోట శివరాం సూరిశెట్టి శివ విల్లూరి సత్తిబాబు గుర్రాల వాసు సారిపల్లి శ్రీనివాసరావు సరిసా నాగు తదితరులు నివాళులు అర్పించారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం

సబ్బవరం, మార్చి 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యా లయం వద్ద భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గౌటివాడ సామ్రాట్ కుమార్, అమృతపురం 24వ బూత్ అధ్యక్షులు కండిపల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చిన చలివేంద్రాన్ని జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రధాన రహదారిలో ప్రతి రోజు స్కూల్‌కి, కాలేజీలకి వెళ్లే పిల్లలు, తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంకి నిత్యం వచ్చే సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రం ఏర్పాటు చేసిన సామ్రాట్ కుమార్ ని, ఈశ్వర రావు ని ప్రత్యేకించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పట్టాభి ప్రసాద్, కొండబాబు మాస్టర్, పెందుర్తి నియోజకవర్గం కో కన్వీనర్ రెడ్డి రామునాయుడు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు, ఆకాష్ కుమార్, నాగల వెంకటలక్ష్మి, గోపీ, కోటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌కు దివిస్ సంస్థ చేయూత

భీమునిపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం టి.నగరపాలెం పంచాయతీలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ కు గ్రామ సర్పంచ్ విన్నపం మేరకు చిప్పాడ దివిస్ లేబరేటరీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దివిస్ సిఎస్.ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్ చేతులమీదుగా 95 వేల రూపాయల విలువగల ఫర్నిచర్, ఔషధాలు భద్రపరిచే బీరువా, పేషెంట్స్ కోసం పేషెంట్ బెడ్ ఐరన్ సేఫ్, రోగులు కూర్చు నేందుకు వీలుగా మూడు సీట్లు కుర్చీలు, సేఫ్టీ గ్రిల్ మొదలైన వాటిని గ్రామ వైసిపి నాయకులు పి.చంద్రశేఖర్, సిహెచ్.ఓ.వి.స్వాతిలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దివిస్ సిఎస్.ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్ మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లినిక్‌కు వచ్చే పేషెంట్స్‌కు ఎటువంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నాయకులు పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ దివిస్ సంస్థ అందించిన ఈ సౌకర్యాలు గ్రామ ప్రజలు, రోగులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పి.సన్యాసిరావు, పంచాయతీ సెక్రెటరీ శశికళ, సిఎస్ ఆర్ ప్రతినిధులు ఏ.శ్రీనివాస్, పి.శేఖర్ బాబు, కనకరాజు, ఏఎన్ఎం పి. రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల సంత వేలం పాట కొండలరావు కైవసం

వి.మాడుగుల, మార్చి 21, ప్రభాతవార్త

మాడుగుల సంత వేలం పాట సజావుగా ముగిసింది. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయం మీటింగ్ హాల్లో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటకు జిల్లా నలుమూలల నుండి 21 మంది సభ్యులు పాల్గొన్నారు. ఇన్చార్జ్ ఈవోఆర్డి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కే మూర్తి బాబు, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, శ్రీనాధు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వేమవరపు రామధర్మజ, జవ్వాది వరహాలు సమక్షంలో వేలంపాట ప్రారంభించి హెచ్చు పాట మాటూరి కొండలరావు తొమ్మిది లక్షల 24 వేల రూపాయలకు పాడడంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుప్పాల రమేష్, రంజిత్ వర్మ, రొబ్బ మహేష్, బొమ్మిశెట్టి శ్రీనివాస్, సూర్యనారాయణ రాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణంలో ఓటిపి ఆందోళన

వి.మాడుగుల, మార్చి 21, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో ఓటీపీ ఆందోళన నెలకొల్పుతుంది. మాడుగుల కేంద్రంలో సచివాలయం ఒకటి నుండి ఫోన్ చేస్తున్నాం అంటూ వివిధ రకాలైన సర్వేలను నిర్వహిస్తూ ఓటిపి చెప్పమని కోరడంతో ఓటిపి చెప్పడానికి ఆందోళన పడుతున్నట్లు ప్రజలు ఆపోతున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ సర్వేలు ప్రచారంలో లేకపోవడం సచివాలయ సిబ్బంది ప్రజల వద్దకు రాకపోవడం ఈ ఓటిపి ఆందోళనకు కారణాలు. ఇదిలా ఉంటే సచివాలయంలోనే కూర్చొని సచివాలయ పరిధిలో గల అభ్యర్థు లకు ఫోన్ కాల్స్ చేయడం ద్వారా ఫోన్లోనే ఓటిపి కోరడం ద్వారా వివిధ అనుమానాలకు తావిస్తుంది. ఏ ఒక్కరూ ఫోన్లో ఓటీపీలు చెప్పకూడదు అని బ్యాంకు సిబ్బంది ఎన్నో హెచ్చరికలు జారీ చేస్తున్న వేళ ఇలా ఫోన్లో అడగడం ద్వారా వారి ఖాతాలలో నిల్వ ఉన్న సొమ్ములు కోల్పోతామేమో అని అభ్య ర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే సచివాలయ సిబ్బంది నేరుగా విద్యార్థి వద్దకు రాగలిగితే ముఖాముఖిగా చేసే సర్వేలు నిజమైనదిగా ప్రజలు గుర్తిస్తున్నరని వారిని నమ్మడానికి ఆస్కారం ఉంటుం దని పలువురు తెలియజేస్తున్నారు. ఫోన్ చేసి అభ్యర్థి పేరు చెప్పి ఓటిపి చెప్పమని కోరడం ప్రమాదమని పలువురు భావిస్తున్నారు. కావున సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా అభ్యర్థితో ముఖాముఖిగా మాట్లాడి సర్వేలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా



అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త

మార్చి 24, 25 తేదీలలో బ్యాంకు ఉద్యోగులు చేపట్టనున్న సమ్మెను వాయిదా వేశారని, మేనేజ్మెంట్ దగ్గర నుండి సానుకూలమైన స్పందన వచ్చిందని అందువల్ల సమ్మెను తాత్కాల్సిందిగా వాయిదా వేశామని యూని యన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కాండ్రేగుల హరికృష్ణ తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ వారానికి ఐదు రోజులు పని దినాలు, కారుణ్య నియామకాలు చేపట్టి చనిపోయిన ఉద్యో గుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. బ్యాంకులో ఖాళీగా ఉన్న సుమారు రెండు లక్షల బ్యాంకు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని, టెంపరరీగా పనిచేస్తున్న ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని, సెక్యూరిటీ గార్డులో ఖాళీలను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు ఆడారి చంద్రశేఖర్, శరగడం శ్రీనివాస్, ఆడారి అప్పారావు, తోట శ్రీనివాసు, రామలక్ష్మి మాలతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ రక్ష రథయాత్ర విజయవంతం చేయాలి..

ఎలమంచిలి, మార్చి21, ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఏప్రిల్ 6వ తేదీ నుండి గ్రామాల్లో ప్రారంభమయ్యే శ్రీరామరక్ష రథ యాత్రను హిందూ బంధువులు అందరూ విజ యవంతం చెయ్యాలని సమరసత సేవ రాష్ట్ర కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి పిలుపుని చ్చారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఎలమంచిలి నియోజకవర్గం 4 మండ లాల ధార్మిక కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ తన సొంత ఖర్చుతో అయోధ్య రాముని రథం తయారుచేసి భక్తుల్లో మరింత భక్తిని పెంచేందుకు ప్రతి గ్రామం శ్రీరామరక్ష రథయాత్ర పేరుతో ఒక భారీ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రజలందరూ సహకరించి రథానికి స్వాగతం పలికే విధంగా కమిటీలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపాలిటీ, గ్రామీణ మండలం, రాంబిల్లి, అచ్చుతా పురం, మునగపాక మండలాల్లో 26, 27 తేదీలలో మండలాల వారి సమావేశాలు నిర్వహించి నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రథయాత్ర ఇన్చార్జి శివాజీ రాజు, వర్మ, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్లు నరేంద్ర చౌదరి, లలిత, రామలక్ష్మి, దేవుడు, ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకు ఆడారి గంగాధర్, మండల కన్వీనర్లు, మహిళా కన్వీనర్లు, ధర్మ ప్రచారకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, భజన గురువులు, వివిధ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు చీడికలో రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి, మార్చి21, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో పాఠశాల లను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ ముం దడుగులు వేస్తుందని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లి టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం చీడిక గ్రామంలో రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్ నిర్మాణపు పనులు కోసం 2 కోట్ల 30 లక్షల రూపాయలు నిధులు హెూం మంత్రి అనిత మంజూరు చేసినట్లు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు.అలాగే గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చీడిక గ్రామానికి రోడ్డు వేసిన ఘనత హెూం మంత్రి అనితమ్మదేనని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు అభివృద్ధికి నోచుకోని పాఠశాలలను ఆధునీకరించడానికి నిధులు మంజూరు చేశారన్నారు.నియోజకవర్గంలో ఉన్న పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణపు పనులు అనితమ్మ చేపడుతున్నారని, ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి ఎద్దడి లేకుండా చేసారన్నారు. నియోజకవర్గ ప్రజలు తరపున హెూం మంత్రి అనితమ్మకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, గింజల శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, చీడిపల్లి దొరబాబు, కర్రి అప్పారావు. దొర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

కసింకోట, మార్చి 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నరసింగపల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తులు కారణంగా 22న శనివారం ఉదయం 10గంటల నుండి 2 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె.తుని, ఎన్‌జి పాలెం, త్రిపురువానిపాలెం, అచ్యుతా పురం, చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదల పాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని, గొల్లగుంట, జి.భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుం దని, ఆయా గ్రామాల ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఈ ఈ ఎస్ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## గూడుపమ్మతల్లికి ప్రత్యేక పూజలు

నక్కపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి క్షేత్రాన్ని శుక్రవారం పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఇటీవల ఆలయాన్ని శక్తి కేంద్రంగా పునర్నిర్మించి, అష్టాదశ శక్తి పీఠాల దేవతా విగ్రహాలను, ఇతర విగ్రహాలను ప్రతిష్ఠించారు. దీంతో ఈ ఆలయాన్ని దర్శించుకోవడానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారు. శుక్రవారం నక్కపల్లి మండలం ఉద్దండపురం, చినదొడ్డిగల్లు, జీ జగన్నాధపురం, రమణయ్యపేట, ముకుందరాజుపేట, గుల్లిపాడు గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చారు. భక్తుల గోత్రనామాలతో ఆలయంలో పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త గొట్టుము క్కల శ్రీహరిరాజు, గ్రామ పెద్ద సాదిరెడ్డి చిన వెంకన్న భక్తులు గూడుపమ్మ తల్లి చరిత్ర గురించి వివరించారు.

## బాబ్జీ రాజుకు పరామర్శించిన శ్రీ హరి రాజు

నక్కపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం వేంపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత కళ్లేపల్లి బాబ్జీ రాజును శుక్రవారం పలువురు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై ప్రస్తుం వేంపాడులోని ఇంటి వద్దే వుంటున్న బాబ్జీ రాజును విశ్వ హిందూ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టుముక్కల శ్రీ హరిరాజు, రేబాక గ్రామ పెద్ద సాదిరెడ్డి చిన వెంకన్న పరా మర్శించారు. బాబ్జీ రాజు ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. బాబీరాజు త్వరగా కోలుకోవాలని ఆకాం క్షిస్తూ ఆయనకు శ్రీహరిరాజు గూడుపమ్మతల్లి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని ఇచ్చి, ఆశీస్సులు అందజేశారు. ఒకసారి రేబాక అమ్మవారి ఆలయానికి కుటుంబంతో రావాలని శ్రీహరి రాజు కోరారు. త్వరలోనే అమ్మవారిని దర్శించుకుంటానని బాబ్జీ రాజు చెప్పారు.

## సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



శ్రీ నూకాలమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించినందున అందుకు తగినట్లుగా పటిష్ట మైన ఏర్పాట్లు చేయాలని జిల్లాకలెక్టరు విజయ కృష్ణన్ దేవాదాయశాఖ అధికారులను ఆదేశిం చారు. మార్చి 28వ తేది నుండి ఏప్రిల్ 27 తేది వరకు జరుగనున్న అనకాపల్లి శ్రీ నూకాలమ్మ అమ్మవారి వార్షిక జాతర మహెూత్సవాలు ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో దేవాదాయశాఖ, పోలీసు, జి.వి.ఎం.సి. ఎలక్ట్రికల్, ఎక్సైజ్, ఆర్.టి.సి. తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. సమావేశం లో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అమ్మవారి పండుగను రాష్ట్రపండుగగా ప్రకటించిన తొలిసారి నిర్వహి స్తున్న పండుగను నిబంధనల మేరకు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పండుగ నిర్వహణలో ప్రోటోకాల్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చి, గంటలోపున దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పండుగ నిర్వహణలో ప్రతి శాఖ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, అందుకు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, అవసరమైన సిబ్బంది నియమించుకోవాలని తెలిపారు. గత సంవత్సరాల అనుభవాలతో సాధారణ రోజులు, ఆదివారం రోజులలో ఎంతమంది భక్తులు వస్తారో అంచనావేసి అందుకు తగినట్లు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. భక్తులకు ఎండతగులకుండా పందిర్లు, మంచినీరు ఏర్పాటుచేయాలన్నారు. శానిటేషను సక్రమంగా చేయాలని, అదనపు మరుగుదొడ్లు ఏర్పాటుచేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ పండుగ జరిగినన్ని రోజులు వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని, అత్యవసరానికి బెడ్లు ఏర్పాటుచేయాలని, బిడ్డలకు పాలిచ్చుటకు ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగు, భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేయాలని తెలిపారు. ప్రజలు, భక్తుల మనొభావాలు దెబ్బతీసే కార్యక్రమాలు నిర్వహించకూడదని, అటువంటి సంఘటనలు జరుగకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పండుగ సమయంలో విద్యుత్ అంతరాయంలేకుండా, సురక్షితమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అమ్మవారి ఆలయ సమీపంలో మద్యం అమ్మకాలు జరుగ కుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదికారి వై. సత్యనారాయణ రావు, డి.ఎస్.పి. ఎం.శ్రావణి, పండుగ నిర్వహణ ప్రత్యేకాధికారి కె.శోభారాణి, ఆలయ నిర్వహణాధికారి బి.రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డా.పి.రవికుమార్, జిల్లా అగ్నిమాపక, విపత్తుల నివారణ అధికారి ఆర్.వి. రమణ, జివిఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్. శేఖర్, జిల్లా సహాయ ఇంజనీరు ఎవివి శివప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అడ్డసారం సర్పంచ్ విసారపు రమణాజీ ఆధ్వర్యంలో గాలి కుంటు టీకాలు

రోలుగుంట, మార్చి 21, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం అడ్డసారం గ్రామపంచాయతీలో మండల పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ నూకేష్, తోటి సిబ్బందితో కలసి గ్రామంలో ఉన్న పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నూకేష్ రైతులకు పాడి పశువులలో గాలికుంటు వ్యాధి గర్భస్రావం,పెయ్యల్లో మరణాలు, పాల ఉత్పత్తిలో తగ్గుదల మొదలగు దుష్పరిణామాలకు కారణమౌతున్నదని మన దేశం నుంచి విదేశాల కు ఎగుమతి చేసే పాలు,మాంసం మొదలగు ఉత్పత్తుల్లో గాలి కుంటు వ్యాధి అవశేషాలు ఉండటం, కొన్ని దేశాలు అనుమతించక పోవడంతో విదేశీ మారకద్రవ్యంలో క్షీణత వలన జాతీయ స్థూల ఉత్పత్తి తగ్గుదలకు కూడా కారణం అవుతుందని ఈ వ్యాధి ముఖ్యంగా వ్యాధి సోకిన పశువుల నుండి గాలి ద్వారా, ఆహార పదార్థాల ద్వారా వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధి సోకిన పశువుల్లో అధిక జ్వరం పాల ఉత్పత్తిలో తగ్గుదల నోటి నుండి స్రావాలు కారటం సరిగ్గా నడవలేకపోవడం గిట్టలు మధ్య, నోటి చిగుళ్ల పైన పుండ్లు ఏర్పడటం ఈ వ్యాధి ప్రధాన లక్షణం వైరస్ కారణంగా వచ్చే ఈ వ్యాధికి చికిత్స బహు కష్ట తరమైనదని, కావున ఉత్తమమైన నివారణ మార్గాన్ని ఎంచుకొని అందరూ ఉచిత టీకాలు వేయించుకోవా ల్సిందిగా గ్రామంలో ఉన్న రైతులందరికీ డాక్టర్ నూకేష్ వివరించడం జరిగింది. ఈ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించుట ఉత్తమ మార్గమని అందుకే ప్రతి గ్రామంలోనూ రైతులందరికీ అవగాహన సదస్సుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పశువార్ధక శాఖ అధికారి డాక్టర్ నూకేష్‌తో పాటు శివ తోటి సిబ్బంది మరియు సర్పంచ్ విసారపు రమణాజీ, రైతులు పాల్గొన్నారు.

## భూ తగాదాలో నివాసగృహం కూల్చివేత..

### ఇరువురికి గాయాలు.. పోలీసులు వద్దకు చేరిన వివాదం

గొలుగొండ, మార్చి21, ప్రభాతవార్త

భూవివాదం కాస్త నివాసగృహం కూల్చివేతకు దారితీసి వివాదంగా మారి ఇరు వర్గాలకు తీవ్ర గాయా లతో ఆసుపత్రికి చేరిన సంఘటన మండలంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మండలంలో కొత్తమల్లంపేట గ్రామ సమీపంలో రెండు వర్గాలు మధ్య తలెత్తిన ఘర్షణ వివాదం ఒకరు మరొకరి దాడులు చేసుకుని గాయపరచుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించి పూర్తి వివరాలు... జోగంపేట గ్రామానికి చెందిన సింగంపల్లి శశికళ తన తండ్రి సింగంపల్లి అప్పలరాజు (పచ్చ మాస్టారు) పేరున ఉన్న భూమిని శశికళ కొత్తమల్లంపేట సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబుకి గతంలో అమ్మడం జరిగింది. అయితే అప్పటికే ఆ భూమిలో రేకులు షేడు వేసుకుని రొంగలి సత్యవతి జీవనం సాగిస్తున్నారు. సింగంపల్లి శశికళ తండ్రి అప్పలరాజు, రొంగలి సత్యవతి మధ్య తరచూ గొడలు పడుతూ ఉండటంతో ఇరువర్గాలు పై తహశీల్దార్ బైండోవర్ కేసు గతంలో నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి సింగంపల్లి శశికళ సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు కి భూమిని అప్పగించే క్రమంలో అప్పటికే ఆ భూమినిలో రొంగలి సత్యవతి నివాసం ఉంటున్న రేకులు షేడు జెసిబితో తొలగించే సందర్భంలో సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు మధ్య వివాదం చోటుచేసుకుంది. ఇది కాస్త ఘర్షణకు దారితీసింది దీంతో ఒకరుపై మరొకరు దాడులు చేసుకొని గాయపరచుకున్నారు. ఈ దాడుల్లో ఇరువర్గాలకు గాయాలు కావడంతో వైద్యం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నివాస గృహం నుండి మహిళను జుట్టు పట్టుకుని లాగి చేతులు కట్టేసి, విద్యుత్తు లైను నిలుపుదల చేసి మరి తొలగించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. జరిగిన సంఘటన పై ఇరువర్గాలు పిర్యాదు అందిస్తే కేసు నమోదు దర్యాప్తు చేస్తామని ఎస్ఐ పి రామారావు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో బిఎస్ఎన్ఎల్ మాజీ ఉద్యోగి మృతి

మాకవరపాలెం, మార్చి 21, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం జి.గంగవరం పెట్రోల్ బంకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడివాడ తాతీలు(60) మృతి చెందినట్లు ఎస్సై పి.దామోదర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం గంగవరం పెట్రోల్ బంకు సమీపం లో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీ కొట్టుకున్న సంఘటనలో తాతీలు తలకి తీవ్ర గాయమై మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మండలంలోని పెద్దిపాలెం గ్రామానికి చెందిన గుడివాడ తాతీలు గతంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగిగా పనిచేశారు. ద్విచక్ర వాహనం మరమ్మత్తులు చేయించుకునేందుకు నర్సీపట్నం వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో ప్రమాదం చోటు చేసుకున్నట్లు మృతుని బంధువులు తెలియజేశారు. కేసు నమోదు చేసి శవపరీక్షల నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి మృత దేహాన్ని తరరించి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## జీవీఎంసీ బాల్యం కేంద్రాల సమస్యలపై అధికారులకు నివేదిక

జగదాంబ మార్చి 21 ప్రభాతవార్త

మహా నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న 37 బాల్య కేంద్రాల్లోని బాలలు ఎదుర్కొంటున్న పౌష్టికాహార,వసతి తదితర సమస్యలను పరిష్కరించేందుకు గాను జిల్లా కలెక్టర్,మహా విశాఖ నగరపాలక సంస్థ ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. శుక్రవారం అక్కయ్యపాలెం, ఎన్జీజిఓస్ కోలనీ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఆవరణరణలో గల బాల్యం కేంద్రాన్ని సందర్శించారు,ఇక్కడి విద్యనభ్యసిస్తున్న పిల్లల సంఖ్య ఎంత,బడుగు,బలహీన వర్గాల వారు ఎంతమంది ఉన్నారు,ఏ ఏ ప్రాంతాలవారు ఇక్కడకు వస్తున్నారు, పౌష్టికాహార పంపిణీలో భాగంగా వీరికి ప్రభుత్వ మధ్యాహ్న మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారా, తదితర విషయాలను జీవీఎంసీ బాల్యం ప్రొజెక్ట్ కో ఆర్డినేటర్ ఏ.మోహన్ కుమార్, ఉపాధ్యాయురాలు డి.చిన్నమ్మడు నుండి అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ బాల్యం ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ ఏ.మోహన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఆదేశాలతో పిల్లలు ఎదుర్కొంటున్న వివిధ అంశాలను లిఖిత పూర్వకంగా అందజేస్తామని అన్నారు. ఈ పర్యటనలో సీతమ్మధార మండల విద్యాశాఖాధికారులు రామారావు,బాలా మణి,చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి,మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పద్మజారాణి,బాల్యం పథకం సూపర్వైజర్ జె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవా మూర్తులకు ఘన సత్కారం

జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త



ఎ.వై.ఎ.సంస్థ అధ్యక్షులు భూపతిరావు ఆధ్వర్యం లో శుక్రవారం తాడి వీధిలో గల కార్యాల యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ సంధ ర్భంగా జైభీమ్ టీమ్ డా. రమ్య, స్పీచ్ తెరపిస్టు, కోదూరు రూప షోర్స్ బ్లెస్సింగ్ మినిస్ట్రీస్, జ్యోతి గాయకులు, కోన.ప్రకాష్ జైభీమ్ కన్వీనర్, అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్‌ను సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో డా.రమేష్ బాబు న్యూరో సైకియాటిస్టు, డాక్టర్.నవ్య క్యాన్సర్ వైద్యులు, కోన శంకర్ ఆర్.ఎస్ ఎంటర్ప్రైజెస్ అధినేత కె.వి.ఎస్.ట్రస్ట్ ఫౌండర్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



అరకులోయ, మార్చి 21, ప్రభాత వార్త :- అరకులోయ మండల కేంద్రంలోని గిరిజన మ్యూజియం సమీపంలో గిరిజనుల సౌకర్యార్థం శుక్రవారం తేజ మెడికల్స్ మరియు జనరల్ స్టోర్స్ యజమాని గెద్దం నరసింగరావు సహకారంతో, విశాఖ నాయుడు తోట కి చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి చూపు లోపం తో ఇబ్బంది పడుతున్న,అవ్వా, తాతలకు, ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. కాగా ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిమిత్తం వచ్చిన మండలం లోని బట్టి వలస గ్రామానికి చెందిన కుసుమ అనే 8 నెలల పాపకు వైద్యాధికారి పరీక్షలు జరిపి కంటిలో హానికరమైన గ్లకోమా వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. గ్లోకోమా వ్యాధితో బాధపడుతున్న పాపకు మెరుగైన కంటి వైద్య సేవలు అందివ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం వైద్యాధికారులకు చెప్పారు. కాగా పాపకు శస్త్ర చికిత్స చేయించవలసి వస్తే, అందుకు రవాణా ఖర్చులను భరించేందుకు తాను సిద్ధమని తేజ మెడికల్ యాజమాని నరసింగరావు ముందుకు వచ్చారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది పాల్గొని పరీక్షలు జరిపించుకోగా, శిబిరం ఏర్పాటుకు సహకరించిన తేజ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని గెద్దం నరసింగరావును స్థానికులు అభినందించారు . ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ రిలేషన్షిప్ మేనేజర్ చంద్రశేఖర్, వైద్యాధికారులు డాక్టర్ సమృద్ధి దేశ్ ముఖ్, కౌన్సిలర్ టి ఝాన్సీ, అప్తో మెట్రిన్స్ తేజ మాజీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్, చినలబుడు గ్రామపంచాయతీ సర్పంచ్ బురిడీ ఉపేంద్ర, అనంతగిరి మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పాంగి అప్పారావు, సమర్ధి దేశ్ముఖ్, మయూరి రాజుగారు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపేట గ్రామంలో ఎన్టీఆర్ క్రికెట్ మెగా టోర్నీని ప్రారంభించిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు.



ఎటపాక : మార్చి 21 ( ప్రభాత వార్త): మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న అయ్యవారిపేట గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించబడింది . మొదటి మ్యాచ్ ను టాస్ వేసి గుండాల కాలనీ సీతాపురం జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని పూజ చేసి వల్లభనేని చందు ప్రారంభించారు.. క్రీడాకారులను ఉద్దేశించి చందు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా బాగా చదువుకొని క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ప్రత్యేకమైన స్పోర్ట్స్ పాలసీని క్రీడాకారులకు వివరించారు. ఏజెన్సీలో క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నీ 10 రోజులపాటు జరుగుతుందని టోర్నీలో విజయం సాధించిన మొదటి జట్టుకు 30 వేల రూపాయల నగదు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మరియు రన్నర్ జట్టుకు 15 వేల రూపాయల నగదు అందిస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూరేటి వెంకటేశ్వరరావు ,త్రిపుర పెంట వీడు గ్రామ అధ్యక్షుడు దుద్దుకూరు సతీష్ టోర్నీ నిర్వాహకులు కాంతారావు కిరణ్ రామ్మూర్తి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీకోసం పిజిఆర్ఎస్‌కు 129 వినతులు..



పాడేరు,మార్చి 21, ప్రభాతవార్త: పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)లో శుక్రవారంనిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, డి ఆర్ ఓ కె. పద్మలత, ఎస్ డిసి లోకేష్ లతో కలసి వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 129 అర్జీలను స్వీకరించారు. తాగు నీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, విద్యుత్తు సమస్యలు, అటవీ హక్కు పత్రాలు మంజూరు, భూ సమస్యల పరిష్కారానికి వినతులు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖాధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణు గోపాల్, జి. డేవిడ్ రాజు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమ లత, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, పాడేరు తాహాశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన : ప్రిన్సిపల్ వనుము చిట్టబ్బాయి





పాడేరు,మార్చి21,ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ వనుము చిట్టబ్బాయి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేస్తున్నారని మరింత అవగాహన కలిగి రక్త దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గిరిజన రోగులకు రక్తం లేని పరిస్థితిలో ప్రాణాపాయం రాకుండా కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. స్వతంత్ర సమరయోధుల త్యాగానికి నివాళి అర్పిస్తూ నిఫా, ఎన్జీవో రెడ్ క్రాస్ సంయుక్తంగా ఈనెల 30 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు.అపోహలను విడనాడి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఔత్సాహితులకు పిలుపునిచ్చారు. అలాగే శనివారం (నేడు) జరగబోయే చింతపల్లి డిగ్రీ కళాశాల రక్తదాన శిబిరాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా సందర్శించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. ఎన్ఎస్–ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలని కోరారు. సమాజంలో దుష్ప్రభావాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం చేస్తున్నారని కమిటీ సభ్యులను ప్రశంసించారు. 16 సారీ రక్తదానం చేసిన విద్యార్థి కీ సన్మానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి 41 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జానకిరామ్ సిహెచ్ అచ్యుతరావు దంపతులు కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీ శంకర్, కోశాధికారి పి సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు టి ప్రసాద్ నాయుడు, సంజీవరావు, రవి, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, సుధాకర్, శ్యాంసుందర్, గంగారావు, కళాశాల సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిగుడ గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి - వి ఉమామహేశ్వరరావు డిమాండ్



అరకులోయ, మార్చి 21, ప్రభాతవార్త :- అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ పరిధిలోకి వచ్చే నందిగుడ గ్రామంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా నందిగుడ గ్రామాన్ని సిపిఎం పార్టీ మండల నాయకుడు సింహాద్రితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆరు గ్రామాలకు కేంద్రంగా ఉన్న నంది గుడ గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటుచేసి రోగులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అనారోగ్యం వచ్చిన గర్భిణీలు తనిఖీ ల కోసం మాడగడ గ్రామానికి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. రైతు భరోసా సక్రంగా రైతులకు రావడంలేదని సిపిఎం నాయకులు ముందు రైతులు తెలియజేసినట్లు తెలిపారు. నూతనంగా పెళ్లయిన వారికి రేషన్ కార్డు రావాలంటే మ్యారేజ్ సర్టిఫికెట్ అడగటం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. గిరిజన సాంప్రదాయ వివాహాలు జరుగుతాయని అందువలన సర్టిఫికెట్లు నిబంధనలను మినహింపు ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో రోడ్డు డ్రైనేజీ వంటి సమస్యలు వెంటాడుతున్నాయని తెలిపారు నాడు నేడు లో మంజూరైన స్కూల్ భవనం అసంపూర్తిగా ఉండిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండోరోజు సాగిన అంగన్వాడీ కార్యకర్తల శిక్షణ



కొయ్యూరు మార్చి 21 ప్రభాతవార్త ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సిడిపిఒ విజయకుమారి నేతృత్వంలో రెండవ రోజైన శుక్రవారం కూడా ఆధర్శిల నవ చేతన కరికులంపై అంగన్వాడీ కార్యకర్తలకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 20 గురువారం అట్టహాసంగా ప్రారంభమైన సంగతి విధితమే. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయకుమారి, పలువురు అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్కేడియన్ వి యాప్ ద్వారా గుండె వ్యాధుల నిర్ధారణ

### ఎన్ఆర్ఐ విద్యార్థి నంద్యాల సిద్ధార్ద్ ప్రతిభ - హృద్రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి

### జిజిహెచ్ పర్యవేక్షకురాలు డా.విశ్వమిత్ర





పాడేరు,మార్చ్21, ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో 250 మంది రోగులకు గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణకు ఎన్ఆర్ఐ విద్యార్థి నంద్యాల సిద్ధార్ద్ కనిపెట్టిన సర్కేడియన్ వి యాప్ ద్వారా పరీక్షలు నిర్వహించగా పది మందికి గుండె సమస్యలు గుర్తించడం జరిగిందని జిల్లా కేంద్ర ఆసుపత్రి మెడికల్ పర్యవేక్షకురాలు డా. విశ్వమిత్ర తెలిపారు. ఐతే ఆ పదిమందికి జనరల్ మెడిసిన్ నిపుణులు ప్రొ. సురేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది 2డి ఎకో, ఇ.సి.జి పరీక్షలు నిర్వహించగా వారు గుండె జబ్బులతో బాధపడుతున్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. వెంటనే వారిని కార్డియాలజీ ప్రత్యేక వైద్య నిపుణుల వద్దకు రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలు రేపు శనివారం కూడా పాడేరు జిజిహెచ్ లో నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని హృద్రోగులు వినియోగించుకోవాలని డా. విశ్వమిత్ర సూచించారు. 14 ఏళ్ల ఎన్ఆర్ఐ విద్యార్థి సిద్ధార్ద్ నంద్యాల కనిపెట్టిన ఈ సర్కేడియన్ వి యాప్ AI (ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్)ను ఉపయోగించి కేవలం ఏడు సెకన్లలో గుండె జబ్బులను గుర్తిస్తుందని ఆమె తెలిపారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సర్కేడియన్ వి యాప్ ను అభివృద్ధి చేసిన 14 ఏళ్ల ఎన్ఆర్ఐ విద్యార్థి అభినందించారని, అటువంటి వ్యక్తి కలెక్టర్ విజ్ఞప్తి మేరకు మన జిల్లా పాడేరు వచ్చి ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించడం గొప్ప విషయంగా భావిస్తున్నానని ఆమె ఆనందం వ్యక్త పరిచారు. భవిష్యత్తులో సిద్ధార్ద్ AI లో మరిన్ని ఆవిష్కరణలను రూపొందించాలని డా. విశ్వమిత్ర ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ నిపుణులు ప్రొ. సురేశ్వర రెడ్డి, ఎన్ఆర్ఐ విద్యార్థి నంద్యాల సిద్ధార్ద్, వారి తండ్రి, మహేష్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి



దుంబ్రిగుడ, రూరల్, మార్చి21ప్రభాత వార్త : పాడేరు అగ్నిమాపక కేంద్ర అధికారి AV రమణ అన్నారు. గురువారం దుంబ్రిగుడ మండలం, కిల్లోగుడ PHC వద్ద వైద్య సిబ్బందికి, విద్యార్థులకి అగ్ని ప్రమాదాలు - నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రమాద సమయాలలో డోలి పట్టడం, నీటి మునిగిన వారిని ఎలా కాపాడాలో, గ్యాస్ నుంచి మంటలు వ్యాపించినప్పుడు ఎలా నివారించాలో ప్రదర్శన ద్వారా ఫైర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ చూపించారు. కిల్లోగూడ పిహెచ్‌సి డాక్టర్ నజీబుల్లా, కుమార్ రత్న, సుంకరమెట్ట పిహెచ్‌సి డా ఉపేంద్ర, కిల్లోగూడ పిహెచ్‌సి వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు అమోఘం

### టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ - దొన్నుదొర



అరకులోయ, మార్చి 21, ప్రభాతవార్త :- అరకులోయ మండల కేంద్రంలో తేజ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని గెద్దం నర్సింగరావు, విశాఖపట్నం నాయుడు తోట కి చెందిన శంకర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు అమోఘమని తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్ను దొర అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్ను దొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, ఉప సర్పంచ్ విజయనిర్మల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు . ఈ శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి సేవలు అందివ్వడం అమోఘమని చెప్పారు. మంచి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కిల్లో శ్యామ్, త్రినాథ్, శంకర్ ఫౌండేషన్ కి చెందిన వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకం.. అనుబంధ ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష

### జిల్లాలో 10,500 ఫారం పాండ్స్ గ్రౌండింగ్ లక్ష్యం నిర్దేశించిన డి.సిఎం

### వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, అధికారులు



పాడేరు,మార్చి21,ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దాని పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రాజెక్టులపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్షించారు. శుక్రవారం సచివాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో నిర్వహించిన వీసీలో ఆయన ఉపాధి హామీ అనుబంధ ప్రాజెక్టులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫారం పాండ్స్ కు ఎక్కువ అవకాశం ఉన్నందున 10,500 ఫారం పాండ్స్ నిర్మించాలని, తద్వారా నీటి వసతి మెరుగు పరచి అధిక ఉత్పత్తులు సాధించాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను ఆదేశించారు. అదేవిధంగా తదుపరి దశలో పశువుల షెడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అమల్లో పూర్తి పారదర్శకత పాటించి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యధిక పనిదినాలు కల్పించాలని, ఆర్థిక భరోసా కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ భూముల్లో నీటికుంటల ఏర్పాటు, పండ్ల తోటల పెంపకం, పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పల్లెపండగలో భాగంగా చేపట్టిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తమ పరిధిలో ఉన్నతంగా ఆలోచించి ప్రభుత్వ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శంగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, ఉన్తాధికారులపై ఉందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, డ్వామా పిడి విద్యాసాగర్, దిపిఒ లవ రాజు, ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మి, మరిన్ని ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జడ్పీ సీఈవో, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ., పంచాయతీ రాజ్ ఎస్.ఈ., డీపీవో, డ్వామా పీడీ, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్ రజని, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ జవహర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో మెగారక్తదాన శిబిరం



కొయ్యూరు మార్చి 21 ప్రభాతవార్త

ఈనెల 26న బుధవారం ఉదయం 10 గంటలకు మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ రక్తదానం ద్వారా ఎంతోమంది జీవితాలను కాపాడొచ్చునన్నారు. రక్తదానం చేయడానికి ఆసక్తి గల యువతీ, యువకులు ముందుకు రావాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కర్రి సుధ పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాలను కాపాడటమే కాకుండా రక్తదానం చేసేవారి యొక్క ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. రక్తదానం చేసే దాతలు డా.డి.రాజుబాబు 7382411113, అలాగే డా.కె. శ్రీమాన్ నారాయణ 9989845303, మరియు బి.శేఖర్ 7013795920 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## గిరిజన యువకులకు వాలీబాల్ కిట్లు పంపిణీ



రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాత వార్త రాజవొమ్మంగి కమ్మరిపేటకు చెందిన గిరిజన యువకులకు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు శుక్రవారం వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన యువత ఎటువంటి చెడు వ్యసనాలు అలవర్చుకోకుండా బాగా చదువుకుంటూ ఖాళీ సమయాల్లో క్రీడల పై దృష్టి చారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చిన్న, అప్పు, రవి పాల్గొన్నారు.



## ఎ.బి.కాలనీ గ్రామంలో వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాత వార్త శుక్రవారం అమినాబాద్ కాలనీ గ్రామంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు జి. శేషగిరి ఆధ్వర్యంలో విశాఖపట్నం మెడికవర్ ( ఆరిలోవ, వెంకోజిపాలెం), ఆసుపత్రి, విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈమెగా వైద్య శిభిరాన్ని సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రారంభించారు. 200 మంది రోగులు వైద్యసేవలను పొందారు. డా. వై. శ్రవణ్ (కార్డియాలజీ ), డా. జి. బాగ్యరాజ్ (జనరల్ ఫిజీషియేన్ ) లు 160 మందికి వైద్య పరీక్షలను చేశారు. కేన్సర్ స్క్రీనింగ్, ఇ. సి. జి. పరీక్షలు కూడా నిర్వహించారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి డా. యం. ఎస్. ఎల్. రాజు 40 మందికి కంటి పరీక్షలను చేసి 20 మందికి కంటి అపురేషన్లు అవసరమని గుర్తించారు. వారిని విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో వైద్య శిభిరాలను నిర్వహిస్తే వైస్సార్సీపీ పార్టీ తరుపున సహకరిస్తామని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి వైద్యులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, దాట్ల వెంకటేష్ రాజు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, కించు వెంకటలక్ష్మి, జుర్రా జాన్ బాబు, ఆద్య రమేష్, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు, అమినాబాద్ ఉపసర్పంచ్ చేదులూరి నాగబాబు, చేదులూరి అర్జుబాబు, ముంగారి నానిసురేష్, పోసిన అప్పారావు, కొప్పు రామకృష్ణ, మెడికవర్ మార్కెటింగ్ శివ, అభి, మురారి, నర్సులు నీరజ, ప్రియాంక, దిగల్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో కంటి వైద్యశిబిరం



రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాత వార్త జడ్డంగి పి. హెచ్. సి లో శుక్రవారం కంటి వైద్య శిభిరాన్ని డా. నాగార్జున పర్యవేక్షణలో నిర్వహించారు. 20 మందికి కంటి పరీక్షలను నిర్వహించి, ఐదుగురిని ఆపురేషన్ విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్లినట్లు కంటి వైద్య నిపుణులు ఎల్. వి. రమణ తెలిపారు. కంటిలో ఎక్కువగా శుక్ల సమస్యలు ఉన్నవారు వస్తున్నారని రమణ వెల్లడించారు. ఈకార్యక్రమంలో పి. హెచ్. సి డా. నాగార్జున, ఎల్. వి. రమణ, యం. పి. హెచ్. ఇ. ఓ , లక్ష్మణరావు, హెచ్. వి. రమణ, సుకుమార్, ఎ. ఎన్. యం. నూకరత్నం, సత్యవేణి, పాప, రమణమ్మ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఎదుగుదలపై శిక్షణ



రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాత వార్త రాజవొమ్మంగి మండల విద్యాధికారి కార్యాలయంలో శుక్రవారం రెండో రోజు పోషణ బి. పడాయి బి పై అంగన్ వాడీ వర్కర్స్ కు శిక్షణలో భాగంగా బరువు తక్కువగా పుట్టిన చిన్నారులను సాదారణ బరువుకు తీసుకొని రావడానికి చేయాల్సిన విధులపై సూపర్ వైజర్ అరుణలత శిక్షణలో వివరించారు. సమతుల్య ఆహారం ప్రాముఖ్యత తల్లులకు వివరించే పద్ధతులపై సూపర్ వైజర్లు అమ్మాజీ, అమ్మిరాజులు అవగాహన కల్పించారు. నవచేతన ఆధార్ శీల లో భాగంగా 6 నెలలు. నుండి 6 సం. వరకూ కూడా విద్యపై దృష్టి సారించేలా ఎలా చేయాలనే పద్ధతిపై సూపర్ వైజర్ నాగజయలక్ష్మి వివరించారు. శనివారంతో శిక్షణ పూర్తి అవుతుందని సూపర్ వైజర్ అరుణలత అన్నారు. . ఈకార్యక్రమంలో సి.డి.పి.ఓ ఎల్. దేవమణి, సూపర్ వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మాజీ, అమ్మిరాజు, యు. డి. సి సత్యకుమారి, జగన్, సోనీ, చక్రవేణి, 101 మంది వర్కర్స్ పాల్గొన్నారు.

## 25 తేదీ వరకూ గురుకుల ఐదో తరగతి ప్రవేశ గడువు..

### ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం



రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాత వార్త రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి ఈ నెల 25 తేదీ లోపు ఆన్ లైన్ లో ధరకాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుబ్రమ ణ్యం తెలియజేస్తున్నారు. అందరూ దరఖాస్తు చేసుకోవచ్చునని, రిజర్వేషన్ ప్రకారం సీట్లు భర్తీ జరుగుతుందని అన్నారు. విద్యార్థి ఆధార్ కార్డు తల్లి ఆధార్ కార్డు, విద్యార్థి ఫోటో విద్యార్థి సంతకం, ఆధార్ లింకు అయిన ఫోన్ నెంబరు, కులధ్రువపత్రం చదువుతున్న స్కూలు పేరు చదివిన మీడియం తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం ఈ వివరాలుతో ధరకాస్తుకు 7569151742 ఫోన్ నెంబర్ ను సంప్రదించవచ్చునని అన్నారు

## జి. కొత్తపల్లి తాగునీటి పథకం క్లోరినేషన్



**వార్త ప్రభావం**

రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాత వార్త " త్రాగునీటి పథకం పడిపోయేలా.. శుభ్రం చేయాలంటే భయం.. భయం" అంటూ వార్తలో 20 తేదీన వచ్చిన కదనానికి అధికారులు స్పందించారు. గురువారం వెంటనే సర్పంచ్ కొర్రాబు పద్మావతి , సచివాలయ కార్యదర్శి సుమ్మర్ల రాంబాబు పర్యవేక్షణ లో త్రాగునీటి పదకం క్లోరినేషన్ చేయించారు. త్రాగునీటి పథకం క్రింద భాగంలో మట్టిని వేయించారు. పథక మెట్లు భాగంలో ఏర్పడిన నాచును తొలగించారు. ఈపథకం ద్వారా 50 కుటుంబాలకు త్రాగునీరు 20 కొళాయిలు ద్వారా అందుతోంది. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, నీటిని పొదుపుగా వాడాలని కార్యదర్శి సుమ్మర్ల రాంబాబు అవగాహనను కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొర్రాబు పద్మావతి, కార్యదర్శి సుమ్మర్ల రాంబాబు, ఆశ వర్కర్ నూకరత్నం పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు.

### సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్.



చింతపల్లి మార్చి 21 ప్రభాతవార్త.

ఈనెల 24 ,25వ తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతును ఇస్తుందని సిఐటియుఅల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శుక్రవారం స్థానిక యూనియన్ బ్యాంక్, గ్రామీణ బ్యాంకు సిబ్బందికి సమ్మెకు మద్దతును తెలియజేస్తూ కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో ఖాళీలను భర్తీ చేయాలని టెంపరరీలను రెగ్యులర్ చేయాలని ద్వైపాక్షికి ఒప్పందాలకు తూట్లు పొడుస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలను ఉపసంహరించాలని కోరారు. యు ఎఫ్ . బి. యు .నాయకత్వంలో ఉద్యోగులు అధికారులు ఐక్యంగా చేస్తున్న ఈ సమ్మె పోరాటానికి సిఐటియు పూర్తిగా తెలుపుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో నియామకాలు చేపడితే బ్యాంకు ఉద్యోగులకు పని భారం తగ్గుతుందని తాత్కాలికంగా పనిచేసే ఉద్యోగులకు రెగ్యులర్ చేయగలిగే మిగతా ప్రభుత్వ రంగ సంస్థలకు తోడ్పడినవారు అవుతారన్నారు. ఈరోజు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఒక పెద్ద సమస్యగా ముందుకు వస్తుందన్నారు కీలక రంగాలతో సహా అన్నింటినీ ప్రైవేటుకరిస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించిందని మౌలిక రంగంలో ఉన్న రైల్వేలు ,రోడ్లు ,విమానాశ్రయాలు తదితర ప్రజల ఆస్తులను మొత్తం ప్రైవేటు పెట్టుబడిదారులకు తేలికగా ఇవ్వాలని నిర్ణయించారన్నారు. వీటిని ఎదుర్కొని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని కార్మిక హక్కులను నిలబెట్టుకోకపోతే మనకు భవిష్యత్తు ఉండదన్నారు. ప్రజలు తీవ్రంగా కూడా నష్టపోతారని అన్నారు. ఎవరికివారు తమ తమ రంగాలకే పరిమితమయ్యే రోజులు పోయాయని అందరూ ఐక్యతతో ప్రభుత్వాన్ని వెనక్కి పెట్టడమే మార్గమని ఈ ఈ బాటలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె ఒక మైలురాయి కావాలని ఐక కార్మిక ఉద్యమాల్లో కూడా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25 Glorious years

## సీతమ్మకు చేయిస్తే చింతాకుపతకానికి అరతులం వితరణ



లక్కవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త

మండలములోని రంగరాయపురం గ్రామంలో గల రామాలయం పునర్నిర్మాణం జరుగుతున్నా దృష్ట్యా తన వంతుగా సీతమ్మ తల్లి శతమానాలు నిమిత్తం ఇదే గ్రామానికి చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి గేదెల సీతారాం కుటుంబ సభ్యులు అరతులం బంగారాన్ని గ్రామ పెద్ద మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావుకి గ్రామస్తుల సమక్షంలో విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామంలో గల పురాతన రామాలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయాన్ని అందిస్తున్నారని అయితే గేదెల సీతారాం అందించిన సహాయం పెద్దది అని గ్రామస్తుల తరపున సీతారామునికి అభినందనలు తెలిపారు. పెద్ద మనస్సుతో చేసే సహాయం ఏదైనా ఎంతైనా పెద్దదిగానే చూడాలని భగవంతునికి ఇచ్చే విరాళం ఎంతో పుణ్యాన్ని ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగుతో భూమి సారవంతం

### జిల్లా వ్యవసాయ అధికారి రామారావు

గజపతినగరం, మార్చి 21 ప్రభాతవార్త :



నవధాన్యాలు సాగుతో భూమి సారవంతంగా తయారవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు అన్నారు. శుక్రవారం కొనిశ గ్రామంలో వరి పంటను జిల్లా వ్యవసాయాధికారి వి.టి. రామారావు, స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు కె..మహారాజన్, వ్యవసాయాధికారి సిహెచ్ ధనలక్ష్మి సందర్శించారు. రైతులతో రబి వరిపంట యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రామారావు మాట్లాడుతూ, ఖరీఫ్ వరి సాగుకు ముందు తప్పకుండ నవధాన్యాల సాగు చేయాలని సూచించారు. ఖరీఫ్, రబిలో వరిసాగు చేస్తున్నందున భూమి పోషకాలు కోల్పోవడం జరుగుతుందని, అందువల్ల ఆ పోషక భర్తీ కోసం నవధాన్యాలు తప్పకుండా సాగు చేయాలన్నారు. 45 రోజుల తర్వాత నేలను కలియదున్నాలని తెలిపారు. నవధాన్యాలలో వాడే జనుము, జీలుగ, పిల్లిపెసర, కూరగాయ విత్తనాలు, రాగి, జొన్న, అపరాల విత్తనాలు, ఆకుకూరల విత్తనాలు ఒక్కో రకమైన పంట ఒక రకమైన వేరు వ్యవస్థ కలిగి ఉండడమే కాకుండా నేలకు ఉపయోగపడు సూక్ష్మ జీవుల వృద్ధి జరుగుతుందని తెలిపారు. ఆ సూక్ష్మ జీవుల వలన నేలలో స్థూల, సూక్ష్మ పోషకాలు పెరుగుతాయన్నారు. తద్వారా ఆ తరువాత వేసే పంటకు అవసరమైన ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. కూరగాయలు ఆకు కూరలు విత్తనాల వల్ల అదనపు ఆదాయం కూడా సంపాదించవచ్చన్నారు. ఏడిఏ మహా రాజన్, వ్యవసాయ అధికారిని సిహెచ్ ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి, రైతులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలు వలన కంటి సంరక్షణ అత్యవసరం : నేత్ర వైద్యాధికారి నగేష్‌రెడ్డి

కురుపాం, మార్చి 21 ప్రభాతవార్త



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత వల్ల కంటికి నష్టం కలిగే అవకాశం ఉందనే కనుక కంటి సంరక్షణ అవసరమని కురుపాం నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూఈ ప్రపంచంలో జీవించే జీవ రాశులు అన్నింటికీ అత్యంత ముఖ్యమైన అవయవం కళ్లని, ఈ కళ్ల పనితీరును బట్టి జీవన విధానం ఉంటుంది. మానవ దేహంలో కళ్లే అత్యంత ప్రాధాన్యత కలిగినవన్నారు.అందుకే కళ్లను నిత్యం కాపాడుకోవడం మన బాధ్యత గుర్తుంచుకోవాలన్నారు.ఇప్పుడున్న వైద్య సదుపాయాలతో కంటిని కాపాడుకోవడం చాల తేలిక కావటం మన అదృష్టమన్నారు.కళ్లు నిత్యం తడిగా ఉంటాయి. కంటి నిండా నీరు ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే నేత్రాలు నిండు జలాశయము వంటిది. మనిషి నిర్లక్ష్యం కారణంగా కంటిలో తడి ఆరిపోయి చూపు పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల ఉష్ణోగ్రతలు పెరిగి వేడికి కన్ను పొడిబారి మనిషి దుష్ప్రవర్తన కారణంగా కంటి సమస్యలు ఏర్పడి చూపు కోల్పోయి అంధత్వానికి దారి తీస్తుందన్నారు. పొడిబారిన కన్ను లక్షణాలు వెలుతురులో కళ్లు స్పష్టంగా కనబడకుండా వుండడం, నిలువుగా ఉన్న వస్తువులు, వైర్లు, గీతలు వంగినట్టుగా కనిపించడం,కళ్లముందు వున్న ప్రదేశంలో చుక్కలుగా కనిపించడం, ఒకే వస్తువు రెండుగా కనిపించడం, దీపం గాని బల్బ్ గాని దాని చుట్టూ ఇంద్రధనుస్సు లాగా రంగులు కనిపించడం, కంప్యూటర్లు లో పనిచేస్తున్న వారికి తీవ్రంగా తలనొప్పి ,కళ్లు తిరగడం, దురద, మంట, నీరు కారడం మొదలగు లక్షణాలు వుంటే వెంటనే నేత్ర వైద్యులని సంప్రదించి తగు చికిత్స పొందుతూ కంటి చూపు కాపాడు కోవాలని కురుపాం అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. వేసవి కాలంలో ప్రయాణిస్తున్న వారు తప్పనిసరిగా కళ్ల జోళ్లు ధరించాలన్నారు. ప్రయాణంలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించాలన్నారు. కంప్యూటర్లు వద్ద గంటల కొద్దీ గడపరాదన్నారు. కంటి రెప్పలు ఎక్కువ సార్లు కొట్టుకొనే విధంగా ప్రయత్నించాలన్నారు. ముఖానికి చల్లని నీటితో కడుక్కొనే ప్రయత్నం చేయాలి. కంటికి దురదలు వచ్చే సమయంలో చేతితో నలపరాదన్నారు. ఈ వేసవి కాలంలో ప్రతీ ఒక్కరూ కళ్లపై అత్యంత శ్రద్ధ వహించి కంటికి ఎక్కువ వేడి తగలకుండా కళ్లజోళ్లు ధరించి చూపు కాపాడు కోవాలన్నారు. కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి సూచనలు చేశారు.



## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

శృంగవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త

ఎస్.కోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పిఒ ఉమా ఆధ్వర్యంలో మండలంలోని భవానీ నగర్ శ్రీగౌరీ విద్యాకేతన్ లో పోషక బీ పడాయి బీ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో పిఒ ఉమా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర పిల్లలకు అందించే పోషక ఆహార్ధలపై పలు సూచనలందించారు.ఈకార్యక్రమంలో కొట్టాం పిహెచ్ పరిధిలో కొట్టాం,పెధఖండేపల్లి సెక్టార్ లకు సంభందించి సూపర్ వైజర్లు సుమారు 40మంది అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణ మెరుగైన విద్య లక్ష్యం.

### ఐసిడిఎస్ పిఓ ఎం రాజేశ్వరి..

చీపురుపల్లి,మార్చి 21 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు మెరుగైన పోషణ సంరక్షణతో పాటు ఆట ఆధారిత విద్యా నైపుణ్యాలు పెంపొందింప చేయడమే పోషణ్ బి పడా యిబి శిక్షణ తరగతుల ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి ఐసిడిఎస్ పి ఓ, ఎం,రాజేశ్వరి అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండలం కర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 21 నుండి 24 వరకు జరగనున్న శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ప్రతి అంగన్వాడీ కార్యకర్త తమ కేంద్రాల ద్వారా తీవ్రమైన పోషణ లోపం గల పిల్లలను గుర్తించి వారి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండే కొరకు అవసరమైన సూచనలు సలహాలను అందజేయాలన్నారు. అదేవిధంగా చిన్న చిన్న ఆటపాటల ద్వారా పిల్లలకు అవసరమైన విద్యను అందజేయడమే శిక్షణ యొక్క ప్రధాన లక్ష్యమని ఆమె వివరించారు. ఈ శిక్షణా తరగతులలో చీపురుపల్లి మండలం నుండి 88 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనగా వారిని రెండు గ్రూపులుగా విభజించి శిక్షణను నిర్వహించారు. ఒక గ్రూపుకు ఫెసిలిటేటర్లుగా సూపర్వైజర్ జె. మంగమ్మ, కో ఫెసిలిటేటరుగా సూపర్వైజర్ ఎం నాగమణి శిక్షణ తరగతులు నిర్వహించారు. అదే విధముగా రెండవ గ్రూపు ఫెసిలిటీలుగా సూపర్వైజర్లు టి శ్రీదేవి జె లక్ష్మి వ్యవహరించగా మొదటిరోజు శిక్షణ తరగతులను పూర్తి చేశారు.

## రైల్వే లైన్ నిర్వాసితులను బలి చెయ్యొద్దు.. నిర్వాసితుల వేడుకోలు

గజపతినగరం, మార్చి 21 ప్రభాతవార్త



పెదమానాపురం 3వ రైల్వే లైన్ నిర్వాసితులను అధికారులు బలి చేయొద్దని నిర్వాసితుల కమిటీ నాయకులు, సిపిఎం జిల్లా నేత జి.శ్రీనివాస్, చిల్లా గోవింద్, బోర మహేష్, నగిరెడ్ల రాములు అన్నారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ముడువ రైల్వే లైన్ పనుల్లో భాగంగా ఇల్లులు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో అధికారులు రోజుకో మాట మాట్లాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటగా 14 ఇల్లులకు అరకొర డబ్బులు చెల్లించి ఇల్లులు కూల్చివేశారని. మలిదశలో 28 కుటుంబాల ఇల్లులు కూల్చివేతకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తాము అడ్డుకున్నామన్నారు. తొలి నిర్వాసితులు బలైనట్టే మేము బలి కాకూడదని పోరాటం చేస్తున్నామన్నారు. గత నెల ఫిబ్రవరి 7న మానాపురం గ్రామంలోనే ఇళ్ల స్థలాలకు భూమిసేకరించి ఇచ్చి మోలిక సదుపాయాలు కల్పిస్తామని దత్తిరాజేరు తాసిల్దార్ హామీ ఇచ్చారని, ఇప్పుడు తీరా మాట మారుస్తున్నారని అన్నారు. అలాగే ఫిబ్రవరి 9వ తేదీన పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు బాధితులను కలిసి ప్రభుత్వ హామీలను నెరవేరుస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. కొత్తగా ఇల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 27, 28 తేదీలలో మానాపురంలో నిరాహార దీక్షలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఏప్రిల్ 2వ తేదీన చలో తాసిల్దార్ ఆఫీస్ కార్యక్రమం చేపడతామని తెలిపారు.

## వాలంటీర్లకు మెటీరియల్ అందజేసిన ఎంపీడీవో

పాచిపెంట, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలో రాత్రి బడులు నిర్వహిస్తున్న ఉల్లాస్ పథకం వలనటీర్లకు పరీక్షకు సంబంధించిన మెటీరియల్‌ను ఎంపీడీవో బివిజె పాత్రో, వెలుగు సిసి పి రామకృష్ణ రావులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 29 పంచాయతీల్లో గల వివిధ గ్రామాల్లో మూడునెలలుగా నిర్వహిస్తున్న నిరక్షరాస్యులకు అక్షరాస్యులుగా తీర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాత్రి బడుల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈనెల 23న పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మండలంలో 1740 మంది నిరక్షరాస్యులను గుర్తించామని వారికి విద్యనభ్యసించేందుకు 174 మందిని ఆయా గ్రామాల్లో వాలంటీర్లను ఎంపిక చేశామని వారి ద్వారా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు అంగన్వాడి కార్యకర్తలు పర్యవేక్షిస్తూ ఉంటారని అన్నారు. పదిమంది నిరక్ష రాస్యులకు ఒక వాలంటీర్‌ను నియమించినట్లు తెలిపారు.

## అంగన్వాడీలకు పోషణ భీ పడాయి భీ రెండో రోజు ట్రైనింగ్

సాలూరు, మార్చి 21 ప్రభాతవార్త



సాలూరు పట్టణ గుమడాం రోడ్‌లో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్( వైటీసీ )లో ఐసీడిఎస్ ప్రోజెక్ట్ ఇన్‌చార్జ్ పీ ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు రెండో రోజు పోషణ భీ పడాయి భీ పై శిక్షణ నిర్వహించారు.శుక్రవారం ఉదయం అందులో భాగంగా చిన్నారుల విద్యా ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని అవగాహన కల్పించారు. పీఓ మాట్లాడుతు నాణ్యమైన బాల్య సంరక్షణ అలాగే విద్య పై జాతీయ విద్య విధానం ద్వారా 2030 నాటికి అభివృద్ధి సాధించడం ఈ పోషన భీ పడాయి భీ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. అంతేకాకండా ఈ శిక్షణ మూడు రోజులు ఉంటుందని తెలిపారు. సూపర్వై జర్లు టి రమణమ్మ, ఎస్ భారతి, జి తిరపమ్మ ఇంకా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు భూ ఆధార్ నమోదు త్వరితగతిన పూర్తి చేయించు కోవాలి

గరివిడి, మార్చి 21 ప్రభాతవార్త

రైతులు భూ ఆధార్ నమోదు త్వరితగతిన పూర్తి చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి వి.శైలజ సూచించారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు భూ ఆధార్ తప్పనిసరి ఆమె అన్నారు. ప్రతీ రైతు 12 అంకెలు భూ ఆధార్ నంబర్ పొందాలని పేర్కొన్నారు. మండలంలో ఇంతవరకు 7500 మంది రైతులు భూ ఆధార్ నమోదు చేసుకున్నారని తెలిపారు. మార్చి 31 లోపు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన గర్భాం సర్పంచ్

మెరకముడిదాం, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలోని గర్భాం మేజర్ పంచాయతీలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ గర్భాపు గాబ్రియేల్ శుక్రవారం పరిశీలించారు. గర్భాం కొత్తవీధిలో గల జిన్నాం కోనేరులో జరుగుతున్న చెరువు పనులను, గర్భాంలో జరుగుతున్న ఫారం పాండ్ పనులను పరిశీలించారు. రోజువారీ ఎంత వేతనం వస్తుంది, పనులు చేసిన ప్రాప్తికి ఇంతవరకు వేతనాలు అందాయా, లేదా అని వేతనదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాబ్రియేల్ మాట్లాడుతూ పనులు చేసే చోట వేతనదారులకు టెంట్, తాగునీరు, ప్రథమ చికితసన సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు. జాబ్ కార్డు ఉన్న వారే పనులకు హాజరు కావాలని ఆయన వేతనదారులకు సూచించారు. పనులు తీరు పట్ల సర్పంచ్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వేతనదారులకు ఫీల్డ్ అసిస్టెంట్ తాడ్డి అప్పలనాయుడు మస్తర్లు వేయడం జరిగింది.

## సిసి రోడ్ల నిర్మాణము : వైస్ ప్రెసిడెంట్ చింతల రామకృష్ణ

రామభద్రపురం, మార్చి 21 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం హెడక్వార్టర్‌లో వైస్‌ప్రెసిడెంట్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రెసిడెంట్ రవ్వ ఈశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో అన్ని వీధులలో అవసరమైన చోట 50 లక్షల రూపాయిలతో సిసి రోడ్లు, కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు, ఈ కాలువలు నిర్మాణం వాళ్ళ చెత్త చెదారం నిలువవని వీటి వలన ప్రజాలకు ఆరోగ్యం కలుగుతుంది అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రతి వీధులలో రోడ్లు కాలువలు నిర్మాణం ఇవి యోగ్యమైన పనులు అని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఆరు వారాలు ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలి

బలిజిపేట, మార్చి 21 ప్రభాతవార్త



ప్రజల కోరిన పనులు ఇవ్వాలి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం దగ్గర వ్యవసాయ సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కార్యదర్శి పీసా వెంకటస్వామి, నల్ల ఈశ్వరరావు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ పనులు లేక ఇతర రాష్ట్రాలకు జిల్లాలకు సుమారు 6000 మంది వలసలు పోయారు వలసలు నివారించాలంటే తక్షణమే ఉపాధి హామీ పనులు కల్పించాలి ఇప్పటివరకు ఆరు వారాలు చేసిన పనులకు బిల్లులు రాలేదు తక్షణమే బిల్లులు చెల్లించాలి ఫారం పండు పిస్ పండు ఇలాంటి పనులు కాకుండా ప్రజలు ఏ పనులు అడిగితే ఆ పనులు కల్పించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉదయం ఏడు నుండి 11 గంటల్లో వరకు ఒక్క పూట పనిచేయించాలి పని ప్రదేశంలో మోలిక వసతులు నీరు టెంట్లు మెడికల్ కిట్టు ఇలాంటి సౌకర్యాలు కల్పించాలి మెట్లు సమస్యలు పరిష్కారం చేయాలి అని అన్నారు ఈఓపిఆర్డి పుష్పరాజు గారికి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు ఆవు సాంబమూర్తి రైతు సంఘం నాయకులు బాదిలి జగన్నాథం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విశ్వేశ్వరరావు, శివరాం, లక్ష్మణ్ అసిరియా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మలమన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేపాడ మండల సమావేశం

వేపాడ, మార్చి 21 ప్రభాతవార్త

వేపాడ మండల సర్వసభ్యసమావేశం శనివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డి సత్యవంతుడు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అధికారులందరూ ఆయా శాఖల పూర్తి సమాచారంతో హాజరుకావాలని సూచించారు. అలాగే సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

## జనవరి వలసలో క్షయవ్యాధిపై అవగాహన

సాలూరు, మార్చి 21 ప్రభాతవార్త



సాలూరు మండలం జనవరి వలసలో శుక్రవారం సీడ్ కార్పొరేషన్ కార్మికులకు క్షయవ్యాధిపై టీబి సూపర్వైజర్ నరేష్ అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతు ఈవ్యాది ఎక్కువగా పొగ ఇంకా మద్యం తాగే వారిలో ఎక్కువ వచ్చే అవకాశం వుంటుందని అలాగే సరైన పోషకాహారం తీసుకోక పోవటం వల్లన షుగర్ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడు తున్నవారికి వస్తుందన్నారు. అంతేకాకుండా టిబి పేషెంట్‌తో సన్నిహితంగా వున్న వ్యక్తులకు ముందు గానే స్క్రీనింగ్ చేసి లక్షణాలు లేకపో తే టిబి ఇన్ఫెక్షన్ రాకున్నామందులు ఇవ్వడం జరుగు తుంద న్నారు. టీబి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరు మాసాలు ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు.అలాగే వ్యాది రాకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు టిబి వ్యాధి లక్షణాలను వివరించి అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం : డిఈఓ

లక్కవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త

జిల్లాలో 119 స్కూల్స్‌కి సంబంధించిన 23,765 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాస్తున్నారని ఈ పరీక్షల్ని పకడ్బందీగా నిర్వహస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు తెలిపారు శుక్రవారం ఎల్ కోటలో జడ్పీ హైస్కూల్ మోడల్ స్కూల్లో నిర్వహిస్తున్న పదోతరగతి పరీక్షలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా అయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు 9 మంది ఫ్లైయింగ్ స్కాడ్స్ ఒక స్టేట్ ఒబ్సెర్వర్ తనతో కలిపి 11 మంది ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్నారని అలాగే 36 మంది సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించామని తెలిపారు పరీక్షల్లో మాస్ కాపియింగ్‌కి తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఎల్ కోట రెండు కేంద్రాలలో 508 పరీక్షలు రాస్తున్నారని ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు ఇప్పటి వరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు

## జిల్లాలో నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేడు జిల్లాకు రానున్నారు. గంట్యాడలోని ఆయన నివాసం వద్ద ఉదయం ఎనిమిది గంటలకు ముఖ్య నాయకులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు అక్కడే 9 లక్షల 71 వేల 974 రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సంబంధీకులకు అందచేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తారు.

## పక్కా గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

గరుగుబిల్లి, మార్చి 21 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న పక్కా గృహాలను త్వరితగతిన పూర్తయ్యేలా గృహ నిర్మాణ శాఖాధికారులు చర్యలు చేపట్టాల్సి ఉందని పార్వతీపురం గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని కాలనీలో పక్కా గృహాల నిర్మాణాలను శుక్రవారం మండల గృహ నిర్మాణశాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రస్తుతం ఇంటి నిర్మాణాలు చేపడు తున్న లబ్దిదారులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమేశ్వరరావు తగు సూచనలు సలహాలను అందజే శారు. అనంతరం ఇంజనీర్ సోమేశ్వ రరావు మాట్లాడుతూ పెద్దూరు కాలనీలో నిర్మాణం చేపడుతున్న పక్కా గృహాలను నిర్దేశించిన సమ యంలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పక్కా గృహాలు నిర్మాణం చేపడుతున్న లబ్దిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని ఏ ఈ అఖిల్ నాయుడుకు సూచించారు. గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు ప్రభుత్వం అదనపు సహాయమును అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో గృహ నిర్మాణ శాఖ వర్కు ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావు వున్నారు.

## సమస్య పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం: సిపిఎం

మక్కువ మార్చి 21 ప్రభాతవార్త



మక్కువ మండలం శంబర గ్రామంలో 25 ఎకరాల డీ పట్టా భూములను పెత్తందారులు ఆక్రమించుకున్నారని వెంటనే ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. అలాగే తూరు మామిడి గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వ డిపట్టా భూములను పెత్తందారులు ఆక్రమించుకున్నారని రెవిన్యూ అధికారులు వెంటనే ఆ సమస్య పరిష్కారం చేసి పేదలకు ఆ భూములు పంపిణీ చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు హెచ్చరించారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహాసిల్దార్



దత్తిరాజేరు, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని పెదమానాపురం జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తాసిల్దార్ విజయభాస్కర్ శుక్రవారం పరిశీలించారు పరీక్షలు రాసిన విద్యార్థి విద్యార్థులకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించి అందుబాటులో ఉంచాలన్నారు పిల్లలు పరీక్షలు రాసేటప్పుడు ఒత్తిడికి గురు కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా ఇన్విజిలేటర్లు సహకరించాలని తెలిపారు ఆయన వెంట వీఆర్వో కార్తికేయ పాల్గొన్నారు.

## ఇఫ్కో జాతీయ డైరెక్టర్‌గా మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు ఎన్నిక

నెల్లిమర్ల, మార్చి 21 ప్రభాతవార్త



ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) సంస్థ జాతీయ డైరెక్టర్‌గా ఏపి మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఎన్నికయ్యారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ అనుబంధ సంస్థల ముఖ్యమైన వారికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్‌గా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు రెండు రోజుల క్రితం డైరెక్టర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో బంగార్రాజు ఇఫ్కో డైరెక్టర్‌గా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించినట్లు మార్కెటింగ్ శాఖ వర్గాలు తెలిపాయి. ఇఫ్కో ద్వారా దేశంలోని రైతులకు ఎరువుల తయారీ, పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు సంబంధించి విత్తనాలు సరఫరా మొదలుకుని ఎరువులు, వ్యవసాయ యాంత్రిక విధానం అవలంబించే విధంగా నేరుగా క్షేత్ర స్థాయి పొలంలోనికి వ్యవసాయ సంబంధిత శాఖ అధికారులును పంపించి నిరంతర పర్యవేక్షణలో ప్రభుత్వం తనదైన శైలిలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఇఫ్కో డైరెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి మెరుగైన విధంగా ఎరువుల సరఫరాలో ప్రధాన పాత్ర పోషిస్తారని ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## ఐదోతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

లక్కవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త

మండలములోని జమ్మదేవి పేట కేంద్రంగా నిర్వహిస్తున్నా మహాత్మా జ్యోతిబా పూలె బిసి బాలికల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరకాస్తు చేసుకునే తేదీ మార్చి 25 తేదీ వరకు ప్రభుత్వము పొడిగించింది అని పాఠశాల ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో గురువారం విలేకర్లకు తెలిపారు 80 ఖాళీలకు గాను ధరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అయన తెలిపారు ఆన్ లైన్ లో దరకాస్తు చేసుకోవాలని ఎంపిక చేసిన జిల్లాలో ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో ఏప్రిల్ 27 వ తేదిన పరీక్షను విద్యార్థి నీలకు నిర్వహిస్తారన్నారు

## సస్యరక్షణతో జీడి తోటకు లాభాలు..

### ఉద్యానవన శాఖ అధికారి సిహెచ్ చంద్రశేఖర్..

చీపురుపల్లి, మార్చి 21 ప్రభాతవార్త



ఉద్యాన శాఖ అధికారుల సూచనలు సలహాల మేరకు జీడి తోటల రైతులు సస్యరక్షణ మందులను వాడడం ద్వారా మెరుగైన ఫలితాలను పొందగలరని చీపురుపల్లి ఉద్యానవన శాఖ అధికారి సిహెచ్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం చీపురుపల్లి మండలం పెదనడపల్లి, చిన్న నడిపల్లి, బిపి వరకట్టు, ప్రాంతాలలో జీడి తోటలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. జీడి గింజ పెరిగే దశలో కొన్నిచోట్ల ఉండగా పూత దశలో మరికొన్ని చోట్ల జీడి తోటలు ఉన్నాయన్నారు. జీడిగింజలు పెరిగే దశలో ఉన్న సమయంలో పోషకాలు రసాయనాలు ద్వారా తోటల పైన పిచికారి చేయాలన్నారు. లాంబ సాయి హాలో 3 అని ముందును దీవిస్తాన్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించగలరు అన్నారు. పశు కట్టాలను చెట్టులో మొదలు వద్ద వేయడం వల్ల కూడా జీడిపంటకు పోషణ లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. నీటి వసతి తక్కువగా ఉన్న రైతులు 19 19 19 మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా పోతదశలో ఉన్నప్పుడు కూడా టీ దోమ తామర పురుగు ఇతర శిలీంద్రాలను రక్షణ కొరకు అధికారులు సూచించిన మందులను జీడి తోటలపై పిచికారి చేయాలన్నారు. జీడిగింజ సెట్టింగ్ అయిన తర్వాత ఇమిడీలో పీరియడ్ మందును లీటర్ నీటిలో కలిపి రెండు గ్రాముల బోరను ఐదు గ్రాముల లెటర్ నీటిలో కలిపి తోటల పైన పిచికారి చేయడం ద్వారా జీడి రైతులు లాభాలను పొందగలరు. జీడి తోటల సంరక్షణ కోసం సమీపంలో గల అధికారులను సంప్రదించి రైతులు తగు సూచనలు సలహాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు.

శ్రీకాకుళం వార్త



# ఖరీదైన స్థలం... కబ్జాకు యత్నం..?

## -న్యాయపోరాటం చేస్తా : బాధితుడు వెంకటరమణ



ఆముదాలవలస, మార్చి 21 ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణం నడిబొడ్డులోని ఖరీదైన స్థలంలోని పాత కట్టడాన్ని దౌర్జన్యంగా తొలగిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థల యజమాని పుల్లేటికుర్తి వెంకటరమణ పోలీసులను ఆశ్రయించి తవ్వకాలను నిలిపి వేయించారు. ఖరీదైన స్థలాలపై కొంత మంది నకిలీ డాక్యుమెంట్లును సృష్టించి స్థలాన్ని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. జనవరి 19వ తేదీన తన స్థలం పైకి జెసిబితో వచ్చి నన్ను బెదిరించి అక్కడ ఉన్న మిద్దెను కూలగొట్టారని జిల్లా పోలీసు అధికారుల చొరవతో సమస్య సద్దుమణిగిందని బాధితుడు తెలిపారు. తిరిగి శుక్రవారం జెసిబి ట్రాక్టర్లతో అక్కడ ఉన్న మట్టిని తొలగిస్తున్న సందర్భంలో వెంకటరమణ అడ్డుకున్నారు. ఆముదాలవలస పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను సంబంధిత పత్రాలతో పోలీసుల సమక్షంలో పరిశీలన చేశారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన పత్రాలను వెంకటరమణ పొందుపరిచారు. మట్టి తరలింపును అడ్డుకున్న సందర్భంలో ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. తన పేరున రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను అందుకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్లును వెంకటరమణ పోలీస్ రెవెన్యూ అధికారుల వద్ద పొందుపరిచారు. సర్వేయర్ గోవిందరావు తన సిబ్బందితో వచ్చి ఆ స్థలానికి కొలతలు వేశారు. ఈసీ ఎవరి పేరున వస్తున్నదో దాని ప్రకారం డాక్యుమెంట్ అందిస్తామని పోలీసులకు వివరించి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా సర్వే నెంబర్ 135లో 40 పొడవు 20 వెడల్పు ఉన్న 88.8 8లో పుల్లెట్టికుర్తి వెంకటరమణ పేరున రిజిస్టర్ డాక్యుమెంట్ ఉన్నాయి. పొడుగు సురేష్‌కుమార్‌కు ఎటువంటి వారసత్వ హక్కు లేనప్పటికీ బొడ్డుపల్లిపేటకు చెందిన వ్యక్తి దౌర్జన్యం చేస్తూ రాత్రి సమయాలలో జెసిబిలను దించి కూల గొడుతున్నాడని ఆరోపించారు. ఆ స్థలం నుంచి తాను తప్పుకోకుంటే హతమారుస్తానని బెదిరిస్తున్నారని వెంకటరమణ ఆరోపించారు. తనకున్న అన్ని వనరులను పెట్టుబడిగా పెట్టి ఆ స్థలాన్ని కొనుగోలు చేశానని దీనిపై న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు.

# ఎఫ్‌పిఓల వ్యాపారాభివృద్ధి ప్రణాళికలపై బిఓడిలకు శిక్షణ

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మహసింగి వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అడవితల్లి (బొడ్డగూడ-భామిని), ఆదివాసీ రైతు ప్రగతి (అడ్డంగి-కొత్తూరు మండలం), గిరి వికాసం (ఇప్పగూడ-సీతంపేట మండలం), చైతన్య పరస్పర సహకార సంఘం ఎఫ్‌పిఓ (కొత్త బాలేరు- ఎల్‌ఎన్‌పేట), ఆదివాసీ వికాసం (కొండూరు-హిరమండలం)ల పాలకవర్గం సభ్యులతో వ్యాపారాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. రిసోర్స్ పర్సన్ దాసునాయుడు, ప్రవీణ్ (ఐటిసి)లు మాట్లాడుతూ రైతు ఉత్పత్తి సంఘాలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ల్యాండ్‌కి మాత్రమే సర్టిఫికేషన్ చేస్తారన్నారు. పంటలకు, పంటలు రకాలకు సర్టిఫికేట్ ఇవ్వరని తెలియజేశారు. అలాగే సేంద్రీయ పద్ధతులలో పంటలు ఆహారంగా తీసుకోవడానికి కోవిడ్ వచ్చినప్పటి నుంచి ఇండియాలో డిమాండ్ పెరుగుతుందని తెలిపారన్నారు. ఎఫ్‌పిఓ పాయింట్ పర్సన్ ఎస్.ఆనందరావు మాట్లాడుతూ ఆదివాసీలు పండించే ప్రధానమైన పంటలు జీడి, ఫైనాపిల్, చింతపండు, చీపురు, పసుపు పంటలపై మార్కెటింగ్ చేయాలన్నారు. ఆ తర్వాత వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ సంజీవరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బిజినెస్ టర్నోవర్ చేయాలన్నారు. మన ఉత్పత్తులకు డిమాండ్ రావాలంటే గ్రామాల్లో బిజినెస్ జరగాలన్నారు. ఆర్గానిక్ సర్టిఫికేట్ ప్రతి రైతు ఉత్పత్తి సంఘాల నుంచి ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. శిక్షణ అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంఘం అభివృద్ధి కొరకు ప్రణాళిక సిద్ధం చేసి వ్యాపార లావాదేవీలు నిర్వహించుకుంటామని వారంతా తెలియజేశారు.

# ముక్కుపాలవలసలో ఉచిత ఆరోగ్యశిబిరం

రణస్థలం మార్చి 21ప్రభాతవార్త



డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, నైస్ ఫౌండేషన్ అధ్వర్యంలో జెమ్స్ హాస్పటల్ సహకారంతో మండలంలోని పైడిభీమవరం పంచాయతీ పరిధిలో గల దేవునిపాలవలస, ముక్కుపాలవలస గ్రామాల్లో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరంలో వివిధ రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ నుండి వాలంటీర్లు, నైస్ ఫౌండేషన్ నుంచి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, జెమ్స్ హాస్పటల్ వైద్యులు, కార్మికులు, రోగులు పాల్గొన్నారు.రెండు రోజుల పాటు ఉచిత ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, నైస్ ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప ఎన్నికలకు సమాయత్తం కావాలి



రేగిడి, మార్చి 21 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు బూత్ లెవల్ అధికారులు సమాయత్తం కావాలని స్థానిక తహశీల్దార్ చిన్నారావు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో తహశీల్దార్ శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ దేవుదల ఎంపీటీసీ, కొండవలస సర్పంచ్, అలాగే పారంపేట, వన్నాళి, కందిస గ్రామాలతో పాటు మరో 7 గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు ఉప ఎన్నికలకు జాబితాలు సిద్ధం చేయాలని బూత్ లెవల్ అధికారులు ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. బాధ్యతారాహిత్యంగా పని చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేగవంతమైన జీవన శైలికి ఆవిష్కరణలు

టెక్కలి, మార్చి 21 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, నేడు దాని ప్రసిద్ధ గెలాక్సీ ఎఫ్ సిరీస్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ, గెలాక్సీ ఎఫ్ 16 5జీని విడుదల చేసినట్లు వెల్లడించింది. గెలాక్సీ ఎఫ్ 16 5జీ అద్భుతమైన ఎస్ ఆమో ఎల్‌ఈ డీ డిస్‌ప్లే 50 ఎంపీ ట్రిపుల్ కెమెరా, ఆరు తరాల ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్‌లు ఆరు సంవత్సరాల భద్రతా నవీకరణల వంటి ఆహ్లాదకరమైన ఈ విభాగంలో అత్యుత్తమ ఫీచర్‌లను అందిస్తూ గెలాక్సీ ఎఫ్ 16 5జీ గెలాక్సీ ఎఫ్ సిరీస్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. గెలాక్సీ ఎఫ్ 16 5జీ ఆవిష్కరణ, అర్ధవంతమైన ఆవిష్కరణల పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది.

# మున్సిపాలిటీ పరిధిలో శాశ్వత త్రాగునీటి సమస్యకు పరిష్కారం

శ్రీకాకుళం, మార్చి 21 ప్రభాతవార్త



2002 నుంచి మున్సిపాలిటీ ఏర్పాటు తర్వాత నేటి వరకు త్రాగునీటికి ఎప్పటికీ సమస్యగానే మిగిలి పోయింది. గత 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబునాయుడు ఆనాడే పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో శాశ్వత త్రాగునీటికి పరిష్కారం కొరకు కంకణం కట్టారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత స్థానిక మాజీ మంత్రి మున్సిపాలిటీకి శాశ్వత త్రాగునీటికి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి ప్రజలకుమోసం చేశారు. 2024 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష కృషితో రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌తో స్వయంగా మాట్లాడి ఉద్దానం ప్రాజెక్టు ద్వారా 5 ఎంఎల్‌డి నీటిని మున్సిపాలిటీకి త్రాగునీరు సరఫరా చేయాలని కోరడం జరిగింది. ఈ విషయంలో స్పందించిన ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అధికారిక ఉత్తర్వులు సంబంధిత శాఖ ద్వారా జారీ చేయడం జరిగింది. దీంతో దశాబ్దాల నాటి నీటి కష్టాలు తీర్చడానికి ఎమ్మెల్యే శిరీష మే నెల నాటికే పూర్తిస్థాయి నీటి సరఫరా చేయాలని సంకల్పించి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి తగు ప్రతిపాదనలతో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ద్వారా సాధించడం జరిగింది. దీనిపై మున్సిపాలిటీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టెన్త్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డీఎస్పీ

వీరఘట్టం, మార్చి 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను శుక్రవారం పాలకొండ డీఎస్పీ ఎం.రాంబాబు పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. పరీక్ష కేంద్రాల బయట ఆకతాయిలు లేకుండా గట్టి బందోబస్తును నిర్వహించాలని ఎస్సై కళాధర్‌ను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి వెళ్లేటప్పుడు ఒక్క విద్యార్థులు మాత్రమే లోనికి వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల కేంద్రాల్లో ఎటువంటి సమస్య తలెత్తే అవకాశం ఉండదని ఆయన అన్నారు.

# కార్యకర్తల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకున్న లోతుగెడ్డ



కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త

స్థానిక నేత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు స్వగృహం వద్ద శుక్రవారం ఆయన అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తులసీ వరప్రసాదరావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా బాణాసంచా పేల్చుతూ జరుపుకున్నారు. ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేయించి కేక్‌ను తినిపించి ఆయనపై వారికున్న ప్రేమ, అభిమానాన్ని చాటుకున్నారు. కేక్ కటింగ్ అనంతరం లోతుగెడ్డ అభిమానులు తులసివరప్రసాద్ నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పలువురు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే షిరిడిసాయి మందిరంలో లోతుగెడ్డ పేరు మీద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు కార్యకర్తల నాయకుడని, ఇలాంటి నాయకుడు దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లక్ష్మీనారాయణ (తాతబాబు), కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, కొయిలాపు సంజీవరావు, చల్ల ధర్మారావు, సర్పంచ్‌లు కొయిలాపు శ్రీనివాసరావు, పుచ్చ అప్పారావు, సీపాన అశోక్‌కుమార్, శంభాన ఉదయ్‌కుమార్‌లతో పాటు పలువురు నేతలు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

సీతంపేట, మార్చి 21 ప్రభాతవార్త



సీతంపేట మండలం సిలగాం దారి మళ్లీ సమీపంలో శుక్రవారం ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు తగిలాయి. వీరిలో గణపతి అనే వ్యక్తికి తలకు బలమైన గాయం తగలడంతో మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.

# 29న సీతంపేట ఐటీడీఏ ఎదుట ధర్నా



సీతంపేట, మార్చి 21 ప్రభాతవార్త

గిరిజనులు సేకరిస్తున్న జీడికి మద్ధతు ధర ప్రకటించాలని సీతంపేటలో అర్ధాంతరంగా నిలిచి పోయిన వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న ఐటీడీఏ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆదివాసి గిరిజన సంఘం, రైతు సంఘం పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శుక్రవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో పోస్టర్ కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు, జె.శ్రీరాములు, మండల అధ్యక్షులు ఎ.గంగాధర్, ఎం.కాంతారావు, పి.సాంబయ్య, బి.నీలయ్య పాల్గొన్నారు.

# కేంద్రాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయండి

వీరఘట్టం, మార్చి 21 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ, సీడీపీఓ బి.సిమ్మాలమ్మలు అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల్లోపు ప్రీస్కూల్ పిల్లలు ప్రతిరోజు సక్రమంగా కేంద్రానికి వచ్చే విధంగా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాలను వారికి సరైన మార్గంలో అందించే విధంగా చొరవ చూపాలన్నారు. ఎవరు కూడా ఎటువంటి తప్పిదాలకు పోకుండా కేంద్రాలు సక్రమమైన మార్గంలో నడిపించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఆహ్లాదకరంగా ఉండాలని అలాగే కేంద్రాల నిర్వహణలో వీరఘట్టం మండలం జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఇందుకు మీరంతా కృషి చేయాలని వారు అన్నారు. గర్భవతులు, బాలింతలకు తరచూ వారిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జ్ఞానమ్మ, రాజేశ్వరి 90 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఆముదాలవలస, మార్చి 21 ప్రభాతవార్త

రహదారుల నిర్మాణాలతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గీత అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ 12వ వార్డు లక్ష్మీనగర్ వీధిలో 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.16 లక్షల నిధులతో రహదారి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు, మురుగు కాలువ నిర్మాణాల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గత వైకాపా పాలనలో మున్సిపాలిటీకు ఒక్క రోడ్డు కూడా వేయలేదని అన్నారు. టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే అన్ని వార్డులకు మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారంతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ జాన్సన్, టీడీపీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, సంపదరావు మురళి, బోయిన బాలకృష్ణ, పొట్నూరు శివకుమార్, జి.డి.ప్రసాదరావు, అత్తులూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాకు 54 మంది హాజరు

సీతంపేట, మార్చి 21 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిచారు. సీతంపేట వైటీసీలో నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు 54 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 35 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారు సోమవారానికి కంపెనీలో జాయిన్ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ వెంకటరమణ, కంపెనీల హెచ్‌ఆర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ బలోపేతం కోసమే శిక్షణా తరగతులు : ఐసిడిఎస్ పీఓ అనురాధ

ఆముదాలవలస, మార్చి 21 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో అందిస్తున్న విద్య వలన చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దని ఐసిడిఎస్ పీఓ అనురాధ తెలిపారు. ఆముదాల వలస ప్రాజెక్టు కార్యాలయంలో కార్యకర్తలకు శుక్రవారం రెండోరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ బి శిక్షణతో కార్యకర్తలకు మెరుగైన మెలకువలు నేర్పించడం జరుగుతుందన్నారు. పోషకాహారంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ పోసక్ ట్రాక్ యాప్‌లో ఫేస్ ఎన్‌రోల్‌మెంట్ నమోదు చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. యాప్ ఆధారంగానే లబ్ధిదారుల సంఖ్యను గుర్తించడం జరుగుతుందన్నారు. కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు సక్రమంగా సేవలు అందించాలన్నారు. సూపర్‌వైజర్లు లక్ష్మీభాయి, లీలారాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకొండలో ఈ నెల 25న సంకల్ప్ మెగా జాబ్‌మేళా

వీరఘట్టం, మార్చి 21 ప్రభాతవార్త

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన పాలకొండలో సంకల్ప్ మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి కల్పనలో భాగంగా పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువుకుని 18 ఏళ్లు నిండి 29ఏళ్లలోపు వయసు గల నిరుద్యోగ యువతి యువకులు ఈ మేళాకు హాజరు కావచ్చని అన్నారు. మార్చి 25వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి పాలకొండలో శ్రీసత్యసాయి డిగ్రీ కాలేజీలో సంకల్ప్ మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 15 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీల్లోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. కావున ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను ఆన్‌లైన్లఓ తప్పనిసరిగా నమోదు చేసుకుని రిఫరెన్స్ నెంబరుతో పాటు బయోడేటా, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 6301275511, 7993795796 సెల్ నెంబర్లుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

# సూర్య ఘర్ పథకంపై దృష్టి సారించాలి

నరసన్నపేట, మార్చి 21 ప్రభాతవార్త



పీఎం సూర్య ఘర్ పథకానికి రుణాలు అందించడంలో బ్యాంకర్లు సహకరించాలని ఎల్‌డిఎం బ్యాంక్ మేనేజర్ సూర్యకిరణ్ తెలిపారు. గురువారం నరసన్నపేట వెలుగు కార్యాలయంలో జీఎంఎల్‌బి సమావేశాన్ని బ్యాంకర్స్ వెలుగు సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దీన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు.

# తల్లికి వందనం ఎప్పుడు ఇస్తారు?

## మండల సమావేశంలో సభ్యుల నిలదీత

ఇచ్ఛాపురం, మార్చి 21 ప్రభాతవార్త



తల్లికి వందనం పథకం ఎప్పుడు ఇస్తారంటూ వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి ఎంఈఓ కె.అప్పారావు ను ప్రశ్నించారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. గతంలో ప్రకటించిన 'నీకు 15వేలు, నీకు 15వేలు' ఎప్పటి నుంచి ఇస్తారో నిలదీశారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వమే విడుదల చేస్తుందని తాను జవాబుదారి కాదని అన్నారు. ఈదుపురం సర్పంచ్ నర్తు ప్రసాద్ మాట్లాడుతూ సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈదుపురంలో ఇచ్చిన హామీలకే దిక్కు లేదని చెప్పడంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు పథకాలు అందజేయవద్దని చెప్పడంతో పథకం అందరికీ వర్తించేలా లేదని అన్నారు. మండపల్లి ఎంపీటీసీ కాళ్ల గోపి మాట్లాడుతూ దశలవారీగా కాకుండా సూపర్‌సిక్స్ పథకాలు తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని చెప్పారు. అధికారులకు ఎన్నిసార్లు సమస్యలు చెప్పినా పట్టించుకోవడం లేదని ఎంపీపీ సైతం అధికారుల చేత పని చేయించలేకపోతున్నారని, ఎంపీపీ మరియు అధికారుల తీరును నిరసిస్తూ కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి సభనుంచి వాకౌట్ చేశారు. హాస్టళ్లు తనిఖీ చేయాలని కొళిగాం సర్పంచ్ సంతోష్ మండలో కోరారు. కొళిగాం ఎస్సీ వీధిలో రోడ్లు, కాలువలు నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి తీర్మానాలు పంపడం లేదని ఎంపీడీఓ రామారావుకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఉపాధిహామీ పథకంలో వేసిన వెండర్ వ్యవస్థ సిమెంట్ రోడ్లు నాణ్యత లేవని కారంగి మోహనరావు ప్రశ్నించారు. గ్రోయిన్ల పరిస్థితి ఏమిటని ఇరిగేషన్ ఏఈ పాణిగ్రాహిని సర్పంచ్ కారంగి త్రినాధ్ ప్రశ్నించారు. ఉద్యానవన పథకాలు రాయితీపై అందిస్తున్నట్లు ఉద్యానవన శాఖ అధికారి పోలాకి మాధవిలత సభలో వివరించారు. విద్యుత్‌శాఖ పనితీరుపై సభ్యులు ధ్వజమెత్తారు. పీఎం కిసాన్ అడంగళ్ లేని వారికి రావడం లేదని వ్యవసాయాధికారి భార్గవిని సర్పంచ్ కారంగి త్రినాధ్ ప్రశ్నించారు. రైతు భరోసా పథకానికి జిరాక్స్‌లు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగడమే సరిపోతుందని ఎంపీటీసీ పిట్ట హేమలత అన్నారు. డొంకూరులో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని జలజీవన్ మిషన్ నీరు వృధా అవుతుందని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి చెప్పారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని కోరారు. డొంకూరు ఈదుపురం ఆర్‌అండ్‌బి రోడ్డు అసంపూర్తిగా వదిలేయడంపై ప్రశ్నించగా కాంట్రాక్టర్ బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో పనులు నిలిచిపోయాయని చెప్పారు. సభ్యులకు గౌరవ వేతనాలు అందడం లేదని అరకభద్ర ఎంపీటీసా సాడి కాంచన ప్రశ్నించగా 5లక్షల రూపాయల నిధులు విడుదలయ్యాయని త్వరలోనే సభ్యుల ఖాతాలో జమ చేస్తారని చెప్పారు. ఈదుపురం పశువైద్యాధికారి ఏడాదిగా ఎవరో తాను చూడలేదని కనీసం ఫోటో అయినా చూపించాలని సర్పంచ్ నర్తు వరప్రసాద్ ప్రశ్నించారు. సమావేశంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ,పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న బీరు సీసాలు సీజ్

ఇచ్ఛాపురం, మార్చి 21 ప్రభాతవార్త



కవిటి మండలం కొజ్జిరియా వద్ద జరిగిన దాడుల్లో 20 ఒరిస్సా బీరు సీసాలను కారులో తరలిస్తుండగా మామిడి విజయ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి బీర్లును, కారును సీజ్ చేసి అరెస్ట్ చేసినట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. ఎస్సై రమణారావు, సిబ్బంది లక్ష్మణరావు, యోగేశ్వరరావులను అభినందించారు.



# చోరీకి గురైన లారీ

ఇచ్ఛాపురం, మార్చి 21 ప్రభాతవార్త

స్థానిక పాత పెట్రోల్ బంక్ వద్ద పార్కింగ్ చేసిన లారీ చోరీకి గురైంది. దానంపేటకు చెందిన పైల వాసు లారీని దొంగిలించినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రేరణ మిత్రపై అవగాహన సదస్సు

సోంపేట, మార్చి 21 ప్రభాతవార్త



సంస్కారభారతి డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం ప్రేరణ యాప్‌తో డిగ్రీస్థాయి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగవుతాయని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ (బీసీడీఈ) కోఆర్డినేటర్ ఆచార్య అజయ్‌కుమార్ చెప్పారు. సంస్కారభారతి డిగ్రీ కళాశాల సోంపేట బీసీడీఈ ఆధ్వర్యంలో ప్రేరణ మిత్రపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బొడ్డ శ్రీరామ్మూర్తి అధ్యక్షత వహించారు. శిక్షణ ఫౌండేషన్ (బెంగుళూరు)కు చెందిన అప్పారావు, కళాశాల చైర్మన్ వై.దేవరాజు, ఏఓవి పాపారావు, కళాశాల బీసీడీఈ సమన్వయకర్త ఎం.శరత్‌బాబు, 132 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

# పోర్టు రోడ్డు నిర్మాణంతో రైతులకు తీవ్ర నష్టం

సంతబొమ్మాళి, మార్చి 21 ప్రభాతవార్త



మూలపేట పోర్టుకు టెక్కలి నుంచి వేస్తున్న రోడ్డును విష్ణుచక్రం గ్రామానికి ఎదురుగా తంపరను పూర్తిగా మూసివేసి కల్వర్ట్ నిర్మించారు. దీని వలన రానున్న ఖరీఫ్‌కు సుమారు 6వేల ఎకరాలకు నారు పోసుకునే వీలుండదు. తీవ్రంగా నష్టం జరుగు తుంది. ఈ విషయంపై కాకరపల్లి సర్పంచ్ పల్లి జోగారావు, రైతు ప్రతినిధి హన్నురావ్ మరికొంత మంది సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడి పోర్ట్ ఉద్యోగస్తులను సాంకేతిక పరిస్థితి తెల్పడం జరిగింది. ఈ విషయమై రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో కలిసి వివరించారు. ఈ మేరకు అక్కడికక్కడే పోర్టు అధికారులతో మాట్లాడారు. శనివారం ఉదయం పది గంటలకు కల్వర్ట్ నిర్మాణం జరిగిన చోటుకు పోర్టు అధికారులు వస్తారు, రైతులు కూడా హాజరై నష్ట నివారణకు చర్యలు కోసం చర్చలకు రావాలన్నారు.



జలుమూరు మండలంలోని కొండ పాలవలస ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు. ఆయన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి వంటకాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభాతవార్త-జలుమూరు

22- 3 pg9 CHELI.qxd:22- 3 pg9 CHELI.qxd 1/1/02 7:59 AM Page 1



# భూటానీస్ సంప్రదాయంలో తెలుగు మహిళలు

ప్రతి దేశానికి ప్రత్యేక ధార్మిక సాంస్కృతిక సాంప్రదాయం ఉంటుంది. అట్టి సంప్రదాయమే వారి విశిష్టతకు గుర్తింపుగా నిలుస్తుంది. గత నాల్గు రోజుల నుంచి తెలుగు భారతీయులు భూటాన్ దేశ పర్యటనలో ఉన్నారు. ఇక్కడి మహిళలు ధరించే వస్త్రధారణ చాలా అద్భుతంగా ఉంది. డ్రెస్ లోని పైన ఉండే టాప్ ను "టేగో", హాండ్స్ కప్స్ "ఓంజు", ప్యాంట్ ను "కీరా" ఇవన్నీ కల్సి మొత్తం "కీరా డ్రెస్" అంటారు.



పురుషులు ధరించే దానిని "ఘో" అంటారు. అయితే ఇక్కడి పౌరులు ఎలాంటి డ్రెస్ వేయల్లో వాళ్ళ గురువు జాబ్ డ్రంగ్ జేవాంగ్ నాంగ్గెల్ గారు నిర్దేశించిన విషయం తెలుసుకున్నాం. ఈ డ్రెస్ అప్‌లో యూనిఫర్మిటీ /యూనిటీ ఉంది. దేశ ఉన్నత రాజుతో పాటు సామాన్య వ్యక్తిల మధ్య ఒకే రకమైన క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తుంది. తమస్వయం డ్రెస్ పట్ల వారికి అంగార్భటాలు అసల్కే లేవు. అయితే బుధవారం ఉదయం "పారో సిటీ"లో తెలుగు మహిళలు భూటాన్ స్త్రీల అద్భుతమైన "కీరా దుస్తుల"ను ధరించి భూటాన్ మహిళల వలే లీనమైయ్యారు. కీరా డ్రెస్ ధరించిన వారిలో డి.సుధాదేవి, మద్దెల శాలిని, అరుణ పరందాములు, భాగ్యశ్రీ, డి.శాంతమ్మ, బి. రేణుకా, గైడ్ కుమారి తాశీ వాంగ్మో, ప్రభాషిని, జి.అనిత, శ్రీమతి కాంబ్లే, మమత మాలజీ తదితర్లు ఉన్నారు. రోజంతా సిటీలోని రివర్ లెక్ (నది పరివాహం), నేషనల్ మ్యూజియం ఆఫ్ భూటాన్, రెన్ పుంగ్ డజాంగ్ ఫోర్ట్ (పురాతన రాజుల గృహం, పరిపాలన విభాగం) అయితే ప్రస్తుతం ఈ పోర్టును ప్రభుత్వం నూతన యువ బౌద్ధ భిక్షువుల శిక్షణ కేంద్రంగా ఉపయోగంలో ఉంచినట్లు నిర్వాహకులు తెల్పారు. ఇట్టి ప్రాంతాలను తమ బి.ఎస్.ఐ కార్యకర్తలు ఉత్సాహంగా సందర్శించారు. □

# మహిళా వ్యోమగాముల సమస్యలు ఎలా ?



**నెలసరి సమయంలో, వారు బయట అడుగు వేయడానికి అసౌకర్యంగా భావిస్తారు. చాలా మంది మహిళలు. అందుకే ఈ సమయంలో దూర ప్రయాణాలు, బంధువుల ఇళ్లకు వెళ్లడం మానుకుంటారు. మరి, మనకంటే ఈ సౌకర్యంతో అదే అంతరిక్షయానం చేసే మహిళా వ్యోమగాముల పరిస్థితి ఏంటి?** రోడేసియన్ యాత్రలలో భాగమైనప్పుడు వారు నెలల తరబడి అంతరిక్షంలో గడపవలసి ఉంటుంది. అలాంటప్పుడు నెలవారీ వస్తే ఎలా మేనేజ్ చేస్తారు? సాధారణంగా ప్రాంతాలు మారినప్పుడు రుతుక్రమంలో తేడా వస్తుందని అనుకుంటాం.. ఇలాంటి పరిస్థితుల్లో భారరహిత స్థితిలో పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తాయి. మీకు కూడా ఈ సందేహాలు ఉన్నాయా? మరి తెలుసుకుందాం..

రష్యాకు చెందిన వాలెంటినా తెరేష్కోవా 1963లో అంతరిక్షంలోకి వెళ్లిన తొలి మహిళా వ్యోమగామిగా చరిత్ర సృష్టించారు. అప్పటి నుండి, 60 మందికి పైగా మహిళలు అంతరిక్షంలోకి ప్రయాణించారు. మన సునీత లాంటి వాళ్ళు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ISS)లో నెలల తరబడి రకరకాల మిషన్లలో భాగమై గడుపుతున్నారు. అయితే, రోడేషియాలో మహిళా వ్యోమగామి ప్రవేశిస్తారా లేదా అనే ప్రశ్న చాలా మంది మనస్సులలో ఉంది. అంతరిక్షంలో స్త్రీలు తమ పీరియడ్స్‌ను ఎలా నిర్వహించగలరు? అంతేకాదు పీరియడ్స్ కారణంగా కొందరు మహిళలు తమ స్పేస్ డ్రీమ్స్‌ను పక్కన పెడుతున్నారనే వాదన కూడా ఉంది. హార్మోన్లలో వచ్చే మార్పులను, భారతదేశంలో ఎదురవుతున్న సమస్యలను తట్టుకునే శక్తి మహిళలకు లేదనే భావనతో తొలినాళ్లలో అంతరిక్ష యాత్రల్లో మహిళలను చేర్చే వారు కాదు! దీనిపై పోరాడిన నాసా మహిళా వ్యోమగామిరియా సెడాన్.. సమస్య లేనంత మాత్రాన ఏదీ సమస్య కాదు.. కాబట్టి అంతరిక్షంలో ఉన్న చంద్రుడిని కూడా సమస్యగా భావించ కూడదు... దీనికి ప్రత్యామ్నాయం ఉండాలి! అంతరిక్షయానం నుంచి మహిళలకు మినహాయింపు క్రమంగా తగ్గుతోందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి రియా అంతరిక్షంలో చంద్రుడిని నిర్వహించడానికి ఒక ప్రయోగాత్మక పద్ధతిగా మారింది! ఇది అపోహే సాధారణంగా, అంతరిక్షంలో ప్రయాణించేటప్పుడు గురుత్వాకర్షణ ఉండదు. ఈ రకమైన లోడ్ లేని స్థితిలో, రక్త ప్రసరణ విషయానికి వస్తే, పునరుత్పత్తి వ్యవస్థపై ప్రతిరోధకాల ప్రభావం. ఇది బహిష్టు సమయంలో వివిధ వ్యాధులకు దారితీస్తుందనే సందేహం. చాలా ఉన్నాయి. అయితే ఇది నిజం కాదని భూమి పై పీరియడ్స్ ఉన్నప్పుడు శరీరం నుంచి రక్తం ఎలా వస్తుందో.. అంతరిక్షంలో కూడా అలాగే జరుగుతుం దని, రుతుక్రమంలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చునని గైనకాల జిస్టులు చెబుతున్నారు. కాబట్టి ఈ సమయంలో, వారు ఎటువంటి అసౌకర్యం లేదా భయాన్ని అనుభవించాల్సిన అవసరం లేదు..



**సవాళ్లెన్నో..**అంతరిక్షంలో ఉన్న మహిళా వ్యోమగాముల నెలవారీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాసా వారితో పాటు నెలవారీ ఉత్పత్తులను తీసుకెళ్లమని ప్రోత్సహిస్తున్నప్పటికీ, ఆ ఉత్పత్తులను ఉపయోగించుకునే క్రమంలో భూమిపై ఉన్న సౌకర్యాలు రోదేసిలో లేవనే చెప్పాలి. అందుకే మహిళలు కొన్ని విషయాల్లో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని నిపుణులు చెబుతున్నారు."మహిళా వ్యోమగాములు తమ వెంట తీసుకెళ్లే శానిటరీ ఉత్పత్తుల వల్ల వాటిని మోసుకెళ్లే యంత్రంపై అదనపు భారం పడుతుంది.. ఈలోగా బరువులేని స్థితిలో శానిటరీ ఉత్పత్తులు.. వాటిని మార్చడం మరో సవాలు: నీటి కొరత కూడా ఉంది. రోడేషియాలో మూత్రం తాగడం, రీసైక్లింగ్ చేసుకొని తాగే పరిస్థితులున్న రోదసిలో న్యాప్‌కిన్/ట్యాంపన్ మార్చుకున్న ప్రతిసారీ శుభ్రత విషయంలో మరో సమస్య ఎదుదర్కోవాల్సి వస్తుంది. అంటూ అంతరిక్షంలో నెలసరిని మేనేజ్ చేసుకున్ క్రమంలో మహిళలకు ఎదురయ్యే పలు సవాళ్ల గురించి ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు వర్ష.

**ప్రత్యామ్నాయాలు ...** బహిష్టు సమయంలో శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా అనేక సమస్యలు ఎదురవుతాయి. వీటితో పాటు అంతరిక్షంలో రుతుక్రమం సమయంలో ఎదురయ్యే సవాళ్లు, సమస్యలను దృష్టిలో ఉంచుకుని కొందరు మహిళా వ్యోమగాములు తమ అంతరిక్ష ప్రయాణం తర్వాత కూడా రుతుక్రమాన్ని వాయిదా వేసుకుంటారు! ఈ క్రమంలో వారు అనేక ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తారు! కొంతమంది వారి అంతరిక్ష ప్రయాణాన్ని బట్టి నెలల తరబడి పీరియడ్స్ ఆలస్యం చేయడానికి గర్భనిరోధక మాత్రలను ఎంచుకుంటారు. మరికొందరు ఈస్ట్రోజెన్ ఆధారిత మాత్రలను ఆశ్రయిస్తారు!"ఇలాంటి మాత్రలే కాదు.. ఐయూడీలు, సాబీ డెర్మల్ ఇంప్లాంట్లు, మహిళా వ్యోమగాములు కూడా దీర్ఘకాలిక గర్భనిరోధక పద్ధతులతో పీరియడ్స్‌ను వాయిదా వేసుకునే అవకాశం ఉందని.. అయితే ఇవి అంతరిక్షంలో ఎంత ప్రభావవంతంగా ఉంటాయనే దానిపై మరింత లోతుగా పరిశోధన జరగాల్సి ఉంది.. అంటున్నారు వర్ష. అయితే, నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతరిక్షంలో తమ రుతుక్రమాన్ని కొనసాగించడం, వాయిదా వేయడం పూర్తిగా మహిళా వ్యోమగాములపై ఆధారపడి ఉంటుంది మరియు రుతుక్రమం కారణంగా వారి కలలను పక్కన పెట్టడం సరికాదు. కాబట్టి, దీని గురించి మీరు ఏమనుకుంటున్నారు? □

# మగువ చేతిలో పూల అందాలు

ఫ్యాషన్ ఫ్యాషన్



వసంతకాలం పేరు వినగానే పువ్వులు గుర్తొస్తాయి. పూల వాసనకు మైమరచిపోవడమా? అదే జరిగింది. అలా చూస్తుంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. అందుకే పూల డిజైన్ల జోరు! అయితే అవి బట్టలకే పరిమితం కావాలా? దాన్ని ఫ్యామ్ స్టేట్‌మెంట్‌గా మార్చడం ఎలా? ఏం కాదు... డ్రెస్‌కి సరిపోయే పర్సు అంటే అమ్మాయిలు తప్పక అనుసరించాల్సిన ట్రెండ్. వాటి కోసం ప్రత్యేక డిజైన్లు తయారు చేస్తారు. వాటిలో, పూల వాటిని ఉంచండి. మీరు అదే బట్టలు ధరించవచ్చు. కాంట్రా డిజైన్లు కూడా ఆకట్టుకున్నాయి. కాలేజీ, పిక్నిక్, ఆఫీస్, వేడుక... సందర్భాన్ని బట్టి ఎంచుకోండి. క్లాత్, లెదర్, ఎంబ్రాయిడరీ, ప్రింటెడ్... ఇలా ఎన్నో రకాల్లో ఈ ఫ్లోరా పర్సులు అందుబాటులో ఉన్నాయి. అదనంగా, ఇవి మన భారతీయ వస్త్రధారణకు సరిపోతాయి. ఈ పూల అందాల నడుమ నడవగలిగే ఆధునిక దేవత.. తప్పకుండా కనిపిస్తారు. ప్రయత్నించండి.











# అల్లం టీ తాగుతున్నారా ..

ఈ కాలంలో వాతావరణం చల్లగా ఉంటుంది, వర్షంలో పొరపాటున తడవడం బాధిస్తుంది. అతను దాని గురించి ఏమీ చేయదలచుకోలేదు. దీన్ని నివారించ డానికి, మీరు మీ ఆహారం లో అల్లం మరియు పసుపును తప్పనిసరిగా చేర్చాలి.



ఉదయాన్నే వేడినీళ్లలో అల్లం, పసుపు వేసి తాగాలి. ఈ నీటిలో తులసి ఆకులను వేస్తే మంచిది. వీటితో జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. ట్యాబ్లెట్లు, క్రీములు వేసుకునే బదులు సహజసిద్ధమైన పదార్థాలతో నొప్పిని తగ్గించుకోవచ్చు. అలాగే, మీరు యోగా మరియు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి, దీని ఫలితంగా, మీరు ఒత్తిడి, నొప్పి మరియు అసౌకర్యాన్ని తగ్గించగలుగుతారు మరియు రోజంతా ఉల్లాసంగా మరియు శక్తివంతంగా ఉంటారు. □

# నోటి క్షయ-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

సాధారణంగా నాలుకపై చిన్న అల్సర్ ఏర్పడి చూడడానికి గట్టిగా, ఇరెగ్యులర్‌గా పాలి పోయి ఉంటాయి. నాలుక యొక్క లోతైన ట్యూబర్క్యులర్ అర్సర్‌లు బేస్ వద్ద మందపాటి శ్లేష్మ పదార్థంతో కన్పిస్తాయి. వీటినే క్రానిక్ అల్సరేటివ్ నోటిక్షయ అంటారు. కొన్నిసార్లు ఎరుపులో కూడిన గోధుమరంగు మచ్చలు ఏర్పడి నోటితోపాటు ముఖం, మెడ, చేతులపై ఏర్పడతాయి. ఇవి రకాధిక్యతతో కూడిన ఈ అల్సర్స్‌ని ల్యూపస్ వల్గారిస్ నోటిక్షయ అంటారు. ఓరల్ ట్యూబర్క్యులార్ గాయాలు పల్మోనరీ టి.బికి ప్రాథలకంగా/ సెకండరీగా ఉండవచ్చు. గాయాలు చూడడానికి స్టెలేట్ (నక్షత్రం) అల్సర్‌గా కనిపిస్తాయి. అల్సర్/పుండు సాధారణంగా ట్యూబర్కిల్స్ విచ్ఛిన్నం ద్వారా ఏర్పడుతుంది. స్వామస్ ఎపిథిలీయం హైపర్‌ట్రోఫీ ద్వారా ఏర్పడతాయి. పై పెదవి క్రింద ఎక్కువ గా అల్సర్స్ ఏర్పడడం వల్ల మ్రింగేటప్పుడు నమిలేటప్పుడు, మాట్లాడేటప్పుడు నొప్పి అనీజీగాఉండిఆకలి తక్కువగా ఉంటుంది. నోరు పొడారి పోవడం, మంట వల్ల ఆహారం తినలేరు. నొప్పితో విశ్రాంతికి అంతరాయం కల్గుతుంది. ఇవేగాకుండా నాలుక, చిగురు వాపు, చలి, జ్వరం ఉదయం పూట ఎక్కువగా రావడం, దగ్గు, బరువు తగ్గడం, ఛాతీ నొప్పి, అధిక చెమటలు పట్టడం, నీరసం, అలసట, నాలుకపై పగుళ్ళు నోట్లో లాలాజల గ్రంథులు నుండి లాలా జలం ఎక్కువగా ఊరడం వలన లవికారం, వాంతులు వంటి వ్యాధి లక్షణాలు ఏర్పడతాయి.

**వ్యాప్తి :** రెండవసారి సోకిన టి.బి. వ్యాధి కఫం, రక్తంతో లింఫాటిక్స ద్వారా వ్యాధి వ్యాపిస్తుంది. **రిస్క్ ఫ్యాక్టర్స్ :** పొగాకు, గుట్కా నమిలేవారు, పేనరికంతో గాలి, వెలుతురు లేని/ వెంటిలేషన్ సరిగా, లేని ఇండ్లలో నివశించే వారిలో, ఆల్కహాలిక్స్‌లో, ఎండమిక్ ఏరియాలో నివశించే వారిలో, జనసమర్థ్యం ఉన్నవారిలో, చిన్న వయస్సులో వివాహాలు, గర్భధారణ జరిగిన వారిలో, స్ట్రెప్టోకాకల్, ఫంగల్ ఇన్ఫెక్షన్స్ నోటిలో శస్త్ర చికిత్స చేయించుకున్నవారిలో, నోరు అపరిశుభ్రతగా ఉండేవారిలో నోటిలో క్రానిక్ ఇరిటేషన్ ఉండే వారిలో రిస్క్ ఎక్కువగా కన్పిస్తుంది. **వ్యాధి నిర్ధారణ :...** ఎక్స్‌ట్రా ఓరల్/ఇంట్రోరల్ ఎగ్జామినేషన్ ద్వారా, బయాప్సీ, హిస్టోపాథలాజికల్ ఎగ్జామినేషన్, ఛాతీఎక్స్‌రే, గళ్ళ పరీక్ష, రక్త, చర్మ పరీక్షలు, ట్యూబర్క్యులిన్ టెస్ట్‌లు, ఎలీసా, పిసిఆర్ పరీక్షలు, సిటీస్కాన్, సీరాలాజికల్ టెస్ట్, రీనల్ ఫంక్షన్ టెస్ట్‌ల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. **జాగ్రత్తలు :** సరైన చేతి, నోటి పరిశుభ్రత అవసరం. నోటి సాధనాల్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. దంత పరిరక్షణకు రోజుకి ఉదయం, రాత్రి బ్రష్ వేయాలి. చిగుళ్ల వర్ధన ముఖ్యం. ముఖానికి మాస్క్ అవసరం.. ద్రవ పదార్థాల్ని, జ్యూస్‌లు, సలాడ్, సూప్ రూపంలో తీసుకోవచ్చు. వ్యాధి నివారణ చాలావరకు కష్టమవుతుంది. కాబట్టి రోగి లక్షణాల్ని బట్టి పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించి ఆంటీ ట్యూబర్క్యులార్ మందుల్ని వైద్య పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. ఇవే గాకుండా ఆంటిబయాటిక్స్, ఆంటి ఇన్ఫ్లమేటరీ ఆయంట్‌మెంట్స్, ఫోటోడైనమిక్ థెరపీ, జింజివెక్టమీ/ జింజివోప్లాస్టీ/ కొరనోప్లీస్టీ చేయాల్సి ఉంటుంది. తాకినా గట్టిగా నొప్పితో కూడిన చిన్న గడ్డలాంటి వాపు తగులుతున్నప్పుడు శస్త్ర చికిత్స అవసరమవుతుంది. దంత వ్యాధులున్నప్పుడు స్కేలింగ్, రూట్ కెనాల్ థెరపీ పెరిఒండటల్ థెరపీ చేయించుకోవాల్సి ఉంటుంది. ట్రి స్మస్, ట్రాకియైటిస్, లారింజైటిస్, పోస్ట్ హెపాటిక్ న్యూరాల్జియా, చెవినొప్పి, పేషియల్ పారాలసిస్ (ముఖ పక్ష వాతం) స్వరపేటిక పాపిల్లో మాటోసిస్, పాపిల్లోమా, కార్సినోమా, సకాలంలో గుర్తించి తగిన చికిత్స అందించాలి.

**హోమియో చికిత్స :** కాలీ అయోడేటం : వీరిలో మాంస గ్రంథులు వాపుతోపాటు చీము వంటి కఫం రావడం, ఊపిరి ఆడకపోవడం, నాలుక గరుకుగా వాచి ఉండడం వల్ల శ్వాస కష్టంగా ఉండి నిస్త్రాణతో ఉండే లక్షణాలున్నవారికిది మంచి మందు.

**ఆసిడ్ నైట్రికమే :** వీరిలో నోటి చివర్లు పగుళ్ళతో ఉండి నోటి నుండి నీరు కారడం, చిగుళ్ల వాపు, నోటినుండి దుర్వాసనతో కూడిన లాలాజలం ఊండం, నాలుక ఇరుప్రక్కలా బాధని కల్గించే పొక్కులుండడం, పండ్లు వదులుగా ఉండి కదిలే వారికిది మంచి మందు.

**. ఆసిడ్‌ఫాస్ వీరిలో** నీరసంతో పెదవులు ఆర్చుకొని పోవడం నాలుక వాచి ఎండిపోయినట్లుండడం, ఆహారం మ్రింగేటప్పుడు గుచ్చినట్లు పండు పడినట్లుండడం, కాలి లేకపోవడం, ఎల్లప్పుడూ నద్రవ పదార్థాల్నే కోరుకునే వారికి ఇది సూచించ దగ్గ మందు. □

# అపార్థాలే అవరోధాలు

మాయావి అనే రాక్షసుడు ఒకసారి వాలి పాలించిన కిష్కంధపై యుద్ధానికి వెళ్లాడు. వాలి కూడా ఎదురుదాడికి దిగాడు. అన్న వెంట సుగ్రీవుడు వెళ్ళాడు. వాలి సుగ్రీవుని చూసి మాయావి గుహలోకి ప్రవేశించాడు. తమ్ముణ్ణి గుహ ద్వారం దగ్గరే ఉండమని చెప్పి లోపలికి వెళ్ళాడు వాలి. రోజుల తరబడి గుహలో యుద్ధం కొనసాగింది. వాలి తిరిగి రావడం లేదు. ఒకరోజు గుహలోంచి నురుగు రక్తం వచ్చింది. రాక్షసుల గర్జన శబ్దాలు, నిస్సహాయుడైన వాలి ఆర్తనాదాలు సుగ్రీవుని చెవిలో పడ్డాయి. అన్నను రాక్షసులు చంపేశారని చెప్పి గుహను మూసివేసి తిరిగి కిష్కింధకు వెళ్లాడు. తప్పనిసరి పరిస్థితుల్లో రాష్ట్ర బాధ్యతలు స్వీకరించారు. కొన్నాళ్ల క్రితం వాలి మాయని చంపి తిరిగి కిష్కింధకు వచ్చాడు. పట్టాభిషిక్తుడైన సుగ్రీవుని చూసి వాలి కంగారు పడ్డాడు.తనను చంపాలనే ఉద్దేశంతోనే తమ్ముడు గుహను మూసేశాడని అనుమానం వ్యక్తం చేశారు. అపార్థంతో శత్రుత్వం పెంచుకున్నాడు. అన్యాయం తెలుసుకుని శ్రీరాముడి చేతిలో చంపబడ్డాడు. అలాగే రామలక్ష్మణులు చిత్ర కూటంలో వనవాసం చేస్తున్నప్పుడు దూరం నుంచి వస్తున్న భరతుడిని చూసి సౌమిత్రికి కోపం వచ్చింది. భరతుడు తమపై పోరాటానికి వస్తున్నాడని అనుకున్నాడు. అప్పుడు పినతల్లి కైకేయిని రామచంద్రుడు, ఐశ్వర్యవంతుడు మరియు ధనవంతుడు భరతుడు తిరస్కరించి ఉండవచ్చు. నా తండ్రిని సంతోషపెట్టి నాకు రాజ్యాన్ని అప్పగించడానికి ఇక్కడికి వస్తున్నావా? తన తమ్ముడు నాకు హాని చేయాలని ఎన్నడూ ఆలోచించడు అని విశ్వాసం వ్యక్తం చేశాడు. అందుకే లోకంచేత ఆరాధించబడ్డాడు. మన ప్రగతికి, ఆధ్యాత్మిక ఔన్నత్యానికి అపార్థాలే అవరోధాలు అని నిరూపించాడు.

ఆధ్యాత్మికం

# కోపం వస్తే వాకౌట్ చేయండి!

విడాకుల కేసులు రోజురోజుకు పెరిగిపోవడానికి కారణం ఇద్దరి మధ్య అడ్డుగోడలు కట్టిన అహం కారమే అంటున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్లు. ఈ పరిస్థితిని చక్కదిద్దుకుని హాయిగా, ఆనందంగా జీవించాలంటే ఈ సూత్రాలను పాటించాల్సిందే అంటున్నారు నిపుణులు.



**మనకు నిగ్రహం కావాలి. .** కొందరు ఆలుమగల గొడవలు.. 'తమలపాకుతో నీవొకటిస్తే.. తలుపుచెక్కతో నేనొకటిస్తా' అన్నట్లుగా కొన్ని గొడవలు సాగుతాయి. వాదనలు మీ సమస్యను పరిష్కరించవు, అవి దానిని మరింత క్లిష్టతరం చేస్తాయి.మీ భాగస్వామి చర్యలు మీకు ఎంత కోపం తెప్పించినా, హడావిడిగా మాట్లాడకండి, ఏడవకండి, అరవకండి. అలాగే, మీరు చెప్పే ప్రతి పదం యొక్క పరిణామాల గురించి ఆలోచించండి. అప్పుడే మీరు నిగ్రహాన్ని కోల్పోరు.

**పునరావృతం చేయవద్దు..** ఇద్దరి మధ్య ఏదైనా వివాదం వస్తే... పాత విషయాలన్నీ తవ్వి తీసి మళ్లీ గొడవ పడుతున్నారు. కొన్ని. లేదా ఇతరులు చేసే ప్రతి పనిని ఎత్తి చూపి అది తమ తప్పు అని చెప్పడానికి ప్రయత్నిస్తారు. అతను సమస్యను అప్పటికి పరిష్కరించగలడు మరియు దానిని వదిలేయగలడు. అలా కాకుండా ఇలా గుసగుసలాడుతూ ఉంటే ఇద్దరికీ మనశ్శాంతి పోతుంది.

**మనసు కుదుటపడ్డాకే :** కోపం వచ్చినప్పుడు మాటలు సీరియస్‌గా ఉండటమే కాకుండా ఎదుటివారు చెప్పే మాటలకు అర్థం ఉండదు. అలాంటి పరిస్థితుల్లో అక్కడి నుంచి వెళ్లిపోండి. లేకపోతే, ఆ ఒత్తిడి మిమ్మల్ని మరిన్ని తప్పులు చేసేలా చేస్తుంది. బయటికి వెళ్లి పచ్చికలో కాసేపు నడవండి. లేదా ఒంటరిగా కూర్చుని లోతైన శ్వాస తీసుకోండి. కాసేపటికి మనసు కదిలింది. తర్వాత ఇద్దరూ కలిసి కూర్చుని మాట్లాడుకోండి. ఒక సమస్య ముగింపుకు వస్తుంది. □

# అరటిపువ్వు పచ్చడి



అరటి కాయ వేపుడూ, కూరా, పులుసుల గురించి అందరికీ తెలిసిందే. ఇంకా అరటిదూటను ఆవపెట్టి కూడా వండుతుంటారు. ఒకసారి అరటిపువ్వుతో పచ్చడి ప్రయత్నించాను. ఇది ఇంటిల్లిపాదికీ నచ్చడంతో అప్పుడప్పుడూ చేస్తు న్నాను. ఒకసారి రుచి చూస్తే మీకూ బాగా నచ్చే స్తుంది. ఇంతకీ దీన్నెలా చేయాలంటే..

**కావలసినవి :** అరటిపువ్వు-ఒకటి, ధనియాలు, మినపప్పు, జీలకర్ర , మెంతులు, నువ్వులు-టీ స్పూన్ చొప్పున, ఎండు మిర్చి-పది, చింతపండు-చిన్న నిమ్మ కాయంత, నూనె-తగినంత, ఉప్పు-సరిపడా, ఇంగువ-కొద్దిగా పోపుకోసం. ఆవాలు, శనగపప్పు-టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి-రెండు, వెల్లుల్లిరెబ్బలు - నాలుగు, కరివేపాకు-గుప్పెడు, ఇంగువ- చిటికెడు. **తయారీ :** అరటికప్పును శుభ్రంగా కడిగి ముక్కలు కోసుకోవాలి.. పైన చెప్పిన పదార్థాలన్నింటినీ నూనె లేకుండా వేయించి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో కొద్దిగా నూనె పోసి ఎండుమిర్చి.. తర్వాత అరటిపువ్వును వేయించాలి. చల్లారిన తర్వాత మెత్తగా మిక్సీ పట్టాలి. కడాయిలో నూనె పోసి.. పోపు కోసం సిద్ధం చేసుకున్న దినుసులను వేసి వేయించి పచనచడిలో కలపాలి. వేడి వేడి అన్నంలో ఈ పచ్చడి. ఆపైన కాస్త నెయ్యి వేసుకుని తింటే అద్భుతంః అనకుండా ఉండలేరు. □

# 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది': చిరంజీవి

మెగాస్టార్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. యుకె పార్లమెంట్‌లో హౌస్ ఆఫ్ కామన్స్‌లోని కొందరు పార్లమెంట్ సభ్యులు,మంత్రులు, అండర్ సెక్రటరీలు, దౌత్యవేత్తలు మెగాస్టార్ చిరంజీవిని సత్కరించారు. అదే సమయంలో, ఆయనకు బ్రిడ్జ్ ఇండియా అనే ప్రఖ్యాత యూకేకి చెందిన సంస్థ నుంచి సాంస్కృతిక నాయకత్వం వహిస్తూ ఆయన చేసిన ప్రజాసేవకుగానూ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ ఒక వ్యక్తికి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అలాంటి అరుదైన సందర్భంలో చిరంజీవికి ఆ అవార్డు రావడం నిజంగా ఎంతో ప్రత్యేకమే కాదు.. అసాధారణ గౌరవం కూడా. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, "హౌస్ ఆఫ్ కామన్స్ యుకె పార్లమెంట్‌లోని కొందరు పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, అండర్ సెక్రటరీలు, దౌత్యవేత్తలచే గౌరవించబడటం గౌరవంగా భావిస్తున్నాను. నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. ఈ క్రమంలో సభ్యులు నాపై గౌరవ భావాన్ని చూపిస్తూ మాట్లాడిన మాటలకు నేను ధన్యుడిని. బ్రిడ్జ్ ఇండియా బృందం నుండి జీవిత సాఫల్య పురస్కారం అందుకోవటం నన్నెంతగానో ఉత్సాహపరిచింది" అంటూ చిరంజీవి తనకు దక్కిన ప్రత్యేక గుర్తింపుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై మీకున్న ప్రేమ, అభిమానాన్ని చూపిస్తూ అందరూ ఎన్నో అభినందన సందేశాలను పంపారు. వారందరికీ ప్రేమతో ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను" అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, దౌత్యవేత్తలతో సహ అనేక ప్రముఖ వ్యక్తులు హాజరయ్యారు. చిరంజీవి వారందరికీ సోషల్ మీడియా ద్వారా తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారిలో సర్ స్టీఫెన్ టిమ్స్ (సామాజిక భద్రత, వైకల్యం కోసం రాష్ట్ర మంత్రి), నవేందు మిశ్రా (స్టాక్‌పోర్ట్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), సోజన్ జోసెఫ్ (ఆష్‌ఫోర్డ్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), డేవిడ్ పింటో (హెండన్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), ఉమా కుమారన్ (స్ట్రాట్‌ఫోర్డ్, బో నుండి లేబర్ పార్టీ ఎంపీ), గురిందర్ సింగ్ జోసన్ (స్మెత్‌విక్ నుండి లేబర్ పార్టీ ఎంపీ), బగ్గీ శంకర్ లేదా భగత్ సింగ్ శంకర్ (డెర్బీ సౌత్ నుండి లేబర్ పార్టీ ఎంపీ), డానీ బీల్స్ (అక్స్‌బ్రిడ్జ్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), డీడ్రే కాస్టిగన్ (ఈలింగ్ సౌత్‌ఆల్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), లార్డ్ సహోతా (లైఫ్ పీర్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), బాబ్ బ్లాక్‌మన్ (సీబీఈ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ బ్రిటిష్ ఎంపైర్, పద్మశ్రీ అవార్డీ), వీరేందర్ శర్మ (ఈలింగ్ సౌత్‌ఆల్ నుంచి మాజీ లేబర్ పార్టీ ఎంపీ, ఆల్ పార్టీ పార్లమెంటరీ గ్రూప్ ఆన్ ఇండియా మాజీ చైర్మన్), ఉదయ్ నాగరాజు (నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ నుండి లేబర్ పార్టీ ఎంపీ), గారెత్ విన్ ఓవెన్ (తెలుగు రాష్ట్రాలకు యుకె డిప్యూటీ హై కమిషనర్). సీమా మల్హోత్రా (సమానత్వం, వలసలు అండ్ పౌరసత్వం కోసం అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్) కూడా చిరంజీవి తో సంభాషించి ఆయనను అభినందించారు. చిరంజీవి బ్రిడ్జ్ ఇండియా నుండి ప్రతీక్ దత్తాని, అమన్ ధిల్లాన్‌లకు కూడా తన హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు.



# ఏప్రిల్ 25న 'ఎర్రచీర-ది బిగినింగ్'

బేబీ డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న "ఎర్రచీర ది బిగినింగ్" చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తుండగా, దర్శకుడు సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశాలతో కూడిన ఈ చిత్రం మొదట శివరాత్రి కానుకగా విడుదల కావాల్సి ఉంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ఇప్పుడు వేసవి సీజన్‌లో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాతలలో ఒకరైన ఎన్ వివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్, అనేకమంది అఘోరాలతో శివుడిని అత్యద్భుతంగా చూపిస్తూ షూట్ చేసిన సీక్వెన్స్ అద్భుతంగా వచ్చిందని, కుటుంబం అంతా పిల్లలతో సహా చూసి ఆనందించదగ్గ సినిమా అని అన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సుమన్ బాబు మాట్లాడుతూ, ఈ సినిమాలో 45 నిముషాలు పాటు ఉండే గ్రాఫిక్స్ చాలా హైలైట్‌గా నిలుస్తాయి. సినిమా చూసిన వారందరూ అద్భుతంగా ఉందని కొనియాడారు. రిలీజ్ ఆలస్యం అయినా, కంటెంట్ మాత్రం ఖతర్నాక్‌గా ఉందని అందరూ అంటున్నారు. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుందని నమ్ముతున్నాం అని అన్నారు. నటీనటులు: బేబీ సాయి తేజస్విని, సుమన్ బాబు, శ్రీరామ్, కమల్ కామరాజు, కారుణ్య చౌదరి, అయ్యప్ప పి శర్మ, సురేష్ కొండేటి, రఘుబాబు, తదితరులు

సాంకేతిక బృందం: ఆర్ట్: నాని, సుభాష్ స్టంట్స్: నందు, డైలాగ్స్: గోపి విమల పుత్ర లైన్ ప్రొడ్యూసర్: అబ్దుల్ రెహమాన్ సినిమాటోగ్రఫీ: చందు, ఎడిటర్: వెంకట ప్రభు, చీఫ్ కోడైరెక్టర్: నవీన్ రామ నల్లం రెడ్డి, రాజ మోహన్, బీజీఎం: ఎస్ చిన్న మ్యూజిక్: ప్రమోద్ పులిగిల్ల, సౌండ్ ఎఫెక్ట్స్: ప్రదీప్, పిఆర్ఓ: సురేష్ కొండేటి

సమర్పణ: బేబీ డమరి ప్రజెంట్స్

నిర్మాతలు: ఎన్.వి.వి. సుబ్బారెడ్డి, సీహెచ్. వెంకట సుమన్

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుమన్ బాబు.



# మేలో 'సింగిల్' రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ఈ వేసవిలో తన మోస్ట్ ఎవైటెడ్ మూవీ సింగిల్‌తో ప్రేక్షకులను అలరించబోతున్నాడు. నిను వీడని నీడను నేనే మూవీ ఫేమ్ కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ అధికారికంగా ప్రకటించినట్లుగా సింగిల్ మే 9న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్ల లోకి రానుంది. రిలీజ్ పోస్టర్ మూవీ హ్యూమర్ నేచర్‌ని సూచిస్తుంది. శ్రీ విష్ణు పాత్రను పగటిపూట కేర్ ఫ్రీ ఫ్రెండ్‌గా, నైట్ రొమాంటిక్ పర్సన్ రెండు డిఫరెంట్ వేరియేషన్స్ లో ప్రజెంట్ చేస్తోంది. శ్రీ విష్ణు సరసన కేతికశర్మ, ఇవాన హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ అలరించే వినోదాత్మక చిత్రంగా వుండబోతోందని హామీ ఇస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్. వేల్‌రాజ్, సంగీతం విశాల్ చంద్ర శేఖర్. ఎడిటింగ్ ప్రవీణ్ కె.ఎల్, ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు, సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి, బ్యానర్లు: గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్, సంగీతం: విశాల్ చంద్ర శేఖర్ డిఓపి: ఆర్ వెల్‌రాజ్, ఎడిటర్: ప్రవీణ్ కెఎల్, డైలాగ్స్: భాను భోగవరపు అండ్ నందు సవిరిగాన ఆర్ట్: చంద్రికా గొర్రెపాటి కాస్ట్యూమ్ డిజైనర్: అయేషా మరియం.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' నుంచి సాంగ్

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్ల లోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. మేకర్స్ థర్డ్ సింగిల్ మొదటి చినుకు సాంగ్ రిలీజ్ చేశారు. రధన్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ మెలోడీ అద్భుతమైన గ్రామీణ నేపథ్యంలో తొలి ప్రేమలోని అమాయకత్వం మ్యాజిక్ అందంగా చిత్రీకరిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. సిద్ శ్రీరామ్ తన మెస్మరైజింగ్ వోకల్స్‌తో ట్రాక్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళారు. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్‌స్క్రీన్ ప్రేమకథ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. కొరియోగ్రాఫర్ విశ్వ రఘు వారి ప్రేమకథను బ్యూటీఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ చిత్రీకరించారు. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా సంచలనాలు సృష్టిస్తోంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్‌గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జి ఎం సుందర్, జాన్ విజయ్,రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ అండ్ మంకీస్ స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రధన్, డిఓపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల కథ అండ్ మాటలు: సందీప్ బొల్లా, కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న, కొరియోగ్రఫీ: శేఖర్ విజె, విశ్వ రఘు, యష్, రామ్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్ ఆవునూరి, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్, డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్కా గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల, అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ ప్రొడక్షన్ మేనేజర్: ఏరోల్ల ప్రమోద్ కుమార్.



# బ్రహ్మానందంపై నిర్మాత ఎస్‌కెఎన్ స్పీచ్‌కు ప్రశంసలు

అత్యధిక చిత్రాల్లో నటించి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించుకున్న హాస్య బ్రహ్మ బ్రహ్మానందం చిరకాలం మనల్ని నవ్విస్తూనే ఉండాలని అన్నారు ప్రముఖ నిర్మాత ఎస్ కేఎన్. మహా కుంభ మేళాలో 150 ఏళ్ల వయసున్న సాధువులను చూశామని, బ్రహ్మానందం కూడా అలా తరతరాలు నవ్వులు పంచాలని ఎస్ కేఎన్ కోరారు. సప్తగిరి లీడ్ రోల్ చేసిన పెళ్లికాని ప్రసాద్ సినిమా ఈవెంట్‌లో అతిథిగా పాల్గొన్నారు ఎస్ కేఎన్. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం గురించి నిర్మాత ఎస్ కేఎన్ ఇచ్చిన స్పీచ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక దిగ్గజ హాస్య నటుడిని గౌరవిస్తూ ఎస్ కేఎన్ మాట్లాడిన మాటలు ప్రేక్షకులను కదిలిస్తున్నాయి. ఎస్ కేఎన్ స్పీచ్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలకు బ్యాక్ బోన్‌గా నిలిచారని చెప్పారు ఎస్ కేఎన్. బ్రహ్మానందం వీడియో చూడనిదే మాకు రోజు గడవదని, ఆయన తన కామెడీతో మనకు స్ట్రెస్ బస్టర్ అయ్యారని ఎస్ కేఎన్ అన్నారు. తన గురించి హార్ట్ టచింగ్‌గా మాట్లాడిన ఎస్ కేఎన్‌కు కృతజ్ఞతలు తెలిపారు బ్రహ్మానందం. ఎస్ కేఎన్ గుండెల్లో నుంచి ఆ మాటలు చెప్పారని, ఇలాంటి వాళ్ల అభిమానం ఉన్నంత కాలం తనకు తిరుగు లేదని, ఏ బాధ లేదని బ్రహ్మానందం చెప్పారు.



# 'హిట్:ది థర్డ్ కేస్' ఫస్ట్ సింగిల్

హిట్: ది థర్డ్ కేస్ మేకర్స్ ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ రిలీజ్‌ని అనౌన్స్ చేయడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ మార్చి 24న విడుదల కానుంది. ఈ రొమాంటిక్ ట్రాక్ నాని, శ్రీనిధి శెట్టి మధ్య బ్యూటీఫుల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. ఇది అభిమానులకు సినిమా ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్ నెరేటివ్‌కి రిఫ్రెషింగ్‌ని అందిస్తుంది. ఫస్ట్ సింగిల్ బ్యూటీఫుల్ మెలోడిగా ఉంటుందని హామీ ఇస్తుంది, మిక్కీ జె మేయర్ కంపోజిషన్ పాత్రల అందంగా క్యాప్చర్ చేయనుంది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం అత్యంత విజయవంతమైన హిట్ ఫ్రాంచైజీలో మూడవ భాగం, టీజర్, పోస్టర్‌లు సినిమాపై భారీ బజ్‌ని క్రియేట్ చేశాయి. సాను జాన్ వర్గీస్ డీవోపీగా పని చేస్తుండగా, కార్తీక శ్రీనివాస్ ఆర్. ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వాల్ పోస్టర్ సినిమా, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన హిట్: థర్డ్ కేస్ మే 1న విడుదల కానుంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలర్స్:ఎస్ రఘునాథ్‌వర్మ, పీఆర్వో:వంశీ శేఖర్.





ప్రణీత న్యూ లుక్

# మల్టీస్టారర్ చిత్రం 'మార్కో'

టాలీవుడ్‌లో నిర్మాతగా దిల్ రాజుకి ఉన్న బ్రాండ్ అందరికీ తెలిసిందే. దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి ఓ సినిమా వస్తుందంటే క్వాలిటీ విషయంలో, కంటెంట్ విషయంలో అందరిలోనూ భారీ స్థాయిలో అంచనాలుంటాయి. అలాంటి దిల్ రాజు బ్యానర్ నుంచి ఓ క్రేజీ పాన్ ఇండియన్ చిత్రం రాబోతోంది. ఈ చిత్రానికి హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'మార్కో'తో దర్శకుడు హనీఫ్ అదేని పేరు బాగానే ట్రెండ్ అయింది. అలాంటి ఓ క్రేజీ డైరెక్టర్‌తో దిల్ రాజు ప్రొడక్షన్స్ ఓ సినిమాను చేయబోతోంది. శిరీష్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ప్రస్తుతం ఇంకా ఈ ప్రాజెక్ట్ టైటిల్ ఖరారు కాలేదు. ఈ మూవీని హై బడ్జెట్‌తో పాన్ ఇండియా మల్టీస్టారర్‌గా తెరకెక్కిస్తున్నారు. మార్కోతో హనీఫ్ తనలోని మాస్, వయలెన్స్, యాక్షన్ యాంగిల్‌ను చూపించారు. ఇక ఇప్పుడు ఈయన తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇక ఈ ప్రకటనతో తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. గురు ఫిల్మ్స్ కు చెందిన సునీతా తాటి ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామి అయ్యారు. ఈ చిత్రం గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేయనున్నారు.



# 'కన్నప్ప' గ్లింప్స్ విడుదల

మంచు మోహన్ బాబు పుట్టిన రోజు సందర్భంగా 'కన్నప్ప' నుంచి మహాదేవ శాస్త్రిని పరిచయం చేశారు. ఈ మేరకు మేకర్లు ఓ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. మహాదేవ శాస్త్రి పాత్ర కోసం మోహన్ బాబు ఎలా మేకోవర్ అయ్యారు? షూటింగ్ ఎలా జరిగింది? ఆ పాత్ర కోసం పడిన కష్టం ఏంటి? అని తెలియజేసేలా గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ లో సుద్దాల అశోక్ తేజ సాహిత్యం, శంకర్ మహదేవన్ గాత్రం, స్టీఫెన్ దేవస్సీ బాణీ అద్భుతంగా ఉంది. మహదేవ శాస్త్రి ఔనత్యాన్ని తెలియజేసేలా ఈ పాట ఉండబోతోందని అర్థం అవుతోంది. మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప సినిమాను ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్లు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అలాగే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అతి త్వరలోనే కన్నప్ప ట్రైలర్‌ను రిలీజ్ చేసి మరింతగా అంచనాలు పెంచేందుకు చిత్ర యూనిట్ రెడీగా ఉంది.



# నేడే వరల్డ్ కాస్ట్లీ లీగ్



## గ్రాండ్‌గా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీ

## 13 వేదికల్లో ప్రారంభ వేడుకలు

### 22 నుండి మే 25 వరకూ 74 మ్యాచ్‌లు

### బెంగళూరు, కోల్‌కతా మధ్య రాత్రి 7.30కి ఓపెనింగ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురు చూస్తున్న ప్రపంచంలోనే కాస్ట్లీ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, 18వ సీజన్ మరి కొద్ది సేపట్లో ప్రారంభం కానుంది. ఈ ఏడాది ఐపిఎల్ 18వ సీజన్ కావడంతో, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఈ లీగ్‌ను మరింత వినోదాత్మకంగా మార్చేందుకు కొత్త నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నెల 22నుండి మే 25వరకు జరగనున్న ఐపిఎల్‌లో ఫోర్లు, సిక్సర్ల వర్షంలో అభిమానులు తడిసి ముద్ద కానున్నారు. ఈ ఐపిఎల్‌లో 10 జట్లు పాల్గొంటుండగా, ఈసారి 65 రోజుల్లో 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. మే 18 వరకు 70 లీగ్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. వాటిలో 12 డబుల్ హెడర్లు ఉంటాయి. అంటే ఒక రోజులో 2 మ్యాచ్‌లు 12 సార్లు జరుగుతాయి. ఫైనల్ మే 25న కోల్‌కతాలో జరుగుతుంది. అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, లక్నో, ముల్లాన్‌పూర్ (మొహాలీ), ఢిల్లీ, జైపూర్, కోల్‌కతా, హైదరాబాద్ 10 జట్లకు హోం గ్రౌండ్‌లు. వీటితో పాటు, గౌహతి, విశాఖపట్నం, ధర్మశాల సహా మొత్తం 13 వేదికలలో మ్యాచ్‌లు జరుగుతాయి.

ఇక తొలి మ్యాచ్‌లో గత సీజన్ విజేత (డిఫెండింగ్ ఛాంపియన్) కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడనుంది. కోల్‌తాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో శనివారం ప్రారంభం కానున్న ఈ ఐపిఎల్ ఓపెనింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి ఒక్క కోల్‌కతాలోనే కాకుండా, మొత్తం 13 వేదికల్లోనూ ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించనుంది. ప్రత్యేకంగా ప్రతి వేదికపై తొలి మ్యాచ్‌కు ముందుగా ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు, గాయకులు, ఇతర ప్రముఖ కళాకారులు పాల్గొని అభిమానులను అలరించనున్నారు. సాధారణంగా ఓపెనింగ్ మ్యాచ్ మాత్రమే గ్రాండ్ సెర్మనీ జరుగుతుంది. కానీ, ఈసారి 13 వేదికల్లోని ప్రతి స్టేడియంలో మొదటి మ్యాచ్ ముందు ప్రత్యేక ప్రదర్శనలు ఉంటాయి. ఈ నెల 22న ఈడెన్ గార్డెన్స్ 30 నిమిషాల పాటు ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది. ఈ కార్యక్రమంలో బాలీవుడ్‌ప్రముఖగాయని శ్రేయా ఘోషాల్, ప్రముఖ నటి దిశాపటాని స్టేజ్‌పై సందడి చేయనున్నారు. ఈ వేడుకకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ జై షా కూడా హాజరవుతున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లోని అభిమానులను ఆకర్షించేందుకు పర్ఫార్మెన్స్‌కు స్థానిక, జాతీయ కళాకారులను ఎంపిక చేస్తోంది.

ప్రస్తుత సమాచారం ప్రకారం, ప్రతి వేదిక కోసం ప్రత్యేకంగా బాలీవుడ్, ప్రాంతీయ కళాకారులను ఎంపిక చేశారు. తొలిసారిగా ఇంత పెద్ద స్థాయిలో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించబోతున్నారు. దీంతో కొన్ని సమస్యలు ఎదురవుతున్నా.. బిసిసిఐ, స్టేట్ అసోసియేషన్లు కలిసి సమర్థవంతంగా ఏర్పాట్లు చేశారు. మ్యాచ్‌లకు అంతరాయం కలగకుండా ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు.



## మహిళల టి20లో ఆస్ట్రేలియా విజయం

### న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ మహిళలతో మూడు టి20 సిరీస్‌ను ఆస్ట్రేలియా విజయంతో ఆరంభించింది. ఆక్లాండ్ వేదికగా శుక్రవారం జరిగిన తొలి టి20లో న్యూజిలాండ్‌ను 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు చేసింది. కివీస్ నిర్దేశించిన 138 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ అమ్మాయిలు కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 13.3 ఓవర్లలోనే ఛేదించారు. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ బెతనమూనీ విధ్వంసం సృష్టించింది. కేవలం 42 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఆమెతో పాటు, మరో ఓపెనర్ జార్జియా వాల్ (31 బంతుల్లో 9 ఫోర్లతో 50 పరుగులు) హాఫ్ సెంచరీతో మెరిసింది. న్యూజిలాండ్ బౌలర్లలో తహుహు రెండు వికెట్లు సాధించగా, మిగితా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. వైట్‌ఫెర్న్స్ బ్యాటర్లలో అమీలియా కేర్ (51 నాటౌట్) టాప్ స్కోరర్గా నిలవగా, సోఫీ డివైన్ (39) పర్వాలేదన్పించింది. ఆసీస్ బౌలర్లలో బ్రౌన్, మెక్‌గ్రాత్ తలా వికెట్ సాధించారు. ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 23న మౌంట్ మౌంగనుయ్ వేదికగా జరగనుంది. కాగా ఆసీస్‌తో సిరీస్ కంటే ముందు శ్రీలంకతో జరిగిన వైట్‌బాల్ సిరీస్‌లను న్యూజిలాండ్ సొంతం చేసుకుంది.

## ఐఒసి ఛైర్మన్‌గా కోవెంట్రీ

### విశ్వ క్రీడల కమిటీకి తొలి మహిళ



**న్యూఢిల్లీ:** విశ్వక్రీడలకు సంబంధించి అత్యున్నత పదవి తొలిసారిగా మహిళను వరించింది. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఒసి) అధ్యక్షురాలిగా జింబాబ్వేకు చెందిన విఖ్యాత స్విమ్మర్, ప్రస్తుతం జింబాబ్వే ప్రభుత్వ క్రీడలమంత్రిగా ఉన్న కిర్‌స్టీ కొవెంట్రీ ఎన్నికయింది. ఈ అత్యున్నత పదవి కోసం ఏడుగురు పోటీపడగా, బరిలో ఉన్న ఏకైక మహిళా ప్రతినిధి 41 ఏళ్ల కొవెంట్రీ తొలి రౌండ్లోనే స్పష్టమైన ఆధిక్యంతో విజయాన్ని దక్కించుకుంది. ఐఒసిలోని 97మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, విజయానికి అవసరమైన 49ఓట్లు కొవెంట్రీకి తొలి రౌండ్లోనే లభించాయి. ఒలింపిక్ దినోత్సవమైన జూన్ 23న ఐఒసి అధ్యక్ష పదవిని అలంకరించనున్న కొవెంట్రీ ఎనిమిదేళ్ల పాటు (2033 వరకు) ఈ పదవిలో కొనసాగుతుంది. ప్రస్తుతం ఐఒసి అధ్యక్షుడిగా ఉన్న థామస్ బాచ్ ఈ పదవిలో గరిష్టంగా 12 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. కొవెంట్రీ అధ్యక్షతన 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్, 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ జరుగుతాయి. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశం ఎంపిక కూడా కొవెంట్రీ హయాంలోనే ఖరారవుతుంది. కాగా ఐఒసి అత్యున్నత పదవి దక్కించుకున్న తొలి ఆఫ్రికన్‌గా గుర్తింపు పొందిన కొవెంట్రీకి విశ్వ క్రీడల్లో ఘనమైన రికార్డు ఉంది. 2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో, 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో పోటీ పడిన ఆమె మొత్తం 7 పతకాలు (2 స్వర్ణాలు, 4 రజతాలు, 1 కాంస్యం) సాధించింది. అలాగే ఏథెన్స్ ఒలింపిక్స్‌లో కొవెంట్రీ 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో స్వర్ణం, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజతం, 200 మీటర్ల మెడ్లీలో కాంస్యం దక్కించుకుంది. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో కొవెంట్రీ200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో పసిడిపతకం సాధించగా, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజతం, 200 మీటర్ల మెడ్లీలో రజతం, 400 మీటర్ల మెడ్లీలో రజతం కైవసం చేసుకుంది.

## స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ క్వార్టర్ ఫైనల్లో గాయత్రి, ట్రెసా జోడీ



**న్యూఢిల్లీ:** స్విస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ జోరు కొనసాగిస్తోంది. మహిళల డబుల్స్ విభాగంలో గాయత్రి-ట్రెసా జోడీ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. బాసెల్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గాయత్రి-ట్రెసా ద్వయం 21-12, 21-8తో జర్మనీకి చెందిన అమెలీ లెహ్మాన్-సెలీన్ హుబ్ జంటపై విజయం సాధించింది.

ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో భారత స్టార్, ప్రపంచ మాజీ నంబర్ వన్ కిడాంబి శ్రీకాంత్, ప్రియాన్షు రజావత్ పోరాటం ముగిసింది. ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 15-21, 11-21తో ప్రపంచ ఆరో ర్యాంకర్, చైనా లీ షిఫెంగ్ చేతిలో ఓటమి పాలవగా, ప్రియాన్షు 15-21, 17-21తో ఫ్రాన్స్‌కు చెందిన టోమా పొపోవ్ చేతిలో చుక్కెదురైంది.

## ఐపిఎల్ బాల్ ఒక్కోటీ రూ.18 వేలు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2025 మరి కొద్ది గంటల్లో ప్రారంభమవుతోంది. ఈ లీగ్ 18వ సీజన్‌లో అనేక కొత్త నియమాలు కూడా అమలు కాబోతు న్నాయి. ఐపిఎల్ చరిత్రలో, గత 17 సీజన్లలో బ్యాట్స్‌మెన్ ఆధిపత్యం చెలాయించారు. కానీ ఈ లీగ్‌లో మ్యాచ్‌లు ఆడటానికి ఏ బంతిని ఉపయోగిస్తారో దాని ధర ఎంతో తెలుసా? ఐపిఎల్ లీగ్ మ్యాచ్‌లలో ఉపయోగించిన బంతి వెనుక ఇంట్రెస్టింగ్ స్టోరీ ఉంటుంది. ఈ బంతి చాలా గట్టిగా ఉంటుంది. ఈ బంతి తగిలి చాలా మంది బ్యాట్స్‌మెన్ బ్యాట్లు విరిగిపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు కొన్నిసార్లు బౌండరీ అవతలి గాజు కూడా పగిలిపోయింది. మరి అంత గట్టి బాల్ వెనకున్న హిస్టరీ మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఐపిఎల్ మ్యాచ్‌లలో ఉపయోగించే బంతి కూకబుర్రాతో తయారు చేస్తారు. ఈ బాల్ తెలుపు రంగులో ఉంటుంది. ఈ బాల్ ను ఐపిఎల్‌లోనే కాకుండా ఐసిసి టోర్నమెంట్లలో, ఏదైనా ద్వైపాక్షిక సిరీస్‌లలో కూడా ఉపయోగిస్తారు. ఈ బాల్‌ను 1970నుంచి వాడుతున్నారు.

కూకబుర్రా బంతి ప్రత్యేకత ఏంటంటే దాని తోలు నాణ్యత. దీని కారణంగా బంతి ఎక్కువ దూరం ప్రయాణించగలదు. ఐపిఎల్‌లో చాలా ఫోర్లు, సిక్సర్లు కొట్టబడటానికి ఇదే కారణం. బంతి సీమ్ లోపల రెండు పొరలను మాత్రమే చేతితో కుట్టారు. బంతిపై మిగతా కుట్లు అన్నీ యంత్రం ద్వారా తయారు అవుతాయి. ఈ ఐపిఎల్ 2025లో కూడా కూకబుర్రా బంతిని ఉపయోగించబోతున్నారు. ఈ బాల్ ధర దాదాపు రూ.18 వేలుగా ఉంది. ఈ ఐపిఎల్‌లో మరి అటువంటి బాల్‌తో ఎవరు ఎన్ని ఫోర్లు, సిక్సులు కొడతారనేది ఉత్కంఠ రేపుతోంది.

# వాణిజ్యం

## ఐదో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 21:** స్టాక్ మార్కెట్లో బుల్ రన్ కొనసాగుతోంది. ప్రధాన షేర్లలో కొనుగోళ్లకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడంతో వరుసగా ఐదో రోజూ సూచీలు లాభాల్లో ముగిసాయి. చాలా కాలం తర్వాత స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ స్టాక్‌లు పుంజుకోవడం సూచీలకు కలిసొచ్చింది. వరుసగా విక్రయదారులుగా నిలిచిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. దీంతో సూచీలు లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 76,155 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమై, చివరికి 557 పాయింట్లు లాభపడి 76,905.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 32,402.70 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి, చివరికి 159 పాయింట్లు లాభపడి 23,350.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టాటా



స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.99 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.76 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,039 డాలర్ల వద్ద కొనసాగింది.

## 2030 నాటికి రెట్టింపు ఉద్యోగాలు

**ముంబై, మార్చి 21:** వేగంగా వృద్ధి చెందుతున్న భారత మార్కెట్ తమ కార్యకలాపాలకు సంబంధించి కీలకంగా ఎదుగుతోందని జర్మన్ సెమీ కండక్టర్ల సంస్థ ఇన్ఫినియోన్ టెక్నాలజీస్ సిఎంఓ ఆండ్రియాస్ ఉర్షిజ్ తెలిపారు. తమకు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 58వేల మంది, భారత్‌లో 2,500 మందికి పైగా ఉద్యోగులు



ఉన్నట్లు చెప్పారు. భారత్‌లో పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తున్న నేపథ్యంలో 2023 నాటికి ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేసుకోనున్నట్లు ఆయన వివరించారు. దేశీయంగా ఇతర భాగస్వాములతో కలిసి పని చేసే అవకాశాను పరిశీలిస్తున్నట్లు ఆండ్రియాస్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి తమ గ్రూప్ ఆదాయంలో భారత్ వాటా సింగిల్ డిజిట్ స్థాయిలోనే ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో ఇది మరింతగా పెరగనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే సమీప భవిష్యత్తులో ఇక్కడ తయారీ ప్లాంట్ ఆలోచనేదీ లేదని వివరించారు. మరోవైపు కొత్త ఆవిష్కరణలను వేగవంతం చేసే దిశగా ఎలక్ట్రానిక్స్ మైక్రో ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో స్టార్టప్‌లకు సహాయం అందించేందుకు వాణిజ్య, పరిశ్రమల శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆండ్రి యాన్ చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమలో ఇన్ఫినియాన్ టెక్నాలజీస్‌తో పాటు విభిన్న కంపెనీలు యువతకు అవకాశాలు కల్పిస్తుంది. ఈ పరిశ్రమలో ప్రధానంగా హార్డ్‌వేర్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, చిప్ డిజైన్, క్వాలిటీ అస్యూరెన్స్, డిజైన్ అండ్ డెవలప్‌మెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ వంటి విభాగాల్లో ఉద్యోగాలుంటాయి. ఇంటెల్, మైక్రాన్, ఇన్ఫినియన్ టెక్నాలజీస్, గ్లోబల్ ఫౌండ్స్ వంటి కంపెనీలు భారత్‌లో చురుకుగా నియామకాలు చేపడుతున్నాయి.

## భెల్‌కు రూ.7,50కోట్ల ఆర్డర్

**అహ్మదాబాద్, మార్చి 21:** 'ఉకై' సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి రూ.7,500 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందినట్లు ప్రభుత్వ యాజమాన్యంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) శుక్రవారం తెలిపింది. గుజరాత్ స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జిఎస్‌ఇసిఎల్) ద్వారా ఈ ఆర్డర్ పొందినట్లు 'భెల్‌కు రూ.7,50కోట్ల ఆర్డర్' వచ్చిందని భెల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ యూనిట్ 54 నెలల్లో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించనుంది. గుజరాత్‌లోని తాపి జిల్లాలో ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ ప్రాతిపదికన 1800 ఎండబ్ల్యూ 'ఉకై' సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-7ను ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ కింది భెల్ ఈ ఆర్డర్‌ను పొందింది. ఈ ప్రాజెక్టులో భెల్ డిజైన్, ఇంజినీరింగ్ తయారీ, సరఫరా, టెస్టింగ్, కమీషనింగ్‌తో పాటు అవసరమైన అన్ని విద్యుత్, సివిల్, నిర్మాణ పనులను అందిస్తుంది. ఉకైలోని మొదటి థర్మల్ యూనిట్‌ను 1976లో భెల్ స్థాపించింది. దశాబ్దాలుగా వీరి విజయవంతమైన భాగస్వామ్యం కొనసాగుతూ ఉంది.

## వాడుకలో లేని నంబర్లకు యుపిఐ సేవలు బంద్!

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఇన్‌యాక్టివ్ లేదా వేరే వారికి కేటాయించిన మొబైల్ నంబర్లకు ఏప్రిల్ 1 నుంచి యుపిఐ సేవలు నిలిచిపోనున్నాయి. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సేవలందించే ప్రొవైడర్లకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఆదేశాలు జారీచేసింది. అనధికారిక వాడకాన్ని, మోసాలను అరికట్టేందుకు ఆ నంబర్లను డీయాక్టివేట్ చేయాలని సూచించింది. యుపిఐ వినియోగంలో మొబైల్ నంబర్ కీలకం. ఈ సేవల్లో ఒటిపి వెరిఫికేషన్ కీలక భూమిక పోషిస్తుంది. అందుకే ఎన్‌పిసిఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఎక్కువకాలం పాటు వినియోగంలో లేని మొబైల్ నంబర్లను టెలికం కంపెనీలు వేరొకరికి కేటాయిస్తుంటాయి. దీంతో దీర్ఘకాలం పాటు మనం వాడే నంబర్లు వేరొకరికి చేరుతుంటాయి. దాంతో యుపిఐ ఖాతాలు కూడా వారి చేతిలోకి వెళ్లే అవకాశంఉంది. దీని వల్ల అనధికారిక, మోసపూరిత లావాదేవీలు జరిగే అవకాశం ఉంది. వీటిని నివారించేందుకు ఎన్‌పిసిఐ ఆదేశాల మేరకు గూగుల్ పే, ఫోన్ పే, పేటిఎం వంటి యాప్స్‌తో పాటు బ్యాంకులు ఇన్‌యాక్టివ్ నంబర్లను తొలగించనున్నాయి. ఇన్‌యాక్టివ్‌లో ఉన్న, ఇతరులకు అసైన్ చేసిన, డీయాక్టివ్ చేసిన మొబైల్ నంబర్లు బ్యాంకులు, పేమెంట్ ప్రొవైడర్లు తొలగిస్తాయి. ఒకవేళ అందులో మీ నంబర్ ఉంటే, యుపిఐ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు నోటిఫికేషన్ పంపిస్తాయి. నోటిఫికేషన్ తర్వాత కూడా నంబర్ ఇన్‌యాక్టివ్‌లోనే ఉంటే మోసాలను అరికట్టేందుకు యుపిఐ నంబర్లను బ్యాంకులు డీలిస్ట్ చేస్తాయి. మొబైల్ నంబర్ మార్చినా బ్యాంకుల వద్ద ఆ నంబర్ ను అప్‌డేట్‌చేయని వారి మీద ప్రభావం ఉంటుంది. యుపిఐతో లింక్ చేసి కాల్స్, ఎస్సెమ్మెస్‌లు వంటివేవీ చేయకుండా దీర్ఘకాలం పక్కనపెట్టిన వారిపై, బ్యాంకు వివరాలను అప్‌డేట్ చేయకుండా మొబైల్ నంబర్‌ను సరెండర్ చేసిన వారు అవాంతరాలు ఎదుర్కొంటారు. పాత నంబర్‌ను వేరొకరికి అసైన్ చేసిన సందర్భాల్లో పాత నంబర్ హోల్డర్లపై ఈ ప్రభావం ఉంటుంది.



## స్వేచ్ఛా వాణిజ్యంలో సుంకాలపై ఫోకస్

**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో (ఎఫ్‌టిఎ) దిగుమతి సుంకాన్ని, టారిఫ్‌యేతర అంశాల్లాంటి ప్రధాన వాణిజ్య అవరోధాలపై ముందుగా దృష్టిపెడుతున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బరత్‌వాలా తెలిపారు. సాధారణంగా ఇవి ఓ కొలిక్కి వచ్చేసరికి ఎక్కువ సమయంలో పట్టేస్తుందని, అప్పటి కల్లా అందరికీ ఎఫ్‌టిఎలపై ఆసక్తి తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. అందుకే టారిఫ్‌లు, టారిఫ్‌యేతర అడ్డంకులు, నియంత్రణ సంస్థలపరమైన సమస్యలు మొదలైన వాటిని ముందుగా పరిష్కరించుకునే విధానం పాటించడం శ్రేయస్కరమని చెప్పారు. సిఐఐ నిర్వహించిన ఇండియా-ఎల్‌ఎసి (లాటిన్ అమెరికా-కరీబియన్) బిజినెస్ సదస్సులో పాల్గొన్న సందర్భంగా సునీల్ ఈ విషయాలు వివరించారు.



భారత్ ఇప్పటికే బ్రెజిల్, పరాగ్వే తదితర దేశాలతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతోందని, ఎల్‌ఎసి ప్రాంత దేశాలతో కూడా అవరోధాలను అధిగమించే అవకాశాలను పరిశీలిస్తోందని చెప్పారు. ప్రపంచ దేశాలు రక్షణాత్మక ధోరణులను తగ్గించుకుని వాణిజ్య వృద్ధికి ఊతమివ్వాలని సూచించారు. ఆటోమొబైల్, మెడికల్ డివైజ్‌లు, ఫార్మా తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకునేందుకు అవకాశాలు ఉన్నాయని సునీల్ చెప్పారు.

## బీమా సలహా కమిటీలో కొత్త సభ్యులు..

**ముంబై, మార్చి 21:** భారత బీమా ఫ్రేమ్ వర్క్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బ్యాంకింగ్, అసెట్ మేనేజ్‌మెంట్, ఇన్సూరెన్స్ రంగాలకు చెందిన ఐదుగురు కీలక వ్యక్తులను బామీ సలహా కమిటీ (ఐఎసి)లో భారత బీమా నియంత్రణ సంస్థ నియమించిందఇ. ఇన్సూరెన్స్ రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, అవకాశాలను పరిష్కరించే బాధ్యతను కొత్తగా ఏర్పాటైన కమిటీకి అప్పగించారు. దేశంలో బీమా నియంత్రణ భవిష్యత్తును రూపొందించడానికి కార్యాచరణ సిఫార్సులను వివరిస్తూ మూడు నెలల్లో ఈ కమిటీ సమగ్ర నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యుల్లో ఎల్‌ఐసి మాజీ ఛైర్మన్, బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రస్తుత నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎంఆర్ కుమార్, ఎస్‌బిఐ మాజీ ఛైర్మన్ దినేషన కుమార్ ఖారా, ఆదిత్య బిర్లా కేపిటల్ సిఇఒ విశాఖ ములే, కోటక్ మహీంద్రా ఎఎంసి ఎండి నీలేష్ షా, జిఐసి రే మాజీ సిఎండి, ఎయిరిండియా, టాటా ఎఐఎ లైఫ్ స్వతంత్ర డైరెక్టర్ ఆలిస్ జి వైద్యన్‌లు ఉన్నాయి. పాలసీలకు సంబంధించిన నిర్ణయాల్లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ)కు సలహాలు ఇచ్చే ఐఎసి మూడు నెలల్లో తన నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. ఈ సిఫార్సులను ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపుతారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఎఫ్‌డిఐల వాటాను 100 శాతానికి పెంచుకునేలా ప్రాథమికంగా ఆమోదం తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.